## నీలగిరి నిత్యపద్యం

సమస్యాపూరణం
స్విగ్గీ లో నార్డరును వేయ వేగమనుచు
కొడుకు నొక్కండు తెప్పించె కోరికగను
కారమున్నవనచు నోరు కాల,నీరు
త్రాగి రమ్మని కొడుకుతో తల్లి పలికె
మీ
విజయప్రసాద్ నలుమాసు
తెలుగు బోధకులు,కవి

RNI - TELTEL/2023/87644

# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దినపత్రిక



**విలేకరులు కావలెను**

నీలగిరి ఎక్స్‌ప్రెస్ దినపత్రిక మరియు చైతన్యగళం ఛానెల్ లో పనిచేయుటకు మండల విలేఖర్లు, నియోజకవర్గ,జిల్లా ఇంచార్జీలు, క్రైమ్ రిపోర్టర్లు కావలెను.

**పూర్తి వివరాలకు**

తెలంగాణ - 9705770909,
ఆంధ్రప్రదేశ్ -9491163914
లను సంప్రదించగలరు.



సంచిక 49 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | సోమవారం | ఆగస్టు 17, 2026 | పేజీలు-8 | వెల: రూ. 5.00


# మాది సామాజిక న్యాయం

**● వాళ్లు రక్తపిశాచులు...సెప్టెంబర్‌లో అసెంబ్లీ సమావేశాలు ● కేసీఆర్‌ను సైతం తీసుకురావాలని కేటీఆర్, హరీశ్‌లకు విజ్ఞప్తి ● ఆయన విలువైన సూచనలిస్తే రాష్ట్రానికి ఉపయోగం ● నా లెక్కలన్నీ పక్కా చెబుతాను..ఎవరి పాలనేంటో అక్కడే తేల్చుకుందాం ● పరకాల సభలో సీఎం రేవంత్‌రెడ్డి..ములుగు జిల్లా కలెక్టరేట్ ప్రారంభోత్సవం**



**వరంగల్, ఆగస్టు 16:** ‘మాజీ సీఎం కేసీఆర్‌ది కుటుంబ న్యాయం.. తమది, తమ పార్టీది సామాజిక న్యాయం’ అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ హయాంలో వాళ్ల కుటుంబ సభ్యులకు పదవులిస్తే.. తాము మాత్రం సామాజిక సూత్రాన్ని పాటించామని తెలిపారు. ఆదివారం ఉమ్మడి వరంగల్ జిల్లాలో పర్యటించిన సీఎం రేవంత్‌రెడ్డి ములుగు, పరకాల నియోజకవర్గాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ్నలు చేశారు. సాయంత్రం పరకాలలో జరిగిన బహిరంగ సభలో సీఎం మాట్లాడుతూ శాసనసభకు రాకుండా కేసీఆర్ ప్రజా సమస్యలను పట్టించుకోకపోవడాన్ని తప్పుబట్టారు. ఆదివారం ఉమ్మడి వరంగల్ జిల్లాలో పర్యటించిన సీఎం రేవంత్‌రెడ్డి ములుగు, పరకాల నియోజకవర్గాల్లో పలు అభివృద్ధి కార్యక్ర మాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. సాయంత్రం పరకాలలో జరిగిన బహిరంగ సభలో మిగతా2లో...



## ఘనంగా జనని-సూర్యతేజ వివాహం..

**● సతీసమేతంగా హాజరైన ఏపీ సీఎం చంద్రబాబు..**

**● ఆనందంతో ఏడ్చేసిన బండ్ల గణేశ్**

**హైదరాబాద్,ఆగస్టు 16:** ప్రముఖ సినీ నటుడు, నిర్మాత బండ్ల గణేశ్ ఇంట పెళ్లి బాజాలు మోగాయి. ఆయన కుమార్తె జనని వివాహం ఆదివారం హైదరాబాద్‌లో అంగరంగ వైభవంగా జరిగింది. పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన సూర్య తేజతో ఆమె ఏడడుగులు వేశారు. ఈ వివాహ వేడుకకు రాజకీయ, సినీ రంగాలకు చెందిన అగ్ర ప్రముఖులు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. నగరంలోని జేఆర్సీ కన్వెన్షన్ మిగతా2లో...




## నేటి నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు..

**- సభకు రావాలని వైసీపీ ఎమ్మెల్యేలకు స్పీకర్ పిలుపు**

**అమరావతి : ఆగస్టు 16:** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. నాలుగురోజుల పాటు జరుగనున్న అసెంబ్లీ, కౌన్సిల్ సమావేశాలకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. కూటమికి చెందిన టీడీపీ, జనసేన, బీజేపీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సమావేశానికి

మిగతా2లో...

# రష్యాతో బలపడుతున్న సంబంధాలు

**- పుతిన్‌కు ఉత్తర కొరియా అధినేత కిమ్ సందేశం**



**ప్యాంగ్యాంగ్ ఆగస్టు 16:** రష్యాతో సంబంధాలు మరింత బలపడుతున్నాయని ఉత్తర కొరియా అధినేత కిమ్ జాంగ్ ఉన్ తెలిపారు. రెండో ప్రపంచ యుద్ధంలో జపాన్ లంగిపోయిన కారణంగా వలస పాలన నుంచి ఉత్తర కొరియా స్వాతంత్ర్యం పొందిన సంగతి తెలిసిందే. జపాన్ లంగుబాటుకు గుర్తుగా జరిగిన 81వ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా కిమ్‌కు అభినందనలు తెలుపుతూ రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ శనివారం ఓ సందేశం పంపారు.దీనికి కిమ్ సమాధానం ఇస్తూ సోవియట్ సైనికులు జపాన్‌కు వ్యతిరేకంగా పోరాడుతున్నప్పుడు స్నేహబంధం ఏర్పడిందని, అది మరింత

మిగతా2లో...



## ‘కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్’ రద్దుపై నేడు నిరసనలు

**- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు**

**హైదరాబాద్ ఆగస్టు 16:** కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను పూర్తిగా రద్దు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్రలకు వ్యతిరేకంగా నేడు రాష్ట్ర వ్యాప్తంగా నియోజకవర్గ, మండల కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మిగతా2లో...



## ములుగు జిల్లా సమగ్ర అభివృద్ధి, గిరిజనుల సంక్షేమమే లక్ష్యం

**తెలంగాణ ఆడబిడ్డ అంటూ సీఎం రేవంత్‌రెడ్డి కితాబు**

**మహిళా సంఘాలతో సీఎం ముచ్చట.. వాటర్ ప్లాంట్ ప్రారంభం**

**పోరాటాల ఫలితమే ములుగు జిల్లా : మంత్రి దనసరి సీతక్క**

**మేడారంలో ముఖ్యమంత్రి ముమ్మర పర్యటన**

**ములుగు, ఆగస్టు 16:** ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదివారం ములుగు జిల్లాలో పర్యటించారు. మేడారం సమ్మక్క-సారలమ్మ వనదేవతలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ములుగు జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. మేడారంలో గిరిజన పూజారులు మిగతా2లో...

## నేడు సర్ ముసాయిదా విడుదల

**- సెప్టెంబర్ 16 వరకు అభ్యంతరాల స్వీకరణ**

**- అక్టోబర్ 19న తుది ఓటర్ల జాబితా విడుదల**



**హైదరాబాద్, ఆగస్టు 16:** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) ప్రక్రియలో భాగంగా సోమవారం ముసాయిదా ఓటర్ జాబితాను రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేయనుంది. రాష్ట్రంలో మొత్తం 3,38,26,448 మంది ఓటర్లుకు గాను 2,64,87,214 మంది మిగతా2లో...

## రాష్ట్రంలో మంచి స్కూళ్లు, కాలేజీలు ఎందుకు ఏర్పాటు చేయలేదు? బండి



**హైదరాబాద్, ఆగస్టు 16:** భారత్ లో మంచి కాలేజీలే లేవని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అంటున్నారని కేంద్రమంత్రి బండి సంజయ్ తెలిపారు. పదేళ్ల అధికారంలో ఉన్నప్పుడు ఏం చేశారు? అని రాష్ట్రంలో మంచి స్కూళ్లు, కాలేజీలు ఎందుకు ఏర్పాటు చేయలేదు? అని ప్రశ్నించారు. కెటిఆర్ వ్యాఖ్యలపై బండి సంజయ్ విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పదేళ్ల పాటు సరిపడా టీచర్లను నియమిం చలేదు? అని పదేళ్ల పాటు యూని వర్సిటీల్లో ఖాళీలను ఎందుకు భర్తీ చేయలేదు? అని బండి ప్రశ్నించారు. స్కూళ్లు బాగాలేవని కొన్నాళ్ల క్రితం మాజీ సిఎం కెసిఆర్ మనవడు చెప్పాడని, కాలేజీలు బాగా లేదని ఇప్పుడు కెసిఆర్ మనవరాలు చెప్తోందని బండి సంజయ్ ఎద్దేవా చేశారు.

## తెలంగాణ ఒత్తిడి వల్లే కేంద్రం జనగణనలో కులగణన చేపట్టింది: పొన్నం



**హైదరాబాద్, ఆగస్టు 16:** దేశవ్యాప్త కులగణనపై కేంద్రం మోసం చేస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. తాము ఇది చేశామని చెప్పుకోవడానికి బిఆర్ఎస్ పార్టీకి ఏమీ లేదని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. జనగననపై కేంద్రం విడుదల చేసిన ప్రశ్నావళిలో బిసిల ప్రస్తావన లేదని, జనగణన పత్రంలో 40 ప్రశ్నలలో ఎస్సీ, ఎస్టీల ప్రస్తావన మాత్రమే ఉందని పొన్నం తెలియజేశారు. తెలంగాణ ఒత్తిడి వల్లే కేంద్రం జనగణనలో కులగణన చేపట్టిందని పేర్కొన్నారు. రిజర్వేషన్లలో 50 శాతం సీలింగ్ ఎత్తివేసి ఒబిసిలకు న్యాయం చేయాలని, ప్రధాని నరేంద్ర మోడీ అప్పుడు ప్రకటన చేశారని, లెక్కల సేకరణకు వచ్చేసరికి విస్మరించారని పొన్నం విమర్శించారు. జనగణనపై కేంద్రం ఇచ్చిన సర్క్యులర్ ను సవరించాలని, దేశంలో

మిగతా2లో...

# మాది సామాజిక న్యాయం

(మొదటి పేజీ తరువాయి)

సీఎం మాట్లాడుతూ శాసనసభకు రాకుండా కేసీఆర్ ప్రజా సమస్యలను పట్టించుకోకపోవడాన్ని తప్పుబట్టారు. కేసీఆర్ తన కొడుకు, అల్లుడికి మంత్రి పదవులు ఇచ్చుకున్నాడని గుర్తు చేశారు. కానీ.! తాను మాత్రం కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆడబిడ్డలైన సీతక్క, కొండా సురేఖలను మంత్రిపదవుల్లో కూర్చోబెట్టామని తెలిపారు. కేసీఆర్ ఎర్రబెల్లికి మినిస్టర్ పదవి ఇస్తే.. తాను దళితుడైన అద్లూరి లక్ష్మణ్‌కుమార్‌ని మంత్రిని చేశానని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ హయాంలో కల్వకుంట్ల కవితను ఎంపీ చేస్తే తాను మాత్రం ఎస్సీ ఆడబిడ్డ అయిన కడియం కావ్యను పార్లమెంట్‌కు పంపానని వివరించారు. యశస్విని ఎమ్మెల్యేగా అసెంబ్లీకి పంపానని తెలిపారు. కేసీఆర్ తన సడ్డకుని కొడుకు సంతోష్‌రావును ఎంపీ చేస్తే తాము మిత్ర ధర్మం పాటించి వేం నరేందర్‌రెడ్డిని రాజ్యసభకు పంపామని తెలిపారు. ఉద్యమకారుడైన కోదండరామ్‌కి కాంగ్రెస్ ప్రభుత్వం ఎమ్మెల్సీ పదవి ఇచ్చి గౌరవించిందన్నారు. కేసీఆర్ మాత్రం తన కొడుక్కి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవిని కట్టబెట్టారని ఎద్దేవా చేశారు. జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్‌కు తాము బీసీ బిడ్డ అయిన మహేశ్‌కుమార్ గౌడ్‌ను రాష్ట్ర అధ్యక్ష పదవి ఇచ్చి గౌరవించామని అన్నారు. ఈ రకంగా కేసీఆర్ హయాంలో ఆయన కుటుంబానికే న్యాయం జరిగితే తమ పార్టీ హయాంలో సబ్బండ వర్గాలకు అన్ని రకాలుగా న్యాయం జరుగుతుందని సీఎం వివరించారు. **సెప్టెంబర్‌లో అసెంబ్లీ సమావేశాలు..** అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేయాలని కేటీఆర్, హరీశ్‌రావు పదే పదే అడుగుతున్నారని, రాష్ట్ర అభివృద్ధిపై సెప్టెంబర్ నెలలో జరిగే అసెంబ్లీ సమావేశాల్లో తేల్చుకుందా మని బీఆర్ఎస్ పార్టీకి సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ చేశారు. నా లెక్కలన్నీ పక్కా చెబుతానని, సుమారు ఈ మూడేండ్ల పాలనలో మేం చేసిన అభివృద్ధిని, మీరు చేయలేని పనులను పూర్తిస్థాయిలో చర్చిద్దా మన్నారు. ఈ సమావేశాలకు కేటీఆర్, హరీశ్‌రావులే కాకుండా కేసీఆర్ ను సైతం తీసుకురావాలని కోరారు. ఆయన సలహాలు రాష్ట్ర అభివృద్ధికి ఉపయోగపడతాయని అన్నారు. కేసీఆర్ నాకు రాష్ట్రాన్ని అప్పగించిన సమయంలో 8లక్షల11వేల కోట్ల అప్పులను అప్పగించారని అన్నారు. రాష్ట్రం ఏర్పడినప్పుడు రాష్ట్రంపై రూ.6500కోట్ల అప్పుల భారమే ఉండేదని, కేసీఆర్ అధికారంలోకి వచ్చాక 8లక్షల11వేల కోట్లకు అప్పులు పెరిగాయన్నారు. లక్ష రూపాయలు రుణ మాఫీ చేస్తామని కేసీఆర్ రైతులను మోసం చేశారని తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో 25లక్షల మంది రైతులకు 2లక్షల రుణమాఫీలో భాగంగా 25వేలా 617కోట్లను రైతుల ఖాతాల్లో వేసి రుణ విముక్తులను చేశామన్నారు. రూ.36వేల కోట్ల నిధులను రైతుభరోసాకు ఇచ్చామన్నారు. ఉచిత విద్యుత్ కోసం రూ.30వేల కోట్లను రైతుల ప్రయోజనార్థం ఖర్చు పెడుతున్నామన్నారు. తమ ప్రభుత్వంలో ఇద్దరు మహిళలకు మంత్రి పదువులు ఇచ్చామన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వర్లను చేయాలనే లక్ష్యంతో పెట్రోల్ పంపులు, సోలార్ ప్లాంట్స్, ఆర్టీసీ బస్సులకు యజమానులుగా చేసిన విషయం వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. **కేసీఆర్ ధృతరాష్ట్రుడా ?** కేసీఆర్ బిడ్డ కవితకు ఆస్తిలో భాగం ఇవ్వాల్సి వస్తుందని కర్కోటకుడైన అన్న కేటీఆర్ కవితను మెడలు పట్టి బయటకు నెట్టారని, దీన్ని సరిదిద్దాల్సిన కన్నతండ్రి కేసీఆర్ ధృతరాష్ట్రుడిగా ప్రేక్షకపాత్ర వహించారని రేవంత్‌రెడ్డి ఎద్దేవా చేశారు. కేసీఆర్ ఇచ్చిన బతుకమ్మ చీరెలను ఎన్నడన్న కట్టుకున్నారా..చేండ్లలో అడవి పందులను బయపెట్టడానికి ఆ చీరెలను కట్టారని, కానీ మేము ఇచ్చిన పాలపిట్ట చీరెలు కట్టుకుని వచ్చిన మహిళలకు అన్నగా నేను ఎంతో సంతోష పడుతున్నానని అన్నారు. **నిరుద్యోగులు రెచ్చిపోవ్వొదు** నిరుద్యోగులు రెచ్చగొడితే రెచ్చిపోవద్దని సీఎం రేవంత్‌రెడ్డి హితవు పలికారు. ఇందిరమ్మ రాజ్యంలో ఇప్పటి వరకు 70వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని, పోలీసు నియామకాలకు నోటిఫికేషన్ కూడా వేశామన్నారు. నిరుద్యోగులకు న్యాయం జరగాలనే ఉద్దేశంతో గరిష్ట వయోపరిమితిని కూడా పెంచామని, ఈ విషయాన్ని నిరుద్యోగులు గ్రహించాలని కోరారు. గత పదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం నియమాకాలు చేయలేదన్నారు. నిరుద్యోగులను రెచ్చగొట్టి 1200మంది యువకులు ఆత్మహత్యలు చేసుకోవడానికి కారకులయ్యారని అన్నారు. రెచ్చగొట్టాలి...మంది పిల్లలను చంపగొట్టాలనే విధంగా బీఆర్ఎస్ నేతలు వ్యవహరించారని అన్నారు. తెలంగాణ భవన్‌లో ఇటీవల బీఆర్ఎస్ నేతలు రక్తదాన శిబిరం నిర్వహించారని, ఇందులో కేసీఆర్ గానీ, అతని కుటుంబ సభ్యులు ఎవరూ రక్తదానం చేయలేదన్నారు. కార్యకర్తలు మాత్రం రక్తదానం చేశారని అన్నారు. బీఆర్ఎస్ నేతలు రక్త పిశాచాలుగా మారారని, హరీశ్‌రావు, కేటీఆర్,ఎర్రబెల్లి దయాకర్‌రావు, వినోద్‌రావు, సంతోష్‌రావులు ఎందుకు రక్తదానం చేయలేదని ప్రశ్నించారు. కాకలు తీరిన నాయకుడని చెప్పుకునే ఎర్రబెల్లి దయాకర్‌రావును చిన్న అమ్మాయి యశస్విని 50వేల మెజార్టీతో ఓడించి బండకేసి కొట్టిందన్నారు. ఇది నా విజయమో.. యశస్విని విజయమో కాదని, ఇది ప్రజల విజయమని అన్నారు. రైతు, మహిళల అభివృద్ధి కోసం నిరంతరం పని చేస్తున్నామని, నిండు మనస్సుతో 2029లో భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. **హైదరాబాద్ తర్వాత వరంగల్ నగర అభివృద్ధికి ప్రభుత్వం కృషి : మంత్రి పొంగులేటి** మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ తర్వాత వరంగల్ నగరాన్ని అభివృద్ధి చేయడానికి సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందన్నారు. రూ.300కోట్లకు పైగా ఖర్చు పెట్టి మామునూరులో భూసేకరణ చేసి ఆ భూమిని ఎయిర్‌ఫోర్ట్ అథార్టీ ఆఫ్ ఇండియాకు అందించినట్టు తెలిపారు. రానున్న రెండేండ్లలో ఎయిర్‌ఫోర్ట్ నిర్మాణం పూర్తి చేసి విమానాలు తిరిగేలా చేస్తామన్నారు. గత పదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం దేవాదుల ప్రాజెక్టును నిర్లక్ష్యం చేసిందన్నారు.

# ములుగు జిల్లా సమగ్ర అభివృద్ధి, గిరిజనుల సంక్షేమమే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

సాంప్రదాయ డోలు వాయిద్యాల నడుమ సీఎంకు ఘన స్వాగతం పలికారు. సమ్మక్క- సారలమ్మ గద్దెలను దర్శించుకున్న ముఖ్యమంత్రి, రాష్ట్ర ప్రజలు ఆయురా రోగ్యాలతో ఉండాలని ప్రార్థించి మొక్కులో భాగంగా నిలువెత్తు బంగారం (బెల్లం) సమర్పించారు. గ్రామీణా భివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో అర్హులైన 24 మంది వితంతువులు, ఒంటరి మహిళలకు ఒక్కొక్కరికి నెలకు రూ.2,016 చొప్పున చేయూత సామాజిక భద్రత పింఛన్ చెక్కులను సీఎం స్వయంగా అందజేశారు. మేడారానికి వచ్చే భక్తుల దాహార్తిని తీర్చేందుకు ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన నూతన తాగునీటి ప్లాంట్‌ను ప్రారంభించారు. ఆలయ ప్రాంగణంలో మొక్క నాటి, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని గుర్తుచేశారు. ములుగు వేదికగా రాష్ట్రవ్యాప్తంగా రూ.16,007 కోట్లతో చేపట్టనున్న గ్రామీణ రహదారుల అభివృద్ధి పైలాన్‌ను సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఆవిష్కరించారు. దీని ద్వారా రాష్ట్రంలోని 2,145 రహదారులు (మొత్తం 7,448 కి.మీ) అభివృద్ధి చెందనున్నాయి. ములుగు జిల్లా కలెక్టరేట్ సముదాయ ప్రారంభోత్సవం అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... ములుగు జిల్లా సమగ్ర అభివృద్ధి, గిరిజనుల సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు. మేడారం సమ్మక్క -సారలమ్మ దేవాలయాన్ని రామప్ప, వేయి స్తంభాల గుడి తరహాలో అద్భుతంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. మల్లూరు నరసింహస్వామి దేవాలయ అభివృద్ధికి త్వరలో ప్రత్యేక నిధులు మంజూరు చేస్తామని ప్రకటించారు. జంపన్న వాగుపై చెక్‌డ్యామ్‌లు, స్నాన ఘట్టాల నిర్మాణం చేపట్టి సమగ్ర అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. యువతకు అంతర్జాతీయ స్థాయిలో ఉపాధి కల్పించేందుకు జర్మన్, జపనీస్, కొరియన్ వంటి విదేశీ భాషల్లో ఉచిత శిక్షణ అందించడంతో పాటు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నట్టు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ధనసరి అనసూయ (సీతక్క), అడ్లూరి లక్ష్మణ్, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. **తెలంగాణ ఆడబిడ్డ అంటూ సీఎం కితాబు** ములుగు కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి సీతక్కపై ప్రశంసల జల్లు కురిపించారు. "తెలంగాణ ఆడబిడ్డ" అయిన సీతక్క ములుగు అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నారంటూ ఆమె పనితీరును సీఎం ప్రత్యేకంగా కొనియాడారు. **ప్రజా ప్రభుత్వంలోనే అభివృద్ధి గత పాలకులపై మంత్రి సీతక్క విమర్శలు** గత పాలకులు ఎన్నికల సమయంలో కేవలం శంకుస్థాపనలు చేసి, ఆ తర్వాత నిధులు కేటాయించకుండా పనులను నిలిపివేశారని మంత్రి సీతక్క మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే నిలిచిపోయిన పనులను మళ్లీ ముందుకు తీసుకువెళు న్నామని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై కొందరు కావాలనే తప్పుడు ప్రచారం చేస్తున్నారని, ప్రజలు వాటిని నమ్మవద్దని మంత్రి సీతక్క కోరారు. పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో రేవంత్ రెడ్డి, స్వర్గీయ నల్లెల్ల కుమారస్వామి చేసిన పోరాటాల ఫలితంగానే ములుగు జిల్లా ఏర్పాటయిందని సీతక్క గుర్తుచేశారు. నేడు అదే జిల్లాను వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసే బాధ్యతను సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్నారన్నారు.

# లెబనాన్‌పై ఇజ్రాయిల్ భీకర దాడులు

**వైమానిక దాడుల్లో 11 మంది మృతి**

**హిజ్బుల్లా దాడులకు ప్రతీకారంగా దాడులు**

**లెబనాన్‌కు అండగా ఉంటామన్న ఇరాన్**



**నబాటిహ్ ,ఆగస్టు 16:** లెబనాన్‌పై ఇజ్రాయిల్ సైన్యం విరుచుకుపడింది. దక్షిణ లెబనాన్‌లోని వివిధ ప్రాంతాలపై భీకర వైమానిక దాడులకు పాల్పడింది. ఈ దాడుల్లో 11 మంది మృతిచెందారు. మరో 19 మంది తీవ్రంగా గాయపడ్డారు. చనిపోయిన వారిలో ముగ్గురు చిన్నారులు ఉన్నట్టు అధికారులు తెలిపారు. హిజ్బుల్లా జరిపిన దాడుల్లో తమ దేశానికి చెందిన ముగ్గురు సైనికులు గాయపడినట్టు ఇజ్రాయిల్ డిఫెన్స్ ఫోర్సెస్ (ఐడీఎఫ్) ప్రకటించిన లెబనాన్‌లోని నబాటిహ్ జిల్లాలో గల అన్సార్, డెయిర్ ఎజ్-జహ్రానీ ప్రాంతాలను ఇజ్రాయిల్ యుద్ధ విమానాలు లక్ష్యంగా చేసుకుని శనివారం తెల్లవారుజామున విరుచుకు పడ్డాయి. అన్సార్‌లో ఒక నివాస గృహంపై జరిపిన క్షిపణి దాడిలో ముగ్గురు చిన్నారులతో సహా ఏడుగురు అక్కడికక్కడే మృతి చెందారు. ఇద్దరు గాయపడ్డారు. అలాగే డెయిర్ ఎజ్-జహ్రానీలో జరిగిన మరో వైమానిక దాడిలో నలుగురు ప్రాణాలు కోల్పోయారు. 17 మంది తీవ్రంగా గాయపడినట్లు అంతర్జాతీయ మీడియా రాసుకొచ్చింది. లెబనాన్‌పై దాడులతో పాటు పౌరులు మృతి చెందిన విషయాన్ని ఇజ్రాయిల్ సైన్యం ధ్రువీకరించింది. అయితే, హిజ్బుల్లానే ఉద్దేశపూర్వకంగా ఆ సైనిక శిబిరాల్లో పౌరులను ఉంచిందని ఐడీఎఫ్ ఆరోపించింది. మృతి చెందిన మహిళలు, పిల్లలు ఒక సీనియర్ హిజ్బుల్లా కమాండర్ కుటుంబ సభ్యులని ఇజ్రాయిల్ మీడియా పేర్కొంది.

# ఘనంగా జనని-సూర్యతేజ వివాహం..

(మొదటి పేజీ తరువాయి)

సెంటర్‌లో జరిగిన ఈ వేడుకకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తన అర్ధాంగి నారా భువనేశ్వరితో కలిసి విచ్చేశారు.వారు నూతన వధూవరులు జనని, సూర్య తేజ వద్దకు వెళ్లి అక్షింతలు వేసి ఆశీర్వదించారు. వారికి ఉజ్వల భవిష్యత్తు ఉండాలని ఆకాంక్షిస్తూ, బండ్ల గణేశ్ కుటుంబానికి శుభాకాంక్షలు తెలిపారు. కాగా, తన కుమార్తె పెళ్లి వేడుకకు చంద్రబాబు సతీసమేతంగా రావడం పట్ల బండ్ల గణేశ్ తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. ఓ దశలో ఏడ్చేశారు. దాంతో పక్కనే ఉన్న సీనియర్ నటుడు బ్రహ్మాజీ ఆయనను ఊరడించారు. కాగా, వరుడు సూర్యతేజ సీఎం చంద్రబాబు- నారా భువనేశ్వరిల చేతులమీదుగా తాళి అందుకుని వధువు మెడలో మంగళసూత్రధారణ చేయడం విశేషం. బండ్ల గణేశ్ కు సినీ, రాజకీయ రంగాల్లో మంచి సంబంధాలు ఉన్న నేపథ్యంలో, ఈ వివాహ వేడుకకు ఇరు రంగాలకు చెందిన నాయకులు, నటీనటులు, నిర్మాతలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. వారి రాకతో వివాహ ప్రాంగణం సందడిగా మారింది. అతిథులను బండ్ల గణేశ్ దంపతులు సాదరంగా ఆహ్వానించి, వారి బాగోగులు చూసుకున్నారు. ఈ వివాహ వేడుకకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# నేటి నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు..

(మొదటి పేజీ తరువాయి)

రానుండగా వైసిపి పార్టీ ఎలాంటి నిర్ణయం ఇంకా తీసుకోలేదు.ఈ సమావేశాలకు హాజరై ప్రజా సమస్యలను ప్రస్తావించాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడు మరోసారి వైసీపీ ఎమ్మెల్యేలకు సూచించారు. జగన్ అసెంబ్లీకి వస్తే డీఎస్సీతో సహా పలు అంశాలపై మంత్రులతో సమాధానాలు ఇప్పించే బాధ్యత తీసుకుంటానని వెల్లడించారు. అర్హత లేకుండా ప్రతిపక్ష హోదా ఇవ్వలేనని స్పష్టం చేశారు.

# రష్యాతో బలపడుతున్న సంబంధాలు

(మొదటి పేజీ తరువాయి)

బలపడి అన్ని రంగాలలో సహకారం కొనసాగుతోందని తెలిపారు. న్యాయం కోసం సాగించిన ఉమ్మడి పోరాట చరిత్రను, స్నేహబంధం యొక్క విలువైన సంప్రదాయాలను ముందుకు తీసుకుపోయిన ద్వైపాక్షిక సంబంధాల భవిష్యత్తుపై ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.విమోచన వార్షికోత్సవం సందర్భంగా సద్భావనా పర్యటన కోసం రష్యా నౌక 'పల్లాడా' ఉత్తర కొరియాలోని వాన్సాన్ ఓడరేవుకు చేరుకుంది. ఉత్తర కొరియా ప్రాంతీయ అధికారులు, రష్యా రాయబార కార్యాలయ సిబ్బంది ఆ నౌకకు స్వాగతం పలికారు. ఇదిలావుండగా శాంతియుత సహజీవనం కోసం ఉత్తర కొరియాతో చర్చలు జరపాల్సిన అవసరం ఉన్నదని దక్షిణ కొరియా అధ్యక్షుడు లీ జే మ్యూంగ్ అభిప్రాయపడ్డారు.ఘర్షణల నివారణకు ఉభయ కొరియాల మధ్య రక్షణ చర్యలు అవసరమని సియోల్ విమోచనా దినోత్సవ వేడుకల సందర్భంగా ఆయన అన్నారు. అయితే లీ అభిప్రాయంతో ఉత్తర కొరియా ఏకీభవించలేదు. అమెరికా-దక్షిణ కొరియా సైనిక విన్యాసాలు తనను రెచ్చగొట్టేందుకు ఉద్దేశించినవేనని విమర్శించింది.

# 'కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్' రద్దుపై నేడు నిరసనలు

(మొదటి పేజీ తరువాయి)

ఆదివారం పార్టీ నేతలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ప్రజాప్రతినిధులు, రాష్ట్ర జనరల్ బాడీ సభ్యులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో కేటీఆర్ ఈ మేరకు దిశానిర్దేశం చేశారు. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ కేవలం ఒక సంక్షేమ పథకం మాత్రమే కాదనీ, తెలంగాణ పేద కుటుంబాల ఆడబిడ్డల ఆత్మగౌరవమని పేర్కొన్నారు. 2014 అక్టోబర్ 2న ఈ పథకాన్ని ప్రారంభించినప్పటి నుంచి బీఆర్ఎస్ హయాంలో 13 లక్షల మంది ఆడబిడ్డల కుటుంబాలకు రూ.13 వేల కోట్ల మేర ఆర్థిక సహాయం అందిందన్నారు. కోవిడ్ వంటి తీవ్రమైన ఆర్థిక సంక్షోభ సమయంలోనూ పథకాన్ని ఆపలేదని గుర్తు చేశారు. కల్యాణలక్ష్మి అంశం హైకోర్టు పరిధిలో ఉన్న సమయంలో ప్రభుత్వం వ్యవహరించిన తీరుపై కేటీఆర్ మండిపడ్డారు. నాలుగుసార్లు గడువిచ్చినా ప్రభుత్వం కౌంటర్ ఎందుకు దాఖలు చేయలేదని ప్రశ్నించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రూ.లక్షతో పాటు తులం బంగారం ఇవ్వాల్సి వస్తుందనే ఉద్దేశ్యంతోనే కోర్టులో కౌంటర్ దాఖలు చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ చేస్తున్న మోసాన్ని ప్రజలకు తెలియజేసేందుకే నిరసన కార్యక్రమాన్ని చేపట్టినట్టు వివరించారు. పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జీలు స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలతో సమన్వయం చేసుకుని ఆందోళనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# నేడు సర్ ముసాయిదా విడుదల

(మొదటి పేజీ తరువాయి)

ఎన్యూమరేషన్ ఫారాలను పూర్తి చేసి నిర్దేశిత గడువు ఆగస్టు 10 వరకు ఎన్నికల సంఘానికి అందజేశారు. అందులో 2002 సర్‌తో మ్యాపింగ్ కాని 89.88 లక్షల మంది, పేరు, ఇంటి పేరు, ఇతర తేడాలతో పాటు సరైన పత్రాలు అందజేయని దాదాపు 50 లక్షల మంది ఓటర్లు కూడా ఉన్నారు. జూన్ 25 నుంచి ఆగస్టు 10 వరకు ఎన్యూమరేషన్ల పంపిణీ, వాటి స్వీకరణ అనంతరం మొత్తం 73,39,234 ఓట్లను ఎన్నికల సంఘం తొలగించింది. అందులో మరణించిన వారు 9,22,230, శాశ్వతంగా వలస వెళ్లిన వారు 45,18,961, ఆచూకీ లభించని ఓటర్లు 11,25,546, ఇప్పటికే ఎన్‌రోల్ అయిన ఓటర్లు 6,70,203, ఇతరులు 1,02,294 మంది ఉన్నారు. నేటి నుంచి సెప్టెంబర్ 16 వరకు నెల రోజుల పాటు అభ్యంతరాలను స్వీకరిస్తారు. అక్టోబర్ 15 వరకు ఓటర్ల నుంచి వచ్చిన అభ్యంతరాలను పరిష్కరించి, 19న తుది ఓటర్ల జాబితాను ఎన్నికల సంఘం విడుదల చేయనుంది.

## తెలంగాణ ఒత్తిడి వల్లే కేంద్రం జనగణనలో కులగణన చేపట్టింది: పొన్నం

(మొదటి పేజీ తరువాయి)

బిసిల జనాభా ఎంత ఉందో తెలుసుకునే ప్రశ్నను ఉంచాలని సూచించారు. దేశంలో ఎవరి జనాభా ఎంత ఉందో తెలిస్తేనే న్యాయం జరుగుతుందని, బిసి అయిన కేంద్రమంత్రి బండి సంజయ్ కూడా స్పందించకపోవడం బాధాకరం అని పొన్నం ప్రభాకర్ ఎద్దేవా చేశారు.

# ఏపీలో ఘోర ప్రమాదం..

**- కాలువలోకి దూసుకెళ్లిన కారు, ముగ్గురు మృతి, మరో ఇద్దరు గల్లంతు**

**అమరావతి ఆగస్టు 16:** ఏపీలోని పశ్చిమ గోదావరి జిల్లా ఇరగవరం మండలం ఐతంపూడిలాకుల వద్ద విషాదం చోటు చేసుకుంది.ఓగిడి నుంచి తూర్పుగోదావరి జిల్లాలోని పెరవలిలో పెళ్లికి వెళ్లి వస్తుండగా నరసాపురం ప్రమాదవశాత్తు కారు కాల్వలోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ఐదుగురు ఇంజినీరింగ్ విద్యార్థులు గల్లంతయ్యారు.వీరిలో లక్ష్మీభాను (18), నాగిరెడ్డి (18), వీరమల్ల్కులసాయి (19) మృతదేహాలు లభ్యం కాగా మరో ఇద్దరు రాజారాం ( 17 ) , సాయిసూర్య(19) గల్లంతయ్యారు. వీరి కోసం గాలింపు చర్యలు మొదలు పెట్టారు. ఈ ప్రమాదం నుంచి ఒక యువకుడు సురక్షితంగా బయటపడ్డాడు.

ఘటనపై ఏపీ మంత్రులు కొలుసు పార్థసారథి, గొట్టిపాటి రవికుమార్ దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గల్లంతైన ఇద్దరి కోసం గాలింపు ముమ్మరం చేయాలని జిల్లా పోలీసులకు ఆదేశాలు జారీ చేశారు. **మరో ఘటనలో ఇద్దరు ..** పశ్చిమ గోదావరి జిల్లా పాలకోడేరు మండలం వేంద్ర కాలువలో ఈతకు దిగి మరో ఇద్దరు ఇంజినీరింగ్ విద్యార్థులు మృతి చెందారు. మృతులు భీమవరం, పార్వతీపురం మండల వాసులుగా పోలీసులు గుర్తించారు. ఈ ప్రమాదంలో మరో ఇద్దరు విద్యార్థులు సురక్షితంగా బయటపడ్డారు.

# గోరింటాకు, స్నేహబంధాలతో కళకళలాడిన మహిళల వేడుకలు



**ఖానాపూర్, ఆగస్టు 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) :** ఆషాఢ, శ్రావణ మాసాలను పురస్కరించుకుని విద్యానగర్ ద్వారకా నగర్ మహిళలు కిట్టి పార్టీ సందర్భంగా గోరింటాకు, ఫ్రెండ్షిప్ డే వేడుకలతో సందడి చేశారు.మహిళలు ఎరుపు చీరలు, ఆకుపచ్చ బ్లౌజులు ధరించి కిట్టి పార్టీలో పాల్గొని గోరింటాకును రోకళ్లతో దంచి ఒకరి కొకరు చేతులకు పెట్టుకుని ఆనందించారు. అదే సమయంలో ఫ్రెండ్షిప్ డే సందర్భంగా బ్యాండ్లు కట్టుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మహిళలు మాట్లాడుతూ ఆషాఢ మాసంలో గోరింటాకు ఆరోగ్యానికి, అందానికి మేలు చేస్తుందని, వర్షాకాలంలో తేమ వ్యాధుల నుండి రక్షణ కల్పిస్తుందని తెలిపారు. సంప్రదాయానికి అద్దం పడే ఈ ఆచారం తరతరాలుగా కొనసాగుతోందని పేర్కొన్నారు.ఫ్యాషన్ డిజైన్లతో గోరింటాకులను అలంకరించుకోవడంతో కిట్టి పార్టీలో పండుగ వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో జాదవ్ ఈరాబాయి, అలేఖ్య, కొక్కుల లక్ష్మి, కామాజీ రాధా, సునీత, కొండ షణ్ముఖి, రంగు గౌతమి, అశ్విని, చుక్కల సత్తెమ్మ, సుజాత, విశాల, శరణ్య, శాంత, దివ్య, శకుంతల, బంగారు సుధా, హారికతో పాటు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు

## అభివృద్ధి పనులకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే



**మానకొండూర్, ఆగస్టు 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) :** మానకొండూర్ మండలం రంగపేట గ్రామంలో రూ. 1.61 కోట్ల వ్యయంతో గోదాం చుట్టూ ప్రహరీ గోడ, సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ భూమిపూజ చేశారు. అలాగే ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో రూ. 15 లక్షలతో నిర్మించనున్న ప్రహరీ గోడ పనులకు కూడా శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని, రహదారులు, పాఠశాలలు, ప్రభుత్వ సంస్థలకు అవసరమైన సదుపాయాలను మెరుగుపరచడమే లక్ష్యమని తెలిపారు. పనులను నాణ్యతా ప్రమాణాలతో నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు సురక్షితమైన వాతావరణం కల్పించేందుకు ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తామని అన్నారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, ఊటూరు ప్యాక్స్ చైర్మన్ ముదసాని శ్రీనివాసరెడ్డి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పెంచాలా కిషన్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తాళ్లపల్లి సంపత్ గౌడ్, పార్టీ నాయకులు బక్కా రెడ్డి, రేమిడి శ్రీనివాస్ రెడ్డి, బండి మల్లేశం, బుర్ర శ్రీకాంత్, దూలం దేవేంద్ర, కనకం కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే



**మానకొండూర్, ఆగస్టు 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) :** మానకొండూర్ మండలం దేవంపల్లి గ్రామంలోని సాంఘీక సంక్షేమ పాఠశాలను ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆకస్మికంగా తనిఖీ చేశారు.విద్యార్థులకు అందుతున్న విద్య, వసతులు, భోజనం తదితర అంశాలను పరిశీలించి, వారితో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో మౌలిక వసతులు, పరిశుభ్రత, విద్యార్థుల సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు.విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఆయన తెలిపారు.

## గౌరవెల్లి ప్రాజెక్టుపై కాంగ్రెస్, బీఆర్ఎస్ విఫలం బీఎస్పీ




**హుస్నాబాద్, ఆగస్టు 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) :** గౌరవెల్లి ప్రాజెక్టు విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రైతులకు నీరు అందించడంలో విఫలమయ్యాయని బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్ విమర్శించారు. ప్రాజెక్టు నిర్మాణానికి సరైన డిపిఆర్, జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్ అనుమతులు లేకుండానే పనులు ప్రారంభించారని, అధిక సామర్థ్యం పెంచడం వల్ల అడవులు, జంతువుల ఆవాసాలు నష్టపోయాయని ఆయన తెలిపారు. గతంలో ట్రయల్ రన్‌తో కొంత నీరు నింపినా రైతులకు ప్రయోజనం కలగలేదని, వందల కోట్లతో నిర్మించినా ఒక్క నీటి బొట్టు అందలేదని విమర్శించారు.ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం 450 కోట్లు వచ్చాయని సంబరాలు చేసుకుంటున్నా, కాలువలు, భూసేకరణ పనులు జరగలేదని ఆయన అన్నారు. హుస్నాబాద్ కరువు కాటకాలతో ఇబ్బందులు పడుతుండగా, రైతులను మభ్యపెట్టడం తప్ప వాస్తవ పరిష్కారం చూపలేదని ఆరోపించారు.రైతులకు నీరు అందించడంలో రెండు పార్టీలు 13 సంవత్సరాలుగా విఫలమయ్యాయని, వచ్చే ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో వెలుపుల రాజు, ఎలగందుల శంకర్, దేగల వెంకటేష్, మారెపల్లి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కూరగాయల వ్యాపారులకు గొడుగుల పంపిణీ



**కరీంనగర్, ఆగస్టు 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) :** రాంనగర్ ప్రాంతంలోని కూరగాయల వ్యాపారులకు ఎండ, వర్షం నుంచి రక్షణ కల్పించేందుకు అలయన్స్ క్లబ్ ఆఫ్ మానేరు, వాసుదేవా హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో పెద్ద గొడుగులను ఉచితంగా అందజేశారు.ఈ సందర్భంగా నిర్వాహకులు సేవా కార్యక్రమాల లక్ష్యాలను వివరించారు. రెండో విడతలో కట్టరాంపూర్, భగత్‌నగర్ ప్రాంతాల్లోని వ్యాపారులకు కూడా గొడుగులు అందజేయనున్నట్లు తెలిపారు.గొడుగుల దాతలుగా డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్, బత్తిని శ్రీనివాస్, కొంజర్ల మహేష్, ఇంజనీర్ కోల అన్నారెడ్డి వ్యవహరించారు. కార్యక్రమంలో గుగ్గిల్ల సత్యం, కే. అంజిబాబు, అర్జిత్ సింగ్, రాజేశం, శ్రీకాంత్, శంకర్, ఈద కుమారస్వామి, పులాల శ్యామ్, పండుగ నాగరాజు, సాగర్ రెడ్డి, ప్రసాద్, గాలిపెల్లి నాగేశ్వర్, చెరిమల వెంకటేశ్వర్లు, అల్లాడి ఆనంద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో కీలక సమీక్ష సమావేశం



**కరీంనగర్, ఆగస్టు 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) :** కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో పొలిటికల్ అఫైర్స్ కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశం జరిగింది. ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్ పరిశీలకుడిగా హాజరై పార్టీ బలోపేతం, ఎస్ఐఆర్ ప్రక్రియ, సంక్షేమ పథకాల ప్రచారం, నామినేటెడ్ పదవులు, సోషల్ మీడియా అంశాలపై నేతలకు దిశానిర్దేశం చేశారు.ప్రతి నెల పీఏసీ సమావేశాలు నిర్వహించి నివేదికలను పీసీసీకి అందజేయాలని నిర్ణయించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎన్యుమరేషన్ ఫారాలను సేకరించి, కొత్త ఓటర్ల నమోదు పర్యవేక్షణ బూత్ ఏజెంట్ల బాధ్యతగా ఉండాలని సూచించారు. పనితీరు లేని ఏజెంట్లను తొలగించి కొత్తవారిని నియమించాలని ఆదేశించారు.మండల, టౌన్ కాంగ్రెస్ కమిటీలను ఆగస్టు 31లోపు పూర్తి చేసి, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీ వర్గాలతో పాటు మహిళలకు 33 శాతం ప్రాతినిధ్యం కల్పించాలని నిర్ణయించారు. టీపీసీసీ కనెక్ట్ సెంటర్‌తో అనుసంధానం చేసి నివేదికలను ఆన్‌లైన్‌లో సమర్పించే విధానం అమలు చేయనున్నారు. నామినేటెడ్ పదవుల కేటాయింపులో జాప్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కోరారు. పార్టీ కార్యకర్తలకు తగిన గుర్తింపు ఇవ్వాలని ఆయన అన్నారు. హుజురాబాద్ ఇన్‌చార్జ్ ఒడితెల ప్రణవ్ బాబు నియోజకవర్గంలో పార్టీ బలోపేతం అవుతోందని, పలు స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకుందని వివరించారు. సంక్షేమ పథకాలైన ఉచిత ఆర్టీసీ ప్రయాణం, ఇందిరమ్మ ఇళ్లు, సన్న బియ్యం, తెల్ల రేషన్ కార్డులు, ఉచిత విద్యుత్, కల్యాణలక్ష్మి వంటి పథకాలపై గ్రామస్థాయిలో ప్రచారం నిర్వహించాలని నిర్ణయించారు. సోషల్ మీడియా బలోపేతం చేసి ప్రతి గ్రామంలో వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు డా. మేడిపల్లి సత్యం, ఉట్కూరు నరేందర్ రెడ్డి, కర్ర సత్య ప్రసన్న రెడ్డి, ఎండీ తాజ్, పులి ఆంజనేయులు, మడుపు మోహన్, ముత్యం శంకర్, వద్దూరి సరిత, రుంటాల సుహాసిని, సమిండ్ల వాణి, గ్యాజంగి నందయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

# శ్రీశైలంలో ఘనంగా శ్రావణమాసోత్సవాలు





**శ్రీశైలం, ఆగస్టు 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** జ్యోతిర్లింగ క్షేత్రం శ్రీశైలం దేవస్థానంలో శ్రావణమాసోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మొదటి ఆదివారం వేకువజాము నుంచే భక్తులు ఆలయాన్ని సందర్శించి స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. శ్రావణమాసంలో శని, ఆది, సోమవారాలు, వరలక్ష్మీ వ్రతం, శ్రావణ పౌర్ణమి వంటి ప్రత్యేక దినాల్లో భక్తుల రద్దీ అధికంగా ఉండటంతో దర్శన ఏర్పాట్లు ప్రత్యేకంగా చేశారు. ఉదయం 3 గంటలకు ఆలయ ద్వారాలు తెరిచి, పూజల అనంతరం ఉదయం 4.30 నుంచి సాయంత్రం 4 గంటల వరకు దర్శనాలు కల్పించారు. తిరిగి సాయంత్రం 5.30 నుంచి రాత్రివేళల వరకు దర్శనాలు కొనసాగుతున్నాయి. భక్తుల సౌకర్యార్థం ఈ ప్రత్యేక దినాల్లో గర్భాలయ అభిషేకాలు, సామూహిక అభిషేకాలు, అమ్మవారి కుంకుమార్చనలు నిలిపివేయబడ్డాయి. ఉదయాస్తమాన సేవ, ప్రదోషకాల సేవలు కూడా నిలిపివేసి, రాత్రివేళల్లో పరిమితంగా స్పర్శ దర్శనం కల్పిస్తున్నారు. వేకువజాము నుంచి రాత్రివేళల వరకు అలంకార దర్శనం మాత్రమే అందిస్తున్నారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దేవస్థానం అధికారులు సిబ్బందికి ప్రత్యేక విధులు కేటాయించారు. కార్యనిర్వహణాధికారి స్వయంగా క్యూలైన్లను పరిశీలించి భక్తుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. క్యూకాంప్లెక్స్‌లో వేచివున్న భక్తులకు అల్పాహారం, మంచినీరు, వేడిపాలు అందజేశారు. అన్నదాన భవనంలో ఉదయం 10.30 నుంచి అన్నప్రసాదాలు, సాయంత్రం 6.30 నుంచి అల్పాహారం వితరణ చేస్తున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని లడ్డు ప్రసాదాలు కూడా తగిన సంఖ్యలో సిద్ధం చేశారు.

# ఫోటోగ్రఫీ పోటీల్లో కంది భజరంగ్ ప్రసాద్‌కు ద్వితీయ బహుమతి

- జాతీయ, రాష్ట్ర స్థాయిలో 82 అవార్డులతో అరుదైన గుర్తింపు



**నల్లగొండ,ఆగస్టు 16 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ స్టేట్ ఫోటో జర్నలిస్టు అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫోటోగ్రఫీ పోటీలలో నల్లగొండ జిల్లా సాక్షి సీనియర్ ఫోటో జర్నలిస్ట్ కంది భజరంగ్ ప్రసాద్ ద్వితీయ బహుమతిని కైవసం చేసుకున్నారు. ఆయన ప్రతిభకు గుర్తింపుగా ద్వితీయ బహుమతితో పాటు నగదు పురస్కారాన్ని ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా అందజేయనున్నట్లు తెలంగాణ స్టేట్ ఫోటో జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షుడు ఏ. గంగాధర్, ప్రధాన కార్యదర్శి కే.ఎన్. హరి ఒక ప్రకటనలో తెలిపారు.

ఫోటో జర్నలిజం రంగంలో కంది భజరంగ్ ప్రసాద్ అందిస్తున్న సేవలు, ఆయన తీసిన ఛాయాచిత్రాల్లోని సామాజిక స్పృహ, సృజనాత్మకత, సమకాలీన అంశాలను కళ్లకు కట్టినట్లు ఆవిష్కరించే నైపుణ్యానికి ఈ అవార్డు మరోసారి నిదర్శనంగా నిలిచింది. వార్తా సంఘటనలను కేవలం చిత్రాలుగా కాకుండా, వాటి వెనుక ఉన్న భావాన్ని, సమస్యను, ప్రజల జీవన పరిస్థితులను ప్రతిబింబించేలా ఆయన ఛాయాచిత్రాలు ఉండటం విశేషం. 82 అవార్డులతో అరుదైన ఘనతకంది భజరంగ్ ప్రసాద్ ఇప్పటికే ఫోటో జర్నలిజం రంగంలో తనదైన ముద్ర వేసుకున్నారు. ఇప్పటివరకు జాతీయ, రాష్ట్ర స్థాయిలో మొత్తం 82 అవార్డులు సాధించడం విశేషం. వివిధ సామాజిక, రాజకీయ, సాంస్కృతిక, ప్రజా సమస్యలకు సంబంధించిన సంఘటనలను తన కెమెరాలో బంధిస్తూ ఎన్నో సందర్భాల్లో ప్రశంసలు, పురస్కారాలు అందుకున్నారు. ఒక ఫోటోలో ఒక సంఘటనను మాత్రమే కాకుండా, ఆ సంఘటనకు సంబంధించిన పూర్తి భావోద్వేగాన్ని ప్రేక్షకులకు అందించడమే మంచి ఫోటో జర్నలిజం లక్ష్యమని నిరూపిస్తూ కంది భజరంగ్ ప్రసాద్ అనేక ఛాయాచిత్రాలను అందించారు. ఆయన సాధించిన 82 అవార్డులు ఫోటోగ్రఫీ పట్ల ఆయనకున్న అంకితభావానికి, వృత్తి నైపుణ్యానికి నిదర్శనంగా పలువురు పేర్కొన్నారు.అభినందనల వెల్లువప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీల్లో ద్వితీయ బహుమతి సాధించడంతో కంది భజరంగ్ ప్రసాద్‌కు జర్నలిస్టులు, ఫోటో జర్నలిస్టులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు అభినందనలు తెలిపారు. జాతీయ, రాష్ట్ర స్థాయిలో 82 అవార్డులు సాధిస్తూ నల్లగొండ జిల్లాకు, ఫోటో జర్నలిజం రంగానికి గుర్తింపు తీసుకురావడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా లభిస్తున్న ఈ పురస్కారం తన ఫోటో జర్నలిజం ప్రయాణంలో మరింత ప్రోత్సాహాన్ని అందిస్తుందని, భవిష్యత్‌లో మరింత నాణ్యమైన, సామాజిక స్పృహ కలిగిన ఛాయాచిత్రాలను అందించేందుకు ఇది స్ఫూర్తినిస్తుందని కంది భజరంగ్ ప్రసాద్ తెలిపారు.

# తప్పులు కప్పిపుచ్చుకోవడానికే అక్రమ అరెస్టులు

- లాటరీ ద్వారా ఎంపికైన వారిని తొలగించడానికి కారణాలు తెలపాలి
- పంపిణీ చేసిన పేర్ల లిస్టులో బహిరంగ పర్చాలి
- సీపీఎం




**నల్లగొండ,ఆగస్టు 16 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** నల్గొండ పట్టణంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ సందర్భంగా అకారణంగా సిపిఎం ఆఫీసుపై దాడి చేసి నాయకుల ను అరెస్టు చేయడం కాంగ్రెస్ నాయకులు చేసిన తప్పులు కప్పిపుచ్చుకోవడానికి అని సిపిఎం పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, డబల్ బెడ్ రూమ్ ఇండ్ల సాధన కమిటీ కన్వీనర్ మాజీ కౌన్సిలర్ అవుట రవీందర్ ఆరోపించారు.ఆదివారం సుందరయ్య భవన్లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సిపిఎం అనేక సంవత్సరాలుగా ఇండ్లు లేని పేదలకు ఇండ్లు నిర్మించివ్వాలని పోరాటాలు చేస్తున్నామని తెలిపారు. నంద్యాల నరసింహారెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో పట్టణంలో సుమారు 5వేల ఇండ్లకు పైగా స్థలం ఇచ్చి నిర్మింప చేశారని అన్నారు. నాలుగుసార్లు ఎమ్మెల్యేగా రెండుసార్లు మంత్రిగా పనిచేస్తున్న మన జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేదలకు గజం స్థలం ఇచ్చిన దాఖలాలు లేవని అన్నారు. వారి అనునాయులు రియల్ ఎస్టేట్ ముసుగు లో ప్రభుత్వ భూములు కబ్జా చేసి అక్రమ వెంచర్లు చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏనాడు పేదలకు ఇంటి స్థలాలు ఇచ్చిన పరిస్థితి లేదని టిఆర్ఎస్ ప్రభుత్వంలో నల్గొండ పట్టణంలో 2017 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణాలు ప్రారంభించిన తర్వాత పట్టణంలో ఇల్లు లేని పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని అనేక పోరాటాలు చేసిన తర్వాత 2023లో 10 వేలకు పైగా దరఖాస్తులు వచ్చాయని అన్నారు. నల్గొండ జిల్లా కేంద్రానికి చుట్టూ ఉన్న తాసిల్దారులు వీఆర్వోలు విచారణలు చేసి మూడు వేల మందిని అర్హులుగా గుర్తించి లిస్టులు ప్రకటించారని అన్నారు. అందులో నుండి 431 మంది వివిధ వార్డుల లో ఫంక్షన్ హాల్ లో వీడియో రికార్డులు చేస్తూ లాటరీ ద్వారా ఎంపిక చేశారని అన్నారు 121 మంది లబ్ధిదారులను అప్పటి జిల్లా కలెక్టర్ , జిల్లా మంత్రి ,అప్పటి ఎమ్మెల్యే, వివిధ అధికారుల రికమండేషన్ ద్వారా ఎంపిక చేశారని అన్నారు. ఈ లిస్టులను కూడా ఎమ్మార్వోలు రెండుసార్లు ఇంటింటి సర్వే నిర్వహించి అర్హులుగా ప్రకటించారని అన్నారు. ప్రకటించిన లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించాలని టిఆర్ఎస్ ప్రభుత్వం పైన, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటినుండి కలెక్టర్ ఆఫీస్, ఆర్డిఓ ఆఫీస్, ఎమ్మార్వో ఆఫీస్, పెద్ద గడియారం దగ్గర ధర్నాలు, నిరాహారదీక్షలు రెండున్నర సంవత్సరాలుగా వివిధ రూపాలలో ఆందోళన చేసిన ఫలితంగా నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రొసిడింగ్ ఆర్డర్స్ ఇచ్చిందని అన్నారు. అధికారులు ఆనాడు అర్హులుగా నిర్ణయించిన లాటరీ ద్వారా ఎంపికైన 40 మంది వివిధ రకాలుగా అధికారుల రికమండేషన్ ద్వారా ఎంపికైన 60 మంది మొత్తం సుమారు 100 మందిని తొలగించి కార్పొరేటర్లు డబ్బులు తీసుకొని కొత్త వారి పేరు రాపించారని అని ఆరోపించారు. తొలగించిన వందకుటుంబాలను ఎందుకు తొలగించారో కారణాలు బహిరంగంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రజా పోరాటాలు నిర్వహిస్తున్న కమ్యూనిస్టులపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించడం దొంగే దొంగ దొంగ అన్నట్లుగా ఉందని అన్నారు. కార్పొరేటర్లు డబల్ బెడ్ రూమ్ ఇండ్లను 50 వేల నుండి 2లక్షల రూపాయల వరకు వసూలు చేసుకుని పంపిణీ సందర్భంలో అక్రమాలు బయటపడతాయని భయంతో ముందస్తుగా సిపిఎం ఆఫీస్ పై దాడి చేసి నాయకులను అక్రమంగా అరెస్టు చేశారని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో నీతి నిజాయితీ మానవత్వం ఉంటే వెంటనే తొలగించిన డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు ప్రొసీడింగ్ ఆర్డర్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సీపీఎం పట్టణ కమిటీ సభ్యులు తుమ్మల పద్మ, అద్దంకి నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## సురక్ష హాస్పిటల్‌లో నూతన వైద్య విభాగాలు ప్రారంభం



హుజురాబాద్, ఆగస్టు 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): హుజురాబాద్ పట్టణంలోని సురక్ష హాస్పిటల్‌లో గైనిక్ మరియు సర్జరీ విభాగాలను ప్రారంభించారు.కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ వొడితల ప్రణవ్ బాబు, మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని మనోజ్‌రావు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, వైద్య సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హాజరయ్యారు. స్థానిక ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ఈ విభాగాలను ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

## పిఆర్టియు మాజీ నాయకుల ఆధ్వర్యంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడికి ఘన సన్మానం



కరీంనగర్, ఆగస్టు 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) : భారతీయ జనతా పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశంను పార్లమెంట్ కార్యాలయంలో విశ్రాంత ఉపాధ్యాయులు, పి ఆర్ టి యు మాజీ నాయకులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా నరహరి లక్ష్మారెడ్డి, ఎడమ సత్యనారాయణ రెడ్డి, గంటల నరసింహారెడ్డి, కొండం వెంకటరెడ్డి, గోలి సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు. సాయిని మల్లేశం నాయకత్వంలో జిల్లాలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని, రాబోయే ఎన్నికల్లో విజయాలు సాధిస్తుందని లక్ష్మారెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

## మానవత్వాన్ని చాటుకున్న వొడితల ప్రణవ్



హుజురాబాద్, ఆగస్టు 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) : కరీంనగర్--వరంగల్ రహదారిపై మధువని గార్డెన్స్ సమీపంలో కారు--బైక్ ఢీకొని యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు.అటుగా వెళ్తున్న హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ వొడితల ప్రణవ్ వెంటనే తన వాహనాన్ని ఆపి అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చి గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు.ప్రణవ్ చూపిన ఈ స్పందన మానవత్వానికి నిదర్శనమని స్థానికులు అభినందించారు.

## కల్వర్టు పనుల పరిశీలన



హుస్నాబాద్, ఆగస్టు 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) : గాంధీనగర్ గ్రామం--అక్కన్నపేట మార్గంలో వర్షాకాలంలో రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతు ఒడటంతో రూ.25 లక్షల నిధులతో మంత్రి పొన్నం ప్రభాకర్ చేపట్టిన కల్వర్టు నిర్మాణ పనులను మండల కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు.నిర్మాణం పూర్తయితే ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తొలగిపోతాయని వారు తెలిపారు. పనులను నాణ్యతతో, వేగంగా పూర్తి చేయాలని సూచించారు. గ్రామ సర్పంచ్ పోలు సంపత్ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ పరిశీలనలో ఉపసర్పంచ్ పోషవేణి శ్రీశైలం, హుస్నాబాద్ ఏఎంసీ వైస్ చైర్మన్ బంక చందు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వెన్నరాజు, ఉపసర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు బొమ్మగాని రాజ్‌కుమార్ గౌడ్, ఆల్ ఇండియా బంజారా నాయకుడు భూక్య రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి మండల స్థాయిలో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమం



పెద్దపల్లి, ఆగస్టు 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ప్రకటనలో తెలిపారు ఆగస్టు 17 నుంచి ప్రజావాణి కార్యక్రమాన్ని మండల స్థాయిలో నిర్వహించనున్నారని. మండల ప్రజలు తమ సమస్యలు, వినతులు, దరఖాస్తులను మండల స్థాయిలోనే సంబంధిత అధికారులకు అందజేయాలని సూచించారు. ప్రజల సౌకర్యార్థం జిల్లా కేంద్రానికి రావాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.మండల స్థాయిలో స్వీకరించిన దరఖాస్తులను అధికారులు పరిశీలించి, నిబంధనల మేరకు సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

## ట్రాలీ యూనియన్ నూతన కార్యవర్గం ఏర్పాటు



పెద్దపల్లి, ఆగస్టు 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) : పెద్దపల్లి ట్రాలీ యూనియన్ నూతన కార్యవర్గ సభ్యులు మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్యను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మల్లయ్య వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికైన అధ్యక్షుడు సైండ్ల తిరుపతి, ఉపాధ్యక్షుడు దండ అనిల్, జనరల్ సెక్రటరీ బొడ్డుపల్లి శ్రీనివాస్, క్యాషియర్ గాండ్ల మధుకర్, సలహాదారుడు అల్వల సంతోష్, ప్రచారకుడు మచ్చ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి మండల స్థాయిలో ప్రారంభంకానున్న ప్రజావాణి కార్యక్రమం కలెక్టర్ చిత్రా మిశ్రా




కరీంనగర్, ఆగస్టు 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) : జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ప్రకటించిన ప్రకారం ఆగస్టు 17 నుంచి ప్రజావాణి కార్యక్రమాన్ని మండల స్థాయిలో నిర్వహించనున్నారు.ప్రజలు తమ సమస్యలు, వినతులు, దరఖాస్తులను ప్రతి సోమవారం మండల స్థాయిలోనే సంబంధిత అధికారులకు సమర్పించాలని సూచించారు. జిల్లా కేంద్రానికి రావాల్సిన అవసరం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు.మండల స్థాయిలో స్వీకరించిన దరఖాస్తులను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనల మేరకు సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు అందుబాటులో ఉండేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.ప్రజావాణి కార్యక్రమంలో చొప్పదండి మండలంలో ఏసీ ఎల్‌బీ అశ్విని తానాజీ, మానకొండూరులో ఏసీ రెవెన్యూ శ్రీనివాస్ రెడ్డి, సైదాపూర్‌లో ట్రైనీ కలెక్టర్, చిగురుమామిడిలో డీపీఓ ప్రత్యేక అధికారి, హుజూరాబాద్ డివిజన్‌లో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ పాల్గొననున్నారు. సంబంధిత మండలాల నుంచి సీఈఓ, డిప్యూటీ సీఈఓ, ప్రత్యేక అధికారులు కూడా హాజరై వినతులు స్వీకరించనున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను మండల స్థాయిలోనే పరిష్కరించుకోవాలని కలెక్టర్ చిత్రా మిశ్రా పిలుపునిచ్చారు.

## బీజేపీ రాజ్యాంగానికి ముప్పు - సిపిఎం




కడప, ఆగస్టు 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) : పోరుమామిళ్లలో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రాంతీయ శాస్త్రీయ రాజకీయ శిక్షణా తరగతులను సిపిఎం జిల్లా కార్యదర్శి జి. చంద్రశేఖర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ నేతృత్వంలోని బిజెపి, ఎన్డీఏ ప్రభుత్వం 12 సంవత్సరాలుగా ప్రజా వ్యతిరేక చర్యలకు పాల్పడుతోందని, జర్నలిస్టులు, హక్కుల కార్యకర్తలు, విద్యార్థి నాయకులపై నిర్బంధ చట్టాలను అమలు చేసి గొంతుకలను నొక్కిపెడుతోందని ఆరోపించారు. జమ్మూ కాశ్మీర్‌ను రెండు ముక్కలు చేసి, పార్లమెంటులో రాజ్యాంగ విరుద్ధంగా బిల్లులు ఆమోదింపజేశారని తెలిపారు.మహిళా రిజర్వేషన్ బిల్లును డిలిమిటేషన్‌తో ముడిపెట్టి కుట్రపూరితంగా అడ్డుకుంటున్నారని ఆయన విమర్శించారు. బిజెపి ఆధిపత్య రాజకీయాలకు వ్యతిరేకంగా రైతాంగం, విద్యార్థులు, యువకులు, జడ్ జనరేషన్ ఉద్యమాలు దేశవ్యాప్తంగా ఉధృతమయ్యాయని గుర్తు చేశారు. 18వ సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు బిజెపికి వ్యతిరేకంగా తీర్పు ఇచ్చారని, ప్రస్తుతం మైనార్టీ ప్రభుత్వంగా బాబు, నితీష్‌లపై ఆధారపడి కేంద్రంలో ప్రభుత్వం నడుస్తోందని అన్నారు. 2029లో జరిగే 19వ సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి ఓటమి ఖాయమని ఆయన పేర్కొన్నారు.కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఎన్. భైరవ ప్రసాద్, శాఖ కార్యదర్శులు బేబీ, మేరీ, ప్రకాష్, సోమయ్య, ఓబులమ్మ, రవి, బాల వీరయ్య, మహబూబ్ పీరా, దస్తగిరి అమ్మ, రహమత్, రమణయ్య, రాజు, మాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నాగుల చవితి వేడుకలు



నందికొట్కూరు, ఆగస్టు 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) : నందికొట్కూరు పట్టణంలోని శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయంలో గుజ్జుల గౌరీశ్వర నాయుడు కుటుంబ సభ్యులు భక్తిశ్రద్ధలతో నాగుల చవితి పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ సంప్రదాయంలో నాగుల చవితి ప్రత్యేక స్థానం కలిగి ఉందని, ముఖ్యంగా కొత్తగా వివాహమైన దంపతులు తమ వివాహానికి సంబంధించిన నూతన వస్త్రాలను ధరించి నాగదేవతకు పూజలు చేయడం ఆనవాయితీగా వస్తోందని తెలిపారు. ఈ సంప్రదాయం కుటుంబ సౌభాగ్యం, శాంతి, సంతానాభివృద్ధి, ఆరోగ్యం కోసం భక్తులు ఆచరిస్తారని పేర్కొన్నారు. ఆలయ ప్రాంగణంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూలు, పసుపు, కుంకుమ, పండ్లు, నైవేద్యాలతో నాగదేవతకు ప్రత్యేక పూజలు చేశారు. గుజ్జుల గౌరీశ్వర నాయుడు కుటుంబ సభ్యులు అందరికీ శుభం, సౌభాగ్యం, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు.

## ఎలిగేడు ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడిగా వినోద్





ఎలిగేడు, ఆగస్టు 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): ఎలిగేడు మండల కేంద్రంలో శనివారం జరిగిన ఎమ్మార్పీఎస్ కార్యవర్గ ఎన్నికల్లో బాసంపల్లి వినోద్ మండల అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. అధికార ప్రతినిధిగా గోషికే తీతు కుమార్, గౌరవ అధ్యక్షుడిగా కవ్వంపల్లి సంపత్ కుమార్ ఎన్నికయ్యారు.మండల ఇంచార్జ్ తిప్పారపు లక్ష్మణ్ ఎన్నికల వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జ్ చెన్నూరి శ్రీనివాస్, సర్పంచ్ కవ్వంపల్లి బాపయ్య, సీనియర్ నాయకులు న్యాతరి పోచాలు, కవ్వంపల్లి నారాయణ, మల్లారపు అంజయ్య, రాయపాక మనోహర్ తదితరులు పాల్గొన్నారు.ఆదివారం మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి కొత్తగా ఎన్నికైన అధ్యక్షుడు వినోద్‌ను సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు న్యాతరి పోచాలు,
బాసంపల్లి రాజేశం
తదితరులు ఉన్నారు.

## జాతీయ కరాటే విజేతలకు మేయర్ అభినందనలు



కరీంనగర్, ఆగస్టు 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) : కలకత్తాలో జరిగిన కాయ్ నేషనల్ కరాటే ఛాంపియన్‌షిప్‌లో పతకాలు సాధించిన తెలంగాణ క్రీడాకారులను కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్ తన చాంబర్‌లో ప్రత్యేకంగా అభినందించారు. ఈ పోటీల్లో ఇ. రుద్రతేజ్, జి. శాన్వి, జి. ధ్రువ నాయక్ స్వర్ణ పతకాలు, బి. వివాన్ష్, స్. సుప్రతిక్ వెండి పతకాలు, అర్హాన్ అలీ, శ్రీ నకుల్, ర్. అన్విత్, అల్ఫియా తబస్సుమ్, ఈ. రిషి కాంస్య పతకాలు గెలుపొందారు.కాయ్ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ సురభి వేణుగోపాల్, కోచులు ఇంద్ర సురభి, సంజీవ్, అన్వేష్ సురభి, వినేష్, ముత్తయ్యలను కూడా మేయర్ ప్రశంసించారు. భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించి రాష్ట్రానికి పేరు తెచ్చాలని ఆకాంక్షించారు.

## మానేరు డ్యాంలో ఘనంగా గంగమ్మ బోనాల జాతర



కరీంనగర్, ఆగస్టు 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) : కరీంనగర్ పట్టణ గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో మానేరు డ్యాంలో గంగమ్మ తల్లి బోనాల జాతర వైభవంగా జరిగింది. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు.కార్యక్రమానికి నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై గంగమ్మ తల్లికి పూజలు చేసి తీర్థ ప్రసాదం స్వీకరించారు. ఆయనను సంఘ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. గంగమ్మ ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని మేయర్ ఆకాంక్షించారు. జాతర సందర్భంగా మానేరు డ్యాం పరిసర ప్రాంతం ఆధ్యాత్మిక వాతావరణంతో సందడిగా మారింది. కార్యక్రమంలో కార్పొరేటర్లు పెద్దపల్లి శ్రీలేఖ జితేందర్, నాంపల్లి రేణుక శ్రీనివాస్, కో-ఆప్షన్ సభ్యుడు బల్వీర్ సింగ్, గంగపుత్ర సంఘం అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డులపై మోదీ ఫోటో ముద్రించాలని బిజెపి డిమాండ్




కరీంనగర్, ఆగస్టు 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) : తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పంపిణీ చేయనున్న కొత్త స్మార్ట్ రేషన్ కార్డులపై ప్రధాని నరేంద్ర మోదీ ఫోటో తప్పనిసరిగా ముద్రించాలని బిజెపి పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్‌రావు డిమాండ్ చేశారు. శంకరపట్నంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేదలకు అందిస్తున్న రేషన్ బియ్యంలో సింహభాగాన్ని కేంద్ర ప్రభుత్వం ఉచితంగా ఇస్తోందని, రాష్ట్ర నేతల ఫోటోలు మాత్రమే ముద్రించడం ప్రజలను తప్పుదారి పట్టించడం అవుతుందని విమర్శించారు. కేంద్ర సాయాన్ని దాచిపెట్టి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తే కాంగ్రెస్ సర్కార్ తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు .కార్యక్రమంలో బిజెపి నాయకులు దండు కొమురయ్య, దొంగల రాములు, దాసారపు నరేందర్, కొయ్యడ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన మేయర్



కరీంనగర్, ఆగస్టు 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) : కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని 21వ డివిజన్ విద్యానగర్ విజయదుర్గ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మేయర్ కొలగాని శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలోని ప్రతి డివిజన్‌లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించేందుకు దశల వారీగా సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు చేపడుతున్నామని తెలిపారు. పనులను నాణ్యతా ప్రమాణాలతో వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. విజ యదుర్గ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణంతో రాకపోకలు సౌకర్యవంతంగా మారనున్నాయని, ఇతర మౌలిక వసతుల కల్పనకు కూడా కృషి చేస్తామని మేయర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వై. సునీల్ రావు, స్థానిక కార్పొరేటర్ వరాల నర్సింగమ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డులపై మోదీ ఫోటో ముద్రించాలి యాదగిరి సునీల్‌రావు



కరీంనగర్, ఆగస్టు 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) : తెలంగాణ ప్రభుత్వం జారీ చేస్తున్న కొత్త స్మార్ట్ రేషన్ కార్డులపై ప్రధాని నరేంద్ర మోదీ ఫోటో తప్పనిసరిగా ముద్రించాలని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి, కరీంనగర్ మాజీ మేయర్ యాదగిరి సునీల్‌రావు డిమాండ్ చేశారు. ఆయన ప్రకటనలో మాట్లాడుతూ దేశంలో 90 కోట్ల మందికి, రాష్ట్రంలో 2 కోట్ల మందికి ప్రతినెల 5 కిలోల చొప్పున కేంద్ర ప్రభుత్వం ఉచిత రేషన్ బియ్యం అందిస్తోందని, ప్రధాని మోదీ నాయకత్వంలో 2031 వరకు ఈ పం పిణీ కొనసాగుతుందని తెలిపారు.కేంద్ర సాయంతో బియ్యం ఇస్తూ కార్డులపై ప్రధాని ఫోటో ము ద్రించకపోవడం శోచనీయమని, రాష్ట్ర ప్రభుత్వం తమ నిర్ణయాన్ని సరిదిద్దుకోవాలని సూచించారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న కాకరవాడ



నందికొట్కూరు, ఆగస్టు 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) : నందికొట్కూరు పట్టణంలోని రాయల్ ఫంక్షన్ హాల్‌లో రిపోర్టర్ ఖలీల్ కుమార్తె వివాహ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి టిడిపి రాష్ట్ర నాయకుడు డా. కాకరవాడ చిన్న వెంకటస్వామి ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.వేడుకలో డా. కరీం, యువ నాయకులు రవీంద్ర, కృపదానం, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రోన్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక



పెద్దపల్లి, ఆగస్టు 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) : డ్రోన్ జిల్లా యూనియన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అగ్గి శ్రవణ్, ఉపాధ్యక్షుడిగా సబ్బని సందీప్, క్యాషియర్‌గా చుంచు ప్రేమ్‌కుమార్ బాధ్యతలు స్వీకరించారు. కో-ఆర్డినేటర్లుగా చుంచు పెద్ది రాజ్, శ్రవణ్‌కుమార్, అగోలాపు వేణు, పొన్నం హరీష్, గట్టు ప్రశాంత్, దికొండ కమురయ్య, మల్లెతుల సంతోష్, మారేటి శ్రీనివాస్ ఎన్నికయ్యారు. అధ్యక్షుడు అగ్గి శ్రవణ్ మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో డ్రోన్ టెక్నాలజీ రైతులకు ఎంతో ఉపయోగకరమని, పంటల పర్యవేక్షణ, మందుల పిచికారీ సులభతరం అవుతుందని తెలిపారు. ఎకరాకు రూ.400 చొప్పున పంట మందుల పిచికారీ చేయాలని యూనియన్ తీర్మానించినట్లు వెల్లడించారు.రైతులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం చేరువ చేయడమే లక్ష్యమని, డ్రోన్ ఆపరేటర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. యూనియన్ సభ్యులు ఐక్యంగా ఉంటూ సంఘాన్ని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో డ్రోన్ యూనియన్ నాయకులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మట్టి వినాయక విగ్రహాల తయారీ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



పెద్దపల్లి, ఆగస్టు 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): పెద్దపల్లి పట్టణంలోని 11వ వార్డ్ రంగంపల్లి వద్ద శివశక్తి కళా ఆర్ట్స్ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల తయారీ కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా మట్టి విగ్రహాలను ఉపయోగించడం పర్యావరణ పరిరక్షణకు ఎంతో దోహదపడుతుందని, చెరువులు, వాగుల్లో నిమజ్జనం చేసినప్పుడు ఎటువంటి హాని కలగదని తెలిపారు. ప్రజలు మట్టి గణపతులను పూజించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య, కౌన్సిలర్లు పూదరి అనూష మహేందర్, అక్కేపల్లి సుజాత క్రాంతి, తూముల లత శుభాష్, నాయకులు భూతగడ్డ సంపత్, అమెరిశెట్టి సతీష్, కటికేనపల్లి రవి, తూముల శ్రీనివాస్, వైద వెంకన్న, తూముల రవితేజ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గుజ్జుల రామకృష్ణారెడ్డి జన్మదిన వేడుకలు



పెద్దపల్లి, ఆగస్టు 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) :పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి 67వ జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా గుజ్జుల నివాసం నుంచి సుమారు 500 బైక్‌లతో భారీ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని బస్టాండ్ నుంచి జెండా వరకు ర్యాలీ కొనసాగింది. అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరిపారు.ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ప్రజాసేవే లక్ష్యంగా గుజ్జుల రామకృష్ణారెడ్డి మరింతకాలం సేవలందించాలని నాయకులు ఆకాంక్షించారు. నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, బలహీన వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన సేవలను కొనియాడారు.కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మరణించిన ఉపసర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన రఘువీర్ సింగ్



పెద్దపల్లి, ఆగస్టు 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): వెంకట్రావుపల్లె గ్రామ ఉపసర్పంచ్ పర్లపెల్లి రవి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా, ఆయన కుటుంబాన్ని పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్ పరామర్శించారు. గ్రామ సర్పంచ్, స్థానిక నాయకులతో కలిసి ఆయన రవి కుటుంబ సభ్యులను కలుసుకుని ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మచ్చ యాదగిరి, ఎంపిటిసి పల్లె ప్రసాద్, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు రేశవేని మల్లేశం, కొమ్మ భూమయ్య, ఆర్. రవి, బడుగు ఈశ్వర్, మల్లెత్తుల మహేష్, ఆర్. సతీష్, కొమ్మ సంతోష్‌తో పాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 1న భారీ ధర్నాకు పిలుపునిచ్చిన పిఆర్టియు



కరీంనగర్, ఆగస్టు 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) : పిఆర్టియు సభ్యత్వం తీసుకొని మరణించిన ఉపాధ్యాయుల కుటుంబాలను పరామర్శించి వారికి లక్ష రూపాయల చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా నేషనల్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన సమావేశంలో పిఆర్టియు అధికార ప్రతినిధి వంగ మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ సంఘం 54 సంవత్సరాలుగా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తోందని తెలిపారు.ప్రభుత్వం వెంటనే 51 శాతం ఫిట్మెంట్‌తో పిఆర్సి ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 1న హైదరాబాద్ ఇందిరా పార్క్‌లో 50 వేల మంది ఉపాధ్యాయులతో భారీ ధర్నా చేపట్టనున్నట్లు ప్రకటించారు. జిల్లా అధ్యక్షుడు ఐలేని కరుణాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మర్రి జయపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల పక్షపాతిగా పిఆర్టియు ఎల్లప్పుడూ వెన్నంటి ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు తిరుపతిరెడ్డి, తిరుపతి గౌడ్, లింగారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ముజీబ్, గౌస్‌ఖాన్, జీవన్‌రెడ్డి, రాజశేఖర్, సయ్యద్‌ఘని, అంజద్, టీజీఎంఎస్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఒంటరి మహిళా పెన్షన్ దరఖాస్తులపై బీఆర్ఎస్ పట్టణ కమిటీ ఆవేదన

మిర్యాలగూడ, ఆగస్టు 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):మిర్యాలగూడ నియోజకవర్గంలో ఒంటరి మహిళా పెన్షన్‌కు అర్హులైన దరఖాస్తుదారులకు తహశీల్దార్ ధృవీకరణ పత్రాలు జారీ చేయకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని బీఆర్ఎస్ పట్టణ కమిటీ నాయకులు విలేకరుల సమావేశంలో తెలిపారు.భర్తను కోల్పోయిన లేదా కుటుంబానికి దూరంగా ఒంటరిగా జీవిస్తున్న మహిళలకు పెన్షన్ కీలకమైన ఆర్థిక సహాయమని, అధికారుల నిర్లక్ష్యం వల్ల అర్హులు సంక్షేమ పథకానికి దూరం కాకూడదని వారు పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్




వెంటనే తహశీల్దార్లకు ఆదేశాలు జారీ చేసి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి అర్హులైన మహిళలకు ధృవీకరణ పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారం కాకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎండి. ఇలియాస్ ఖాన్, పెద్ది శ్రీనివాస్ గౌడ్, పద్మశెట్టి లక్ష్మి, కోటేశ్వరరావు, జానకమ్మ దుర్గాప్రసాద్, లావుడి అరుణ, సందేషి రజిని, మర్రి అంజిబాబు, వడ్డేపల్లి శ్రీనివాస్, యర్రమల్ల దినేష్, గంగుల బిక్షం యాదవ్, వల్లపట్ల వినోద్, కందగట్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాల సాధనకు కృషి చేస్తా

- వెంకటాపురం శివ
- యువత ఐక్యత, గ్రామ అభివృద్ధికి ప్రాధాన్యం

నూతన కమిటీతో సామాజిక సేవా కార్యక్రమాలకు శ్రీకారం

ఆమనగల్లు, ఆగస్టు 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): ఆమనగల్లు మండలం ఆకుతోటపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని గౌరారం గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీని ఆదివారం మాజీ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. సంఘం నూతన అధ్యక్షుడిగా వెంకటాపురం శివ, ఉపాధ్యక్షుడిగా గోరటి రమేష్ ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శులుగా శెట్టిపల్లి వీరేష్, గోరటి మహేష్, కార్యదర్శులుగా గోరటి హరికృష్ణ, శెట్టిపల్లి



శ్రీశైలం, కోశాధికారులుగా కలకొండ శ్రీను, పల్లెటి శ్రవణ్, కలకొండ శివలను ఎన్నుకున్నారు. సలహాదారులుగా కలకొండ వెంకటయ్య, కృష్ణయ్య, గోరటి యాదయ్య, కలకొండ రాజు, కుమార్, సంఘం ఇన్‌చార్జిగా గోరటి శివ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు వెంకటాపురం శివ మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాల సాధనకు కృషి చేస్తూ యువతను చైతన్యపరుస్తామని అన్నారు. యువతలో ఐక్యతను పెంపొందించడంతో పాటు విద్య, ఉపాధి, సామాజిక సేవా కార్యక్రమాలపై అవగాహన కల్పిస్తామని తెలిపారు. గ్రామ అభివృద్ధిలో యువతను భాగస్వామ్యం చేస్తూ ప్రజలకు ఉపయోగపడే పలు సేవా కార్యక్రమాలను చేపడతామని పేర్కొన్నారు. అంబేద్కర్ చూపిన సమానత్వం, సామాజిక న్యాయం, విద్యాభివృద్ధి మార్గంలో సంఘాన్ని ముందుకు నడిపిస్తామని వెంకటాపురం శివ స్పష్టం చేశారు.

# యువత భవిష్యత్తుకు అండగా ఉంటా - సుంకిరెడ్డి రాఘువేందర్‌రెడ్డి

- చంద్రాయణ్‌పల్లి తండాలో వినాయక మండపానికి భూమిపూజ
- నిరుద్యోగ యువతకు శిక్షణ, ఉద్యోగ అవకాశాల కల్పనకు కృషి

ఆమనగల్లు, ఆగస్టు 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని చంద్రాయణ్‌పల్లి తండాలో నూతనంగా నిర్మించనున్న వినాయక మండపానికి ఆదివారం భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక మండపం తండా ప్రజలందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చే ఆధ్యాత్మిక కేంద్రంగా



నిలుస్తుందన్నారు. విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలందరికీ సుఖసంతోషాలు, శాంతి, ఆరోగ్యం, అభివృద్ధి కలగాలని ఆకాంక్షించారు. మండపం నిర్మాణానికి తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం తండాలోని బుడియా బాబా ఆలయంతో పాటు ఇతర ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయాలు మన సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విలువలను భావితరాలకు అందించే పవిత్ర కేంద్రాలని పేర్కొన్నారు. తండాల్లోని ఆలయాల అభివృద్ధికి సహకరిస్తామని తెలిపారు. అనంతరం నిరుద్యోగ యువతతో ముఖాముఖిగా మాట్లాడి వారి ఉద్యోగ ప్రయత్నాలు, అవసరాలను తెలుసుకున్నారు. గ్రామీణ యువతకు ఐక్యత ఫౌండేషన్ ద్వారా ఉచిత శిక్షణ, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, జాబ్ డ్రైవ్‌లు నిర్వహించి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని వివరించారు. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో యువతకు మెరుగైన అవకాశాలు కల్పించడమే లక్ష్యమని సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో మండపం అభివృద్ధి కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు రాగ్యా నాయక్, రమేష్, గోపాల్, కుమార్, దేవరాజ్, జగదీష్, మల్లేష్, రవి, సక్రు, చంద్రు, రూప్‌సింగ్, లాల్‌కోటి, గోపి తదితరులు పాల్గొన్నారు.

# నాయి బ్రాహ్మణుల ఐక్యతతోనే అభివృద్ధి సాధ్యం: దశరథం

- ఆమనగల్లు పట్టణ, మండల సంఘాలకు నూతన కార్యవర్గాల ఎన్నిక
- నూతన బాధ్యులకు ఘన సన్మానం.. శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



ఆమనగల్లు, ఆగస్టు 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): నాయి బ్రాహ్మణుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం సంఘాలన్నీ ఐక్యంగా పనిచేయాలని తెలంగాణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం సమన్వయ కమిటీ చైర్మన్ కానుగుల దశరథం పిలుపునిచ్చారు. ఆమనగల్లు పట్టణ, మండల నాయి బ్రాహ్మణ సేవా సంఘాల నూతన కార్యవర్గాల ఎన్నికలు ఆదివారం దశరథం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీలను ఎన్నుకుని, ఎన్నికైన బాధ్యులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. పట్టణ కమిటీ: పట్టణ అధ్యక్షుడిగా జంపుల పాండు, ఉపాధ్యక్షుడిగా దేవరకొండ శ్రీను, ప్రధాన కార్యదర్శిగా జంపుల వినయ్, సహాయ కార్యదర్శిగా దేవరకొండ దుర్గాప్రసాద్, కోశాధికారిగా జంపుల సురేష్ ఎన్నికయ్యారు. మండల కమిటీ: మండల అధ్యక్షుడిగా పెరికేటి కోటయ్య, ఉపాధ్యక్షుడిగా దేవరకొండ నాగేష్, ప్రధాన కార్యదర్శిగా పగిడి పాల వెంకటేష్, సహాయ కార్యదర్శిగా జంపుల రవి, కోశాధికారిగా గుద్దేటి బాలు ఎన్నికయ్యారు. సంఘాన్ని బలోపేతం చేయాలి: ఈ సందర్భంగా కానుగుల దశరథం మాట్లాడుతూ.. నాయి బ్రాహ్మణుల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని నూతన కార్యవర్గాలకు సూచించారు. సంఘ సభ్యులంతా ఐక్యంగా ఉండి సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి సాధించే దిశగా ముందుకు సాగాలని అన్నారు. నూతన బాధ్యులు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుని సంఘ అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని దశరథం ఆకాంక్షించారు.

# అటల్‌జీ ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తి - గోరటి నర్సింహ

- ఆమనగల్లు మున్సిపాలిటీలో ఘనంగా వాజ్‌పేయి వర్ధంతి

ఆమనగల్లు, ఆగస్టు 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): మాజీ ప్రధాని, భారతరత్న కీ.శే. అటల్ బిహారీ వాజ్‌పేయి వర్ధంతిని పురస్కరించుకుని ఆదివారం ఆమనగల్లు మున్సిపాలిటీలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు కర్నాటి విక్రమ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన దేశ సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోరటి నర్సింహ మాట్లాడుతూ వాజ్‌పేయి దేశానికి అందించిన విశిష్ట సేవలు, ఆయన రాజనీతిజ్ఞత, దేశభక్తి, జాతీయ సమైక్యత, సుపరిపాలనకు చేసిన



కృషి చిరస్మరణీయమని అన్నారు. ప్రధానిగా వాజ్‌పేయి తీసుకున్న కీలక నిర్ణయాలు దేశ ప్రగతికి బాటలు వేశాయని పేర్కొన్నారు. రాజకీయాల్లో విలువలకు కట్టుబడి, ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాపాడిన మహోన్నత నాయకుడిగా అటల్‌జీ చరిత్రలో నిలిచిపోయారని కొనియాడారు. దేశ అభివృద్ధిపై ఆయనకున్న దూరదృష్టికి జాతీయ రహదారుల విస్తరణ, అణు పరీక్షలు, మౌలిక వసతుల అభివృద్ధి వంటి కార్యక్రమాలు నిదర్శనమని తెలిపారు. అటల్‌జీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు నిజమైన నివాళి అని గోరటి నర్సింహ అన్నారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోటగిరి, జిల్లా కౌన్సిల్ సభ్యుడు చెక్కల లక్ష్మణ్, పార్లమెంట్ బీజేవైఎం కో-కన్వీనర్ రవి రాథోడ్, మున్సిపల్ ఉపాధ్యక్షుడు నాటు శివ, హిందూ సిరి శ్రీశైలం, జైహింద్, నరసింహ తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉచిత పోలీస్ శిక్షణ రెండో బ్యాచ్ ప్రారంభించిన సుంకిరెడ్డి

కల్వకుర్తి, ఆగస్టు 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):గ్రామీణ యువత ప్రభుత్వ ఉద్యోగాల సాధనలో అండగా నిలవాలనే లక్ష్యంతో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎస్ఐ ఉ కానిస్టేబుల్ ఉచిత శిక్షణ రెండో బ్యాచ్‌కు శ్రీకారం చుట్టారు.కల్వకుర్తి పట్టణంలోని ఓల్డ్ కృష్ణవేణి జూనియర్ కాలేజ్ భవనంలో ఆదివారం జరిగిన ఈ కార్యక్రమాన్ని ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “ఉద్యోగం అనేది కేవలం జీతం మాత్రమే కాదు, అది కుటుంబానికి ఆర్థిక భరోసా, తల్లిదండ్రులకు గౌరవం, యువతకు స్థిరత్వం ఇచ్చే గొప్ప అవకాశం” అని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం పోలీస్ శాఖలో 7 వేలకు పైగా పోస్టులకు నోటిఫికేషన్లు విడుదల చేసిన ఈ



సమయంలో యువత క్రమశిక్షణతో చదివి, శారీరక దారుఢ్యంతో పాటు రాత పరీక్షకు సిద్ధం కావాలని సూచించారు.మొదటి బ్యాచ్‌ను ఆరు మండలాల్లో విజయవంతంగా పూర్తి చేసిన అనుభవంతో ఇప్పుడు మరింత మెరుగైన ప్రణాళికతో రెండో బ్యాచ్‌ను ప్రారంభిస్తున్నామని తెలిపారు. ఆర్థిక పరిస్థితులు అడ్డంకిగా మారి ఏ ఒక్క విద్యార్థి కూడా తన కలను వదులుకోకూడదని, ప్రతిభ ఉన్న ప్రతి యువకుడికి సమానమైన అవకాశం కల్పించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.శిక్షణ పొందుతున్న విద్యార్థులు మాట్లాడుతూ, “ప్రైవేట్ కోచింగ్ సెంటర్లలో వేల రూపాయలు ఖర్చు చేయాల్సిన పరిస్థితి లేకుండా ఉచితంగా నాణ్యమైన శిక్షణ అందిస్తున్నందుకు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు” అని తెలిపారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బోజి రెడ్డి, అధ్యాపకులు మోహన్ లాల్, ఫౌండేషన్ సభ్యులు యూసుఫ్ బాబా, గణేష్, శేఖర్, శ్రీపతి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నీటితో కళకళలాడుతున్న ఎల్ఎండీ.. 11.006 టీఎంసీల నిల్వ



**కరీంనగర్, ఆగస్టు 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) :** లోయర్ మానేరు డ్యాం (ఎల్ఎండి)లో నీటిమట్టం 901.40 అడుగులు (274.81 మీటర్లు)గా నమోదైంది. ప్రస్తుత నిల్వ 11.006 టీఎంసీగా ఉంది. గత సంవత్సరం ఇదే రోజున నీటిమట్టం 893.20 అడుగులు (272.31 మీటర్లు), నిల్వ 7.211 టీఎంసీగా ఉంది.డ్యాం పూర్తి స్థాయి మట్టం (ఎఫ్ఆర్ఎల్) 920 అడుగులు (280.48 మీటర్లు), సామర్థ్యం 24.034 టీఎంసీ. వర్షపాతం 2 మిలియన్ మీటర్లు నమోదైంది. ప్రస్తుతం నదిలోకి ఇన్‌ఫ్లో లేకపోగా, అవుట్‌ఫ్లో 242 క్యూసెక్కులుగా కొనసాగుతోంది. ఇందులో మిషన్ భగీరథకు 143 క్యూసెక్కులు, ఈవీపీ నష్టాలకు 99 క్యూసెక్కులు విడుదలయ్యాయి. స్పిల్‌వే, కేసీ కాలువలకు నీరు విడుదల కాలేదు.జూన్ 1 నుంచి ఇప్పటివరకు మొత్తం 6.088 టీఎంసీల ఇన్‌ఫ్లో, 1.443 టీఎంసీల అవుట్‌ఫ్లో నమోదైనట్లు అధికారులు తెలిపారు.

# టిడిపి ఇంటింటి ప్రచారం నిర్వహణ



**నందికొట్కూరు, ఆగస్టు 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) :** నందికొట్కూరు పట్టణంలోని 20, 21వ వార్డుల్లో తెలుగుదేశం పార్టీ ఇంటింటి ప్రచారం నిర్వహించారు.రెండేళ్ల కూటమి ప్రభుత్వ పాలనలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ టిడిపి పరిశీలకుడు వెంకట శివుడు యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను గుర్తుచేస్తూ మునుముందు కూడా టిడిపి ప్రభుత్వాన్ని ఆదరించాలని ప్రజలను కోరారు.కార్యక్రమంలో పట్టణ టిడిపి నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు శక్తి యాప్ అవగాహన సదస్సు నిర్వహణ



**నందికొట్కూరు, ఆగస్టు 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) :** నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ ఆదేశాల మేరకు, ఆత్మకూరు డీఎస్పీ రామాంజి నాయక్ సూచనలతో శక్తి టీం సిబ్బంది పగిద్యాల రోడ్‌లోని బీసీ వెల్ఫేర్ హాస్టల్‌లో విద్యార్థులకు శక్తి యాప్‌పై అవగాహన కల్పించారు.ఏఎస్ఐ ఎస్. ఖాదర్ బాషా, పీసీ రసూల్ విద్యార్థులకు శక్తి యాప్, వాట్సాప్ నంబర్ 7993485111 అత్యవసర నంబర్లు 112, 100 వినియోగం గురించి వివరించారు. మహిళలపై అసభ్య ప్రవర్తన జరిగితే ఫోక్సో చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటారని, అనుమానాస్పద వ్యక్తులు కనపడినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. సైబర్ నేరాలు జరిగినప్పుడు 1930 నంబర్‌కు ఫిర్యాదు చేయాలని, డ్రగ్స్ దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో శక్తి టీం సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీశైలం దేవస్థానంలో ఘనంగా నాగుల చవితి పూజలు



**శ్రీశైలం, ఆగస్టు 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) :** శ్రావణ శుద్ధ చవితి సందర్భంగా శ్రీశైలం దేవస్థానంలో నాగుల చవితి వేడుకలు ఘనంగా జరిగాయి. వేకువజాము నుంచే భక్తులు ఆలయ ప్రాంగణంలోని నాగులకట్ట వద్దకు చేరుకొని నాగదేవతలకు పూజలు చేశారు.భక్తులు పత్తితో చేసిన వస్త్రం, యజ్ఞోపవీతం, పుష్పాలతో నాగమూర్తులను అలంకరించి పాలతో అభిషేకం చేశారు. అనంతరం నువ్వులపిండి, చలిమిడి, వడపప్పులను నైవేద్యంగా సమర్పించారు.మన సంస్కృతిలో నాగసంప్రదాయానికి విశిష్ట స్థానం ఉందని, శ్రీశైలంలో కూడా పలుచోట్ల నాగవిగ్రహాలు దర్శనమిస్తాయని ఆలయ అధికారులు తెలిపారు. ముఖ్యంగా ఆలయ ప్రాకారంపై ఆదిశేషుడు, నాగబంధ శిల్పాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి.

# నేడు మర్రిగూడలో ప్రజావాణి కార్యక్రమం




**మర్రిగూడ, ఆగస్టు 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మర్రిగూడ మండల పరిషత్ కార్యాలయంలో నేడు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజావాణి కార్యక్రమం జరుగుతుందని ఎంపీడీవో మున్నయ్య తెలిపారు.కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదేశాల మేరకు నిర్వహించే ఈ కార్యక్రమంలో మండల ప్రజలు తమ సమస్యలను అధికారులకు నేరుగా తెలియజేసే అవకాశం ఉంటుంది. ప్రజలు ఈ వేదికను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

# నేడు ఎలిగేడు మండలంలో ప్రజావాణి కార్యక్రమం



**ఎలిగేడు, ఆగస్టు 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఎలిగేడు మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంను ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో భాస్కర్ రావు తెలిపారు.మండలస్థాయి అధికారులు, జూరిడిక్షన్ అధికారులు సకాలంలో హాజరై ప్రజల సమస్యలను స్వయంగా విని పరిష్కరించేందుకు ఈ కార్యక్రమం వేదికగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలను అధికారులకు తెలియజేయడానికి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఆకట్టుకున్న అక్షయ కూచిపూడి నృత్యం



**షాద్ నగర్, ఆగస్టు 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** హైదరాబాద్ పబ్లిక్ గార్డెన్‌లో తెలంగాణ కళా జాగృతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన 80వ స్వాతంత్ర్య వేడుకల్లో చిన్నారుల నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి.నాట్య నివేదాలయం గురువు భార్గవి శిష్యురాలు అక్షయ ప్రదర్శించిన "వందనీయ జనని ఓ భారతి" కూచిపూడి నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచి, కమనీయమైన ఆహా భావాలతో ప్రేక్షకులను ఎంతగానో ఆకటుకుంది.నందిత, తేజశ్రీ, యుక్త, ప్రణవి, కల్పన, స్నేహ, సాయి సుదీక్ష, తను, ఆద్వితీ, చార్వి తదితర చిన్నారులు తమ నృత్యాలతో పలువురి ప్రశంసలు పొందారు.ఈ సందర్భంగా గురువు భార్గవి ఆధ్వర్యంలో చిన్నారులను మేమెంటోలు, ప్రశంసాపత్రాలతో సత్కరించి అభినందించారు.

# నరేందర్‌రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన రాఘవేందర్‌రెడ్డి

**– భారతమ్మ మృతికి ప్రగాఢ సంతాపం.. కుటుంబ సభ్యులకు ధైర్యం**



**ఆమనగల్లు, ఆగస్టు 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఆమనగల్లు మండలం ఆకుతోటపల్లి గ్రామ సర్పంచ్ న్యాలపట్ల నరేందర్‌రెడ్డి మాతృమూర్తి కీ.శే. భారతమ్మ ఇటీవల మృతి చెందడంతో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, టాస్క్-సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ఆదివారం ఆకుతోటపల్లి గ్రామానికి వెళ్లి నరేందర్‌రెడ్డిని, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా భారతమ్మ మృతికి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేసిన రాఘవేందర్‌రెడ్డి, మాతృమూర్తిని కోల్పోవడం కుటుంబానికి తీరని లోటని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని సూచిస్తూ, భారతమ్మ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. నరేందర్‌రెడ్డి కుటుంబ సభ్యులతో కొద్దిసేపు మాట్లాడి వారి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మృతురాలి సేవలను స్మరించుకుంటూ కుటుంబానికి భవిష్యత్తులో తనవంతు సహకారం అందిస్తానని రాఘవేందర్‌రెడ్డి భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీను, వార్డు సభ్యుడు కృష్ణయ్యతో పాటు మల్లేష్, ఎం.మల్లేష్, అశోక్, శివ, రాజశేఖర్, సురేందర్, సంతోష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో అండగా పాపిశెట్టి రాము

**– కలకొండలో మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం.. పరామర్శించి భరోసా**



**ఆమనగల్లు, ఆగస్టు 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మాడుగుల మండలం కలకొండ గ్రామానికి చెందిన డొంకి పోచమ్మ ఇటీవల మృతి చెందడంతో ఆమె కుటుంబాన్ని ఆర్యవైశ్య రాష్ట్ర నాయకులు, ఆమనగల్లు మున్సిపల్ 5వ వార్డు కౌన్సిలర్ పాపిశెట్టి రాము ఆదివారం పరామర్శించారు. మృతురాలి కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబ పరిస్థితిని అడిగి తెలుసుకున్న రాము, దుఃఖ సమయంలో వారికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. అనంతరం తనవంతుగా ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆపదలో ఉన్న కుటుంబాలకు సహాయం అందించడం తన బాధ్యతగా భావిస్తున్నానని రాము పేర్కొన్నారు. కార్యక్రమంలో రామన్న మిత్ర మండలి సభ్యులు శ్రీనునాయక్, బి.లక్ష్మీపతి, గ్రామ పెద్దలు నవీన్, ఆంజనేయులు, నరేష్, ఈదయ, రాము లు, చంద్రయ్య, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విధులు ముగించుకుని ఇంటికి చేరిన ఉద్యోగి మృతి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని బంధువుల వినతి



**ఎలిగేడు, ఆగస్టు 16(నీలగిరి ఎక్స్ ప్రెస్):** విధులు ముగించుకుని ఇంటికి చేరిన కొద్దిసేపటికే ఛాతిలో నొప్పి రావడంతో విద్యుత్ ఉద్యోగి మృతి చెందిన విషాద ఘటన ఎలిగేడు మండలం ధూళికట్ట గ్రామంలో చోటుచేసుకుంది. ధూళికట్టకు చెందిన ఇరుగురాల రాజయ్య (46) పెద్దపల్లి జిల్లా మారేడుగొండలో ఏఎల్ఎంగా విధులు నిర్వహిస్తున్నారు. గత ఆరేళ్లుగా విద్యుత్ శాఖలో సేవలందిస్తున్న ఆయన ఇటీవల ట్రాన్స్‌ఫార్మర్ పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు కాలికి గాయమైంది. దీంతో కొంతకాలం నడవలేని పరిస్థితి ఏర్పడింది. ఆస్పత్రిలో చికిత్స పొందిన అనంతరం కాలిలోని నరంలో రక్తం గడ్డకట్టిందని, గుండెకు రక్తప్రసరణ సక్రమంగా జరగడం లేదని వైద్యులు నిర్ధారించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మందులు వాడుతూ కొద్దిరోజులు విశ్రాంతి తీసుకున్న రాజయ్య తిరిగి విధులకు హాజరవుతున్నారు. ఈ క్రమంలో శనివారం సాయంత్రం విధులు ముగించుకుని ధూళికట్టలోని ఇంటికి చేరుకున్నారు. స్నానం చేసి భోజనం చేసిన అనంతరం ఛాతిలో నొప్పిగా ఉందని కుటుంబ సభ్యులకు చెప్పడంతో వారు వెంటనే 108కు సమాచారం అందించారు. అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే రాజయ్య మృతి చెందారు.రాజయ్యకు భార్యతో పాటు బీటెక్ మొదటి, రెండో సంవత్సరం చదువుతున్న ఇద్దరు కుమారులు ఉన్నారు. కుటుంబానికి పెద్దదిక్కుగా ఉన్న రాజయ్య ఆకస్మిక మృతితో కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరు మున్నీరుగా విలపించారు. కుటుంబ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ప్రత్యేకంగా స్పందించి బాధిత కుటుంబానికి అండగా నిలవాలని బంధువులు, కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

# తల్లి జ్ఞాపకార్థంగా రక్తదానం చేసిన యోగి



**కరీంనగర్ రూరల్, ఆగస్టు 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ధైర్యం, మానవత్వం కలిసిన సందర్భం కరీంనగర్‌లో చోటుచేసుకుంది. ఎలబోతారం గ్రామానికి చెందిన తప్పట్ల యోగి తన తల్లి జ్ఞాపకార్థంగా మొదటిసారి రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచాడు.పెద్దపల్లి జిల్లాకు చెందిన ఓ కుటుంబం ప్రమాదంలో తీవ్రంగా గాయపడగా, అత్యవసరంగా రక్తం అవసరమైంది. ఈ విషయం తెలుసుకున్న గాలిపెల్లి కుమార్ వెంటనే స్పందించి, వార్డ్ మెంబర్ ఎల్కటూరి మహేష్ బాబు ద్వారా యోగిని ప్రోత్సహించి రక్తదానం చేయించారు.యోగి మాట్లాడుతూ, "మాతృమూర్తి మీరు నాతో లేకున్నా, మీ స్ఫూర్తి ఎల్లప్పుడూ తోడుంది" అని భావోద్వేగంగా పేర్కొన్నాడు. కుమార్ యువతకు పిలుపునిస్తూ, "ప్రతి ఇంటి నుండి ఒక రక్తదాత ఉండాలి. 18 ఏళ్ల నుండి 65 ఏళ్ల వరకు ప్రతి ఒక్కరూ మూడు నెలలకు ఒకసారి తప్పక రక్తదానం చేయాలి. రక్తదానం మహాప్రాణదానం" అని అన్నారు.

# భక్తులతో కిటకిటలాడిన దుర్గాభవానీ ఆలయం



**కరీంనగర్ రూరల్, ఆగస్టు 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) :** శ్రావణ ఆదివారం సందర్భంగా నగునూర్‌లోని శ్రీ దుర్గాభవానీ ఆలయం భక్తులతో కిటకిటలాడింది. అమ్మవారు విశేష అలంకరణలో దర్శనమిచ్చారు.ఆలయ ప్రధానార్చకులు పవనకృష్ణ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు చీరే, సారే సమర్పించి ఓడిబియ్యం పోశారు. సుల్తానబాద్ ఆర్యవైశ్య సంఘం సభ్యులు కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకున్నారు.విశ్వహిందు పరిషత్, భజరంగదళ్ సభ్యులు బైక్ ర్యాలీతో వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ ఫౌండర్ చైర్మన్ వంగల లక్ష్మన్, కమిటీ బాధ్యులు నీరుమల్ల తిరుపతి, శివరాం, హర్చింద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా గంగమ్మ తల్లి బోనాలు



**కరీంనగర్, ఆగస్టు 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) :** కరీంనగర్ జిల్లా కేంద్రంలోని బోయవాడలో గంగమ్మ తల్లి బోనాల వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంగుల కమలాకర్ ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బోనం ఎత్తుకొని ఊరేగింపులో పాల్గొన్నారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. వేడుకల్లో బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్, మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, కార్పొరేటర్ తాటి ప్రభావతి, మాజీ కార్పొరేటర్ సోహన్ సింగ్, ఆలయ కమిటీ అధ్యక్షుడు గడప మల్లేశం, స్థానిక నాయకులు కర్ర సూర్యశేఖర్, కన్న కృష్ణ, నేతి రవి వర్మ, గంగాధర చందు, స్వామి, నవీన్,
ఆలయ కమిటీ ప్రతినిధులు, పెద్ద సం ఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# కరాటే క్రీడాకారులను అభినందించిన మేయర్



**కరీంనగర్, ఆగస్టు 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) :** ఇటీవల కలకత్తాలో జరిగిన కాయ్ నేషనల్ కరాటే ఛాంపియన్షిప్ పోటీల్లో పతకాలు సాధించిన తెలంగాణ కరాటే క్రీడాకారులను కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్ తన చాంబర్లో ప్రత్యేకంగా అభినందించారు. ఈ పోటీల్లో ఇ. రుద్రతేజ్, జి. శాన్వి, జి. ధ్రువ నాయక్ గోల్డ్ మెడల్స్, బి. వివాన్ష్, ఎస్. సుప్రతిక్ సిల్వర్ మెడల్స్, ఎండీ. అర్హాన్ అలీ, నకుల్, ఆర్. అన్విత్, అల్ఫియా తబస్సుమ్, ఇ. రిషి బ్రాంజ్ మెడల్స్ సాధించారు.కాయ్ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ సురభి వేణుగోపాల్, కోచులు ఇంద్ర సురభి, సంజీవ్, అన్వేష్ సురభి, వినేష్, ముత్తయ్యలను కూడా మేయర్ అభినందించారు.మేయర్ మాట్లాడుతూ, "ఇలాంటి పోటీల్లో మరిన్ని విజయాలు సాధించి తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణంగా నిలవాలి" అని ఆకాంక్షించారు.

# ఘనంగా గుజ్జుల రామకృష్ణారెడ్డి జన్మదిన వేడుకలు



**సుల్తానాబాద్, ఆగస్టు 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) :** పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని సుల్తానాబాద్ మున్సిపాలిటీ బీజేపీ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణ అధ్యక్షుడు కూకట్ల నాగరాజు అధ్యక్షతన మహాశివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు కొమ్ము తిరుపతి యాదవ్, మాజీ పట్టణ అధ్యక్షుడు ఎల్లంకి రాజన్న, ఉపాధ్యక్షులు భూసారపు సంపత్, గజబింకర్ పవన్, ఎనగందుల సతీష్, జిల్లా బీజేవైఎం కార్యదర్శి బుర్ర సతీష్ గౌడ్, దళిత మోర్చా అధ్యక్షుడు ఏనుగుల శ్రీనివాస్, మహిళా మోర్చా అధ్యక్షురాలు మాటూరి లత, పట్టణ కార్యదర్శి ఆగండ్ల శంకర్, పోచంపల్లి ఈశ్వర్, దేశెట్టి సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జపాన్ విద్యా పర్యటనకు మాస్కాపూర్ ప్రధానోపాధ్యాయుడు జాడి శ్రీనివాస్ ఎంపిక



**ఖానాపూర్, ఆగస్టు 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) :** తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల విద్యా పర్యటన మరియు విద్యా మార్పిడి కార్యక్రమం జపాన్కు నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలం పీఎం శ్రీ ఉన్నత పాఠశాల మాస్కాపూర్ ప్రధానోపాధ్యాయుడు జాడి శ్రీనివాస్ ఎంపికయ్యారు. 2018 నుంచి పాఠశాలలో విద్యార్థుల విద్యా ప్రగతికి ప్రత్యేక శ్రద్ధ చూపుతూ ఎన్ఎంఎస్ మార్గదర్శకత్వం, పదవ తరగతి ప్రత్యేక తరగతులు, ప్రవేశాల పెంపు వంటి కార్యక్రమాల్లో విశేష కృషి చేశారు. ఆయన మార్గదర్శకత్వంలో ఇప్పటివరకు 145 మంది విద్యార్థులు స్కాలర్‌షిప్‌లు పొందగా, 60 మంది ఐఐఐటి బాసరలో సీట్లు సాధించారు. ముఖ్యంగా 2026లో ఎన్ఎంఎస్‌లో 26 మంది ఎంపికై రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానాన్ని సాధించారు.జాడి శ్రీనివాస్ కృషి ఫలితంగా పాఠశాల విద్యార్థుల సంఖ్య 870కి పెరిగి, 2026 మేలో రాష్ట్ర ఉత్తమ పాఠశాల అవార్డును గెలుచుకుంది. జపాన్ పర్యటన ద్వారా అక్కడి విద్యా విధానాలు, బోధనా పద్ధతులు, పాఠశాల నిర్వహణలోని ఉత్తమ పద్ధతులను అధ్యయనం చేసి తెలంగాణ పాఠశాలల్లో అమలు చేయాలని ఆయన ఆకాం క్షించారు.ఈ ఎంపికపై ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

# నీరుకుళ్ల వాగులో ఈతకు వెళ్లి వ్యక్తి మృతి



**సుల్తానాబాద్, ఆగస్టు 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) :** పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం నీరుకుళ్ల గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. పిక్నిక్‌కు వచ్చిన జహంగీర్ వాగులో ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు గల్లంతయ్యాడు. సమాచారం అందుకున్న గ్రామ సర్పంచ్ కాంపల్లి సతీష్‌గౌడ్ స్థానిక ఈతగాళ్ల సహాయంతో గాలింపు చర్యలు చేపట్టారు. కొంతసేపటి తర్వాత జహంగీర్ మృతదేహాన్ని వెలికితీశారు. అనంతరం మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ నాయకులు



ఎలిగేడు, ఆగస్టు 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆదివారం ఆయన నివాసంలో ఎలిగేడు మండల బీజేపీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఆయన నాయకత్వంలో పెద్దపల్లి అభివృద్ధి చెందిందని, ముఖ్యంగా ఎలిగేడు మండల కేంద్రం ఏర్పాటుకు ఆయన కృషి చేశారని గుర్తుచేశారు.కార్యక్రమంలో కొత్తిరెడ్డి వేణు గోపాల్ రెడ్డి, చౌదరి తిరుపతి యాదవ్, గుజ్జుల మల్లారెడ్డి, మల్లారపు అంజయ్య, రాయపాక మనోహర్, ఆసంపల్లి రవి, ఎడ్ల సతీష్, పొన్నాల సుమన్, కోట కనకయ్య, రాకేష్, విశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమీలమ్మ దశదినకర్మలో కాంగ్రెస్ నాయకుల నివాళి



కల్వకుర్తి, ఆగస్టు 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): కల్వకుర్తి మున్సిపల్ కౌన్సిలర్ పసుల లలిత తల్లి వీరెడ్డి ప్రమీలమ్మ దశదినకర్మ కార్యక్రమం ఆదివారం ఊరుకొండ మండలం నర్సంపల్లి గ్రామంలో జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్, వైస్ చైర్మన్ శానవాజ్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు యెన్నం భూపతి రెడ్డి, జిల్లా ప్రతినిధి చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, లింగారెడ్డి, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.కౌన్సిలర్లు చిత్తరి శ్రీనివాసులు, లలిత శ్రీకాంత్ రెడ్డి, అష్మిత చంద్రకాంత్ రెడ్డి, నర్సంపల్లి సర్పంచ్ శైలజ శ్రీశైలం, నాయకులు కృష్ణ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, పడకంటి వెంకటేష్ తదితరులు కూడా హాజరయ్యారు.

## జిల్లెల్లలో ప్రాథమిక చికిత్స కేంద్రం ప్రారంభం



కల్వకుర్తి, ఆగస్టు 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): కల్వకుర్తి మండల పరిధిలోని జిల్లెల్ల గ్రామంలో పంద్రాగస్టు సందర్భంగా సర్పంచ్ కొమ్మగొని రాజేశ్వరి రవి గౌడ్ ఆదివారం ప్రాథమిక చికిత్స కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామ ఉపసర్పంచ్ ఎముక రవి, పంచాయతీ కార్యదర్శి తిరుపతి గౌడ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువజన సంఘాల యువకులు, మహిళలు, ప్రజలు పాల్గొన్నారు .గ్రామ ప్రజలకు తక్షణ వైద్య సహాయం అందించేందుకు ఈ కేంద్రం ఉపయోగపడుతుందని నిర్వాహకులు తెలిపారు.

## వాసవి క్లబ్ సేవలకు ప్రపంచ గుర్తింపు




కల్వకుర్తి, ఆగస్టు 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): సామాజిక సేవా కార్యక్రమాలను ప్రపంచవ్యాప్తంగా విస్తరించి, వాసవి క్లబ్కు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించిందని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆఫీసర్ కల్వ హరికృష్ణ తెలిపారు.కల్వకుర్తి పట్టణంలోని వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో వాసవి వనిత క్లబ్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా గుబ్బ ప్రభాకర్ నీలవేణి ఎన్నిక కాగా, గత అధ్యక్షురాలు బాదం హరీష్ సాయి లక్ష్మి ఆధ్వర్యంలో ఎన్నికలు జరిగాయి.ఈ సందర్భంగా కల్వ హరికృష్ణ నూతన అధ్యక్షురాలిని శాలువాతో సన్మానించి, "వాసవి వనిత క్లబ్ సేవా తత్పర దృక్పథంతో సమాజంలో విశేష గుర్తింపు పొందింది. కొత్త కమిటీ సేవలను మరింత విస్తరించాలని ఆకాంక్షిస్తున్నాను" అన్నారు.కార్యక్రమంలో జిల్లా కోశాధికారి చిదిరే శ్రీనివాస్, జోన్ చైర్మన్ బాదం రాఘవేందర్, గుగ్గిళ్ళ శంకర్, కల్మిచర్ల గోపాల్, ఇరువెంటి రమేష్, గోవిందు సంతోష్, మాచిపెద్ది రవికుమార్, జూలూరి సత్యం, వాసవి వనిత సభ్యులు, ఆర్యవైశ్య సంఘ నాయకులు పాల్గొన్నారు.

## సికింద్రాబాద్‌లో తెలంగాణ టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

సికింద్రాబాద్, ఆగస్టు 15 : 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని సికింద్రాబాద్ నియోజకవర్గంలోని వివిధ డివిజన్లలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు ఘనంగా నిర్వహిం చారు. చిలకలగూడ గాంధీ విగ్రహం వద్ద టీడీపీ సీనియర్ నాయకుడు చిరంజీవిరాజు ఆధ్వర్యంలో, సీతాఫలమండి డివిజన్‌లో జి.వి. కృష్ణ ఆధ్వర్యంలో నామాలగుండు చౌరస్తాలో, బౌద్ధనగర్ డివిజన్‌లో గరిగె ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో వారాసిగూడ చౌరస్తాలో, అడ్డగు ట్టలో డివిజన్ ప్రధాన కార్యదర్శి చందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు.

ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా సికింద్రాబాద్ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి వల్లారపు శ్రీనివాస్ హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. దేశ స్వాతంత్ర్యం కోసం త్యాగాలు చేసిన మహనీయులను ఈ సందర్భంగా నాయకులు స్మరించుకున్నారు.కార్యక్రమాల్లో టీడీపీ సీనియర్ నాయకులు జగదీష్ గౌడ్, రామారావు, విక్రమ్, ఆలెక్స్, పరిటాల విజయ్ కుమార్, నాయుడు, శేషిరెఖ, మురళి, పిట్ల శంకర్ ముదిరాజ్, వెంకటస్వామి, శ్రీను యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మేడారం లో సమ్మక్క సారలమ్మ గద్దెలను దర్శించుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్ ఆగస్టు 16. :

కార్యక్రమం లో పాల్గొన్న పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్,మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,సీతక్క,అడ్లూరి లక్ష్మణ్,ఎంపీ లు వేం నరేందర్ రెడ్డి బిచ్కుంద నుంచి మేడారం చేరుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి,ఎంపీ వేం నరేందర్ రెడ్డి, కడియం కావ్య,బలరాం నాయక్,విప్ రామచంద్ర నాయక్,ఎంఎల్ ఏ లు కడియం శ్రీహరి,గండ్ర సత్యనారాయణ రావు, నాయని రాజేందర్ రెడ్డి,కోరం కనకయ్య,పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావు,జారే ఆదినారాయణ,మురళి నాయక్.

## బిచ్కుంద నుంచి మేడారం చేరుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి,ఎంపీ వేం నరేందర్ రెడ్డి

హైదరాబాద్ ఆగస్టు 16 :స్వాగతం పలికిన మంత్రులు సీతక్క,అడ్లూరి లక్ష్మణ్, ఎంపీ లు బలరాం నాయక్,కడియం కావ్య,విప్ రామచంద్ర నాయక్ ,ఎంఎల్ ఏ లు కడియం శ్రీహరి,గండ్ర సత్యనారాయణ రావు, నాయని రాజేందర్ రెడ్డి,కోరం కనకయ్య,పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావు,జారే ఆదినారాయణ,మురళి నాయక్

# స్మార్ట్ రేషన్ కార్డులు: పారదర్శక, డిజిటల్ ప్రజా పంపిణీ వ్యవస్థ వైపు మరో ముందడుగు

**– మంత్రి మొహమ్మద్ అజారుద్దీన్**

హైదరాబాద్ ఆగస్టు 16:

తెలంగాణ ప్రభుత్వం అర్హులైన ప్రతి కుటుంబానికి ఆహార భద్రతను కల్పించడంతో పాటు, సంక్షేమ ప్రయోజనాలను పారదర్శకంగా, సమర్థవంతంగా, సకాలంలో అందించేందుకు కట్టుబడి ఉందని గౌరవనీయులైన మైనారిటీస్ వెల్ఫేర్ & పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ మంత్రి మొహమ్మద్ అజారుద్దీన్ తెలిపారు.హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ కొముం ‌ం భీమ్ ఆదివాసీ భవన్‌లో ఈరోజు నిర్వహించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొని ప్రసంగించారు.

ఈ సందర్భంగా మంత్రి మొహమ్మద్ అజారుద్దీన్ మాట్లాడుతూ, స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రజా పంపిణీ వ్యవస్థను ఆధునీకరించడంలో, లబ్ధిదారులకు ప్రభుత్వ సేవలను మరింత సులభతరం చేయడంలో ఒక ముఖ్యమైన ముందడుగు అని అన్నారు.కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా లబ్ధిదారులు తమ రేషన్ కార్డు వివరాలను సులభంగా వెంట తీసుకెళ్లి, అవసరమైన సమయంలో వినియోగించుకోవచ్చని తెలిపారు. పాత రేషన్ పుస్తకాలతో ఎదురయ్యే ఇబ్బందులను డిజిటలైజేషన్ ద్వారా తగ్గించవచ్చని పేర్కొన్నారు.ప్రజా సంక్షేమం పట్ల దూరదృష్టి, నిబద్ధతతో పనిచేస్తున్న గౌరవనీయ ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారికి మంత్రి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి విద్యారంగానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ, సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత సమర్థవంతంగా అందించేందుకు అనేక చర్యలు తీసుకుంటున్నారని అన్నారు."కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు చిత్తశుద్ధితో పని చేస్తోంది. అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ ప్రయోజనాలు నేరుగా, పారదర్శకంగా, ఎలాంటి అనవసర ఇబ్బందులు లేకుండా చేరాలి," అని మంత్రి మొహమ్మద్ అజారుద్దీన్ అన్నారు.

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సన్నబియ్యం పంపిణీ తదితర సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందని మంత్రి తెలిపారు. ఇప్పటికే పలు పథకాలు అమలులో ఉండగా, మిగిలిన హామీలను కూడా దశలవారీగా అమలు చేసేందుకు ప్రభుత్వం ముందుకు సాగుతోందని చెప్పారు.

ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేయడం, రేషన్ కార్డుల పరిధిని విస్తరించడం, నాణ్యమైన సన్నబియ్యం అందించేందుకు చర్యలు తీసుకుంటున్న పౌర సరఫరాల శాఖ మంత్రి శ్రీ ఎన్.






ఉత్తమ్ కుమార్ రెడ్డి కృషిని మంత్రి అభినందించారు.

తన చిన్ననాటి అనుభవాలను గుర్తుచేసుకున్న మంత్రి, గతంలో రేషన్ సరుకులు పొందడంలో, పాత రేషన్ పుస్తకాలను నిర్వహించడంలో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొనేవారని తెలిపారు."ఈరోజు సాంకేతికతతో పరిస్థితి మారింది. లబ్ధిదారులు జేబులో లేదా పర్సులో సులభంగా పెట్టుకునే స్మార్ట్ కార్డును పొందుతున్నారు. ఈ ప్రక్రియ మరింత సులభంగా, పారదర్శకంగా మారుతోంది," అని మంత్రి అన్నారు.

అర్హులైన కుటుంబాలకు ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి ఇతర సంక్షేమ ప్రయోజనాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి తెలిపారు.

అదేవిధంగా, లబ్ధిదారులకు సాధ్యమైనంత వరకు వారు నివసిస్తున్న ప్రాంతాలకు సమీపంలోనే గృహ వసతి కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చెప్పారు. గతంలో కొంతమంది లబ్ధిదారులకు వారి నివాస ప్రాంతాలకు దూరంగా ఇళ్లు కేటాయించడం వల్ల ఉపాధి అవకాశాలు, కుటుంబ సంబంధాలపై ప్రభావం పడేదని మంత్రి పేర్కొన్నారు. "కొత్త విధానంలో అర్హులైన లబ్ధిదారులు నివసించే ప్రాంతాల్లోనే అందుబాటులో ఉన్న స్థలాలను గుర్తించి, వారికి స్థానికంగానే గృహాలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఇందుకోసం క్షేత్రస్థాయిలో సర్వేలు కూడా నిర్వహిస్తున్నాము," అని మంత్రి తెలిపారు.సంక్షేమ కార్యక్రమాల అమలులో కృషి చేస్తున్న జిల్లా కలెక్టర్, ప్రభుత్వ అధికారులు, పౌర సరఫరాల శాఖ అధికారులు మరియు క్షేత్రస్థాయి సిబ్బందిని మంత్రి అభినందించారు.తల్లిదండ్రులు తమ పిల్లల విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రభుత్వ పాఠశాలలు రెసిడెన్షియల్ విద్యా సంస్థలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సూచించారు.

"మన పిల్లల భవిష్యత్తుకు విద్యే అత్యంత ముఖ్యమైన పెట్టుబడి. ప్రతి తల్లిదండ్రి తమ పిల్లలకు నాణ్యమైన విద్య అందేలా చూసుకోవాలి. ప్రభుత్వం అందిస్తున్న విద్యా అవకాశాలను పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నాను," అని మంత్రి అన్నారు.మైనారిటీలు ఇతర వర్గాలకు సంబంధించిన నిజమైన సమస్యలు ప్రభుత్వం దృష్టికి వచ్చినప్పుడు, ప్రభుత్వం సానుకూలంగా స్పందించి తగిన చర్యలు తీసుకుంటుందని మంత్రి హామీ ఇచ్చారు."ప్రతి అర్హుడైన పౌరుడికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చూడటమే మా ప్రధాన ప్రాధాన్యత. ప్రజల సమస్యలను వింటూ, వాటిని అర్థం చేసుకుని, పరిష్కారాల కోసం నిరంతరం కృషి చేస్తాము," అని మంత్రి మొహమ్మద్ అజారుద్దీన్ అన్నారు.లబ్ధిదారులు స్మార్ట్ రేషన్ కార్డులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కోరారు. కార్యక్రమానికి హాజరైన అధికారులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు మరియు మీడియా ప్రతినిధులకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ కోదండరాం, ఎమ్మెల్సీ మీర్జా రహ్మత్ బేగ్, ఏఐఎంఐఎం ఎమ్మెల్యేలు మీర్ జుల్ఫికార్ అలీ, కౌసర్ మొహియుద్దీన్, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, శ్రీనగర్ కాలనీ ఎమ్మెల్యే గణేష్ పాల్గొన్నారు.

సీనియర్ అధికారుల్లో హైదరాబాద్ జిల్లా కలెక్టర్ ప్రియాంక అల, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) జితేందర్ రెడ్డి, సికింద్రాబాద్ ఆర్డీఓ సాయిరాం, చీఫ్ రేషనింగ్ ఆఫీసర్ రాజి రెడ్డి, జిల్లా సివిల్ సప్లైస్ అధికారి శ్రీనివాస్, అలాగే పౌర సరఫరాల శాఖ అధికారులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## పటాన్‌చెరు అయ్యప్ప ఆలయంలో ఘనంగా సామూహిక సత్యనారాయణ వ్రతం

**– భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు.. పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులు**

**– తీర్థప్రసాదం, అన్నప్రసాద వితరణ.. హాజరైన ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి**





పటాన్‌చెరు: ఆగస్టు 16 :లోకకళ్యాణం, ప్రజల సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి, సమృద్ధులు కలగాలని ఆకాంక్షిస్తూ పటాన్‌చెరు అయ్యప్ప దేవాలయంలో ఆదివారం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రత కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది. పెద్ద సంఖ్యలో భక్తులు కుటుంబ సమేతంగా హాజరై సత్యనారాయణ స్వామివారి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ సపనదేవ్, వి. ప్రకాశ్‌రావు తదితరులు హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అయ్యప్ప దేవాలయ కమిటీ గౌరవాధ్యక్షులు కే. సంజీవరెడ్డి, అధ్యక్షులు డాక్టర్ నర్ర బిక్షపతి పటేల్ ఆధ్వర్యంలో వ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు.వేదపండితుల ఆధ్వర్యంలో సత్యనారాయణ స్వామివారికి ప్రత్యేక పూజలు, వ్రత కథా పారాయణం, మంత్రోచ్చారణలతో కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భక్తులు కుటుంబ సమేతంగా వ్రతంలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. పూజా కార్యక్రమం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు.

ఈ కార్యక్రమంలో అయ్యప్ప దేవాలయ కమిటీ సభ్యులు, గురుస్వాములు, గ్రామ పెద్దలు, వివిధ కాలనీలకు చెందిన పెద్దలు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అవంచా సుధాకర్ గురుస్వామి, శ్రీధర్ గురుస్వామి, మాణిక్ ప్రభు, చందు, బ్యాటరీ శంకర్, పురుషోత్తం గురుస్వామి, నవాజ్‌రెడ్డి, బాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ శంకరప్ప తదితరులు పాల్గొన్నారు.

**– భక్తులకు అన్నప్రసాద వితరణ**

వ్రత కార్యక్రమం అనంతరం భక్తుల కోసం ప్రత్యేకంగా అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఆలయ కమిటీ సభ్యులు, గురుస్వాములు, నిర్వాహకులు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లను పర్యవేక్షించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, అయ్యప్ప స్వామివారి కృపతో ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, సుఖసంతోషాలు వెల్లివిరియాలని కోరారు. భక్తుల సహకారంతో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం విజయవంతంగా ముగిసిందని తెలిపారు. భవిష్యత్‌లోనూ అయ్యప్ప దేవాలయంలో మరిన్ని ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామని వెల్లడించారు.

# వెలుగురాళ్ల తండాలో ఉచిత వైద్య శిబిరం



**★ నిరుపేదలకు ఉచిత వైద్య పరీక్షలు, మందుల పంపిణీ.. ఆరోగ్యంపై ప్రజలకు అవగాహన కల్పించిన జర్పుల దశరథ్ నాయక్**

రంగారెడ్డి జిల్లా : శ్రీ సత్యసాయి సేవా సమితి బడంగ్‌పేట భజన మండలి ఆధ్వర్యంలో, శ్రీ సత్యసాయి సేవా సంస్థ వనస్థలిపురం సహకా రంతో కడ్తాల్ మండలం గడ్డమీద తండ గ్రామపంచాయతీ పరిధిలోని వెలుగురాళ్ల తండాలో ఉచిత మెడికల్ క్యాంప్‌ను నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేదలకు వైద్య సేవలను అందించాలనే లక్ష్యంతో నిర్వహించిన ఈ వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది.ఈ కార్యక్రమానికి కడ్తాల్ మాజీ జడ్పీటీసీ, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్థానిక సర్పంచ్ చిట్టి రమేష్ నాయక్ సమన్వయంతో గ్రామస్థులకు ప్రముఖ వైద్యులచే వైద్య పరీక్షలు నిర్వహించారు.

శిబిరంలో గ్రామస్థులకు బీపీ, షుగర్ పరీక్షలతో పాటు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులను అందజేశారు. వైద్యులు ప్రజలకు ఆరోగ్య పరిరక్షణపై పలు సూచనలు చేశారు.

**➡ కల్తీ ఆహారంపై అప్రమత్తంగా ఉండాలి**

ఈ సందర్భంగా జర్పుల దశరథ్ నాయక్ మాట్లాడుతూ.. ప్రస్తుత కాలంలో నకిలీ, కల్తీ ఆహార పదార్థాల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతిరోజూ తగినంత మంచినీరు తీసుకోవడంతో పాటు ఆకుకూరలు, కూరగాయలను శుభ్రంగా ఉడికించి తీసుకోవాలని తెలిపారు. సమతుల్య ఆహారానికి ప్రాధాన్యం ఇస్తూ పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు.

నిత్యం కొంత సమయం వ్యాయామానికి కేటాయించడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని అన్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పరిసరాల్లో మురుగునీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇళ్ల చుట్టుపక్కల పరిశుభ్రతను పాటిస్తూ దోమల వ్యాప్తిని అరికట్టాలని సూచించారు.

**➡ సేవా కార్యక్రమాలు అభినందనీయం**

నిరుపేదలు, గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో శ్రీ సత్యసాయి సేవా సమితి బడంగ్‌పేట భజన మండలి ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని నిర్వహించడం అభినందనీయమని జర్పుల దశరథ్ నాయక్ పేర్కొన్నారు. సమాజ సేవలో భాగంగా ఇటువంటి కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు.భవిష్యత్తులోనూ ప్రజా సేవా కార్యక్రమాల్లో పాల్గొని రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా తమ వంతు సహకారాన్ని అందిస్తామని జర్పుల దశరథ్ నాయక్ తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడం సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ భావించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రియా రమేష్ నాయక్, మాజీ సర్పంచ్ హరిచంద్ నాయక్, శ్వేత భూనాథ్ నాయక్, నాయకులు సరియా నాయక్, అమ్రియా నాయక్, రవి, గోపాల్, ఫుల్ సింగ్, గ్రామ పెద్దలు, శ్రీ సత్యసాయి సేవా సమితి సభ్యులు, భజన మండలి సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.ఉచిత వైద్య శిబిరం ద్వారా గ్రామస్థులకు వైద్య పరీక్షలు, కంటి పరీక్షలు, మందులు అందడంతో ప్రజలు నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రభుత్వ ఆర్థిక విధానాల్లో మా జోక్యం పరిమితం

**హైదరాబాద్ :** ఆర్థిక, సంక్షేమ విధానాలకు సంబంధించిన ప్రభుత్వ నిర్ణయాల్లో ప్రాధాన్యాలను కోర్టులు నిర్ణయించలేవని హైకోర్టు తేల్చి చెప్పింది. ఆర్థిక విధానాల్లో కోర్టుల జోక్యం పరిమితమని, ప్రభుత్వ విధానం ఏకపక్షం, వివక్షాపూరితం, రాజ్యాంగ, చట్టనిబంధనలకు విరుద్ధంగా ఉన్నట్లు రుజువైతే తప్ప జోక్యం చేసుకోవాలని స్పష్టం చేసింది. కోవిడ్? 2019 ఖరీఫ్, రబీ సీజన్‌లలో రైతుబంధు పథకం నిధులు విడుదల చేయకపోవడం ప్రభుత్వ విధాన నిర్ణయంలో భాగమేనని పేర్కొంది. బడ్జెట్ కేటాయింపులు లేని మొత్తాన్ని చెల్లించాలంటూ కోర్టు ఆదేశాలు జారీ చేయలేదని పేర్కొంది. 2019 రబీ, ఖరీఫ్ సీజన్‌లో నిలిపివేసిన రైతుబంధు సొమ్ము చెల్లించాలంటూ సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వు లను రద్దు చేస్తూ హైకోర్టు తీర్పు వెలువరించింది.ప్రభుత్వం హైకోర్టులో అప్పీలు దాఖలు : కొవిడ్ సమయంలో 2019లో ఖరీఫ్, రబీ సీజన్‌లకు రైతుబంధు చెల్లించకపోవడాన్ని సవాలు చేస్తూ ఖమ్మం జిల్లా



తల్లాడ మండలం తల్లాడ, తెలగారం గ్రామాలకు చెందిన టి.వెంకటనారాయణ మరో నలుగురు రైతులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారించిన సింగిల్ జడ్జి రైతుబంధు చెల్లించాలంటూ ఇచ్చిన ఉత్తర్వులను సవాలు చేస్తూ ప్రభుత్వం హైకోర్టులో అప్పీలు దాఖలు చేసింది. అప్పీలుపై విచారించిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్, జస్టిస్ జి.ఎం.మొహియుద్దీన్‌లతో కూడిన ధర్మాసనం ఇటీవల తీర్పు వెలువరించింది. ప్రభుత్వ ఆర్థిక ప్రాధాన్యాలపై ప్రభుత్వాలేదే నిర్ణయం : కొవిడ్ సమయంలో తక్కువ విస్తీర్ణం ఉన్న రైతులకు ప్రాధాన్యం ఇచ్చినట్లు ప్రభుత్వం సమర్పించిన వివరాల ద్వారా స్పష్టమవుతోందని ధర్మాసనం తెలిపింది. 2019 వానా కాలంలో 1.42 లక్షల మంది రైతులకు రూ.850.82 కోట్లు, యాసంగిలో 9.46 లక్షల మందికి రూ.2132.95 కోట్లు నిధులు విడుదల చేయలేదని స్పష్టం చేసింది. అయితే దీన్ని ఆధారంగా పిటిషనర్లు మాత్రమే ప్రత్యేకంగా వివక్షకు గురయ్యారని చెప్పడానికి ఎలాంటి ఆధారాలు లేవు అని ధర్మాసనం పేర్కొంది. ప్రభుత్వ నిధుల కేటాయింపులపై న్యాయ సమీక్ష పరిధిని సుప్రీంకోర్టు గతంలో స్పష్టం చేసిందని, ప్రభుత్వ ఆర్థిక ప్రాధాన్యాలు, నిధుల లభ్యతవంటి అప్రభుత్వ ఆర్థిక ప్రాధాన్యాలు, నిధుల ంశాలను ప్రభుత్వాలే నిర్ణయించాల్సి ఉంటుందని, కోర్టులు కాదని తేల్చిచెప్పిందని గుర్తు చేసింది. రైతుబంధు కింద నిధులు విడుదల చేయాలన్న సింగిల్ జడ్జి ఉత్తర్వులు రద్దుచేస్తూ ప్రభుత్వ అప్పీలును అనుమతించింది.

# మంత్రి సీతక్క ఇసుక మాఫియా.

**హైదరాబాద్ :** ఆవును చేనులో మేస్తే దూడ గట్టు మీద మేస్తదా అన్నట్టు ఓ వ్యవహారం ఉంది. మంత్రి సీతక్క ఇసుక మాఫియా నడుపుతుంటే ఆమె కొడుకు బెట్టింగ్ మాఫియా నడుపుతున్నాడని బీఆర్ఎస్ నేత వై సతీష్ రెడ్డి ఆరోపించారు.తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో సతీష్ రెడ్డి మాట్లాడుతూ.. ములుగు జిల్లా లో ఉన్న యువతను తప్పుదోవ పట్టిస్తూ అక్కడ యువతను ఆకర్షించే విధంగా క్రికెట్ మ్యాచ్‌ల పేరు మీద స్వయంగా మంత్రి సీతక్క కొడుకు సూర్య ములుగు ప్రీమియర్ లీగ్ పేరు మీద క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తుండు. ఇది యూట్యూబ్ లైవ్‌లో కూడా ఓ లింక్ వస్తుంది. మీరూ కూడా చూడండి. ఈ లైవ్‌లోనే సూర్య ఫొటో కూడా ఉంటుంది. హస్తం గుర్తు.. సూర్య ఫొటోతో ఒక క్రికెట్ మ్యాచ్ లైవ్ వస్తుంది. ఇదేదో మేం ములుగు ఇతర ప్రాంతాల్లో నుంచి యువతను ప్రోత్సహించడానికి వీళ్లేమైనా టోర్నమెంట్ పెట్టారేమో అనుకున్నం. ఇదె క్కడ జరుగుతుందంటే ఈ రోజు సీఎం రేవంత్ రెడ్డి ఎక్కడికైతే పోయి పైలాన్, కలెక్టరేట్ ఓపెనింగ్ చేస్తున్నారో.. అక్కడి 2-3 కిలో మీటర్ల దూరంలోనే ఉన్న పోలీస్



స్టేడియంలోనే జరుగుతుంది. ఆ పోలీస్ స్టేడియాన్నే లీజుకు తీసుకొని అదే స్టేడియంలో ఒక టోర్నమెంట్ పెట్టుకున్నారు. దాంట్లో 8 టీమ్‌లుంటాయి. పవిత్రమైన దేవుళ్ల మీద పేరు పెట్టుకొని వాళ్లు చేస్తున్న పనేందంటే బెట్టింగ్. ఆ టోర్నమెంట్‌ను ఓపెనింగ్ రోజు లాంచ్ చేసిందెవరంటే అక్కడున్న పోలీస్ అధికారి ములుగు ఎస్పీ.. పోలీస్ స్టేడియంలో పోలీస్ అధికారితోనే ఓపెన్ చేయించి.. ఓపెన్‌గా బెట్టింగ్‌కు పాల్పడుతున్నారని ఆరోపించారు.

# శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఫేక్ టికెట్, బుల్లెట్ల కలకలం

**రంగారెడ్డి జిల్లా:** శంషాబాద్ రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో వరుస ఘటనలు కలకలం రేపాయి. సౌదీ అరేబియాలోని జడ్డా వెళ్లాల్సిన ఓ ప్రయాణికుడి వద్ద నకిలీ టికెట్‌ను అధికారులు గుర్తించారు. అనుమానం రావడంతో తనిఖీలు నిర్వహించగా టికెట్ నకిలీదిగా తేలింది. దీంతో సదరు ప్రయాణికుడిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. మరోవైపు ఢిల్లీ వెళ్లేందుకు ఎయిర్‌పోర్టుకు వచ్చిన ఓ




ప్రయాణికుడి వద్ద బుల్లెట్లు లభించడం సంచలనంగా మారింది.తనిఖీల్లో భాగంగా సీఐఎస్ఎఫ్ అధికారులు బుల్లెట్లను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ప్రయాణికుడిని అదుపులోకి తీసుకున్నారు. ఇరువురు ప్రయాణికులను అదుపులోకి తీసుకున్న అధికారులు ఈ రెండు ఘటనలపై దర్యాప్తు చేపట్టారు. నకిలీ టికెట్ ఎక్కడి నుంచి వచ్చింది?, బుల్లెట్లు ప్రయాణికుడి వద్దకు ఎలా వచ్చాయి? అనే కోణాల్లో విచారణ కొనసాగుతోంది. ఘటనలకు సంబంధించిన పూర్తి వివరాలు అధికారుల దర్యాప్తులో వెల్లడి కానున్నాయి.

# ఓటర్ల ఇంటి బాటలో రాజకీయ పార్టీలు - ఏఎస్‌డీడీ ఓట్లపై ఆరా!

**హైదరాబాద్ :** ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (సర్?)తో రాష్ట్రవ్యాప్తంగా ఓటర్ల లెక్క తేల్చారు. భారీ సంఖ్యలో ఓట్లు గల్లంతు కానుండటంతో రాజకీయ పార్టీల్లో చర్చలు మొదలయ్యాయి. అన్‌కలెక్టబుల్ ఓటర్ల జాబితాను మరోసారి పరశీలించేందుకు నాయకులు దృష్టి సారించాయి. ఎన్నికల అధికారులు మొత్తం రూ.3.38 కోట్ల ఓటర్లలో 73.30 లక్షల మందిని ఏఎస్?డీడీ (ఆచూకీ లేనివారు, శాశ్వతంగా వలస వెళ్లినవారు, మృతి చెందిన వారు, డూప్లికేట్) విభాగాల కింద అన్?కలెక్టబుల్? చేర్చారు. ఇందులో శాశ్వతంగా వలస వెళ్లిన వారివి 45,18,981, చనిపోయిన వారివి 9,22,230, ఆచూకీ లేనివారీ ఓట్లు 11,25,546, డూప్లికెట్? ఓట్లు 6,70,203, ఇతర కారణాల ఓట్లు 1,02,294 ఉన్నట్లు వెల్లడించారు.ఈ ఓటర్లకు డిజిటలైజేషన్ కాకపోవడంతో ముసాయిదా జాబితాలో ఓట్లు ఉండవు. వీరిని తొలగించిన ఓట్ల కింద గుర్తిస్తారు. ఈ మేరకు రాష్ట్రంలో పెద్దఎత్తున



ఓట్లు ఉండడంతో ప్రధాన రాజకీయ పార్టీలు వీటిపై ప్రత్యేక దృష్టి పెడుతున్నాయి. నియోజకవర్గాల వారీగా ఏఎస్?డీడీ ఓట్ల వివరాలను రాజకీయ పార్టీలకు అందించడానికి ఎన్నికల సంఘం అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ లిస్ట్ ప్రకారం ఆ ఓటర్ల ఇంటి బాట పట్టడానికి ప్రధాన పార్టీలు సిద్ధమవుతున్నాయి.అకారణంగా పెట్టారంటూ : ప్రస్తుతం ఓ ప్రధాన రాజకీయ పార్టీ నియోజకవర్గాల వారీగా ఏఎస్?డీడీ జాబితా తీసుకుని ప్రతి ఓటరు ఇంటికి వెళ్లి విచారణ చేపడుతోంది. మరి నిజంగానే ఆ ఓటరు ఏఎస్?డీడీ జాబితాలో ఉన్నారా? స్థానికంగా ఓటరు ఉంటే ఎందుకు జాబితాలో ఉంచారు? అనే వాటిపై క్షేత్రస్థాయిలో విచారణ చేపడుతోంది. చాలా చోట్ల ఎన్యూమరేషన్? పత్రాలను పంపిణీ చేయలేదని, వీటిని ఏఎస్?డీడీ జాబితాలో పెట్టినట్లు అనుమానాలు ఉన్నాయని, ఇంటింటికి వెళ్లి తమ పార్టీ విచారణకు సిద్ధమవుతోందని ఓ పార్టీ నేత తెలిపారు. ఇందులో పెద్దఎత్తున ఓటర్లను అకారణంగా ఏఎస్?డీడీలో పెడితే చట్ట ప్రకారం అధికారులపై కేసులు పెడతామని ఆ నేత వెల్లడించారు.ఓటు లభించేలా ప్రణాళికలు రూపొందన : ప్రధాన రాజకీయ పార్టీలు క్షేత్రస్థాయిలో పరిశీలన అనంతరం నిజంగానే స్థానికంగా ఓటర్లు ఉంటే వారికి తిరిగి ఓటు వచ్చేలా ఇప్పటి నుంచే ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఏఎస్?డీడీ జాబితాలోని ఓట్లు తిరిగి పొందే అవకాశం లేకపోవడంతో ఫారం-6 ద్వారా మళ్లీ కొత్తగా ఓటు నమోదు చేయించాలని నిర్ణయించారు. ఈనెల 17న ముసాయిదా జాబితా విడుదల చేయించేలా దృష్టి పెట్టారు. అందుకు కావాల్సిన పత్రాలు, ఎస్?ఐఆర్?-2002 వివరాలను కూడా ఇప్పుడే సేకరించి దగ్గర పెట్టుకున్నారు.కొత్త ఓటర్లకు అవకాశం : ప్రతి ఏటా జనవరిలో ప్రత్యేక రివిజన్? కార్యక్రమం అమలు చేస్తారు. 18 ఏళ్లు నిండిన వారి నుంచి దరఖాస్తుల స్వీకరణ, తప్పుల సవరణ, మృతుల గుర్తింపు, తదితరాలు చేసేవారు. సర్? నేపథ్యంలో ప్రత్యేక రివిజన్? జరగలేదు. తాజాగా కొత్త ఓటర్ల స్వీకరణకు అవకాశం ఉండడంతో పదివేల వరకు ఓటర్లు పెరగవచ్చని భావిస్తున్నారు.

# కేసీఆర్ పాలనకు మీ పిల్లలే రిపోర్టు కార్డు ఇస్తున్నారు:


**హైదరాబాద్, ఆగస్టు 16 :** బీఆర్ఎస్, మాజీ మంత్రి కేటీఆర్‌పై కేంద్రమంత్రి బండి సంజయ్ షాకింగ్ కామెంట్స్ చేశారు. బీఆర్ఎస్ పదేళ్లు తెలంగాణను పాలించిందని... కానీ ఇప్పుడు అధికారం కోల్పోయిన తర్వాత, అకస్మాత్తుగా 'భారత్‌లో మంచి కాలేజీలు లేవు' అని చెప్పడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. కేసీఆర్ హయాంలో పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు ఏం చేశారు? అని ప్రశ్నించారు. మంచి పాఠశాలలు, కాలేజీలు ఎందుకు ఏర్పాటు చేయలేకపోయారు అని నిలదీశారు.విద్యార్థు లు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఎందుకొచ్చింది: బండి సంజయ్‌ఈ మేరకు బండి సంజయ్ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. కేసీఆర్ హయాంలో ఇంటర్మీడియట్ విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఎందుకు వచ్చింది? అని ప్రశ్నల వర్షం కురిపించారు. సరిపడా ఉపాధ్యాయులను ఎందుకు నియమించలేదు? అని నిలదీశారు. యూనివర్సిటీల్లో ఖాళీ పోస్టులు ఎందుకు పేరుకుపోయేలా చేశారు? అని అడిగారు. బీఆర్ఎస్ హయాంలో ఎన్ని పేపర్ లీక్‌లు



జరిగాయి? అని ప్రశ్నించారు.మీ సొంత పిల్లలే ఇప్పుడు సమస్యలను ఎత్తిచూపుతున్నారు. .కాలేజీలకు నిధులు ఎందుకు ఇవ్వలేదు?, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను సకాలంలో ఎందుకు చెల్లించలేకపోయారు? అని బండి సంజయ్ ప్రశ్నించారు. 'అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యమాల్లో పాల్గొన్న యూనివర్సిటీ విద్యార్థులకు కనీస గౌరవం అయినా ఇచ్చారా?. బీఆర్ఎస్ పాలనకు ఇప్పుడు కేసీఆర్ కుటుంబం నుంచే రిపోర్ట్ కార్డు వస్తోంది. మొదట ఆయన మనవడు పాఠశాలలు బాగోలేవని చెబుతున్నాడు. ఇప్పుడు ఆయన మనవరాలు కాలేజీలు కూడా బాగోలేవని చెబుతోంది. పదేళ్లు అధికారంలో ఉండి, మీరు పరిష్కరించలేకపోయిన సమస్యలను మీ సొంత పిల్లలే ఇప్పుడు ఎత్తిచూపుతున్నారు. మీ రాజకీయ ప్రత్యర్థుల పిల్లలు కాలేజీల్లో ఏం చేస్తున్నారో గమనించడం, మా ఫోన్లను ట్యాప్ చేయడంపై దృష్టి పెట్టడం బదులు, మీ సొంత పిల్లలు చెబుతున్న విషయాలను మీరు వినాల్సింది. ఇక మరో అద్భుతమైన మాట: భారత్ కంటే శ్రీలంక గొప్పదట!. లంకను చూసి భారత్ కంటే గొప్పదని చెప్పేది రావణాసురుడే. రామభక్తులు ఎప్పటికీ తమ మాతృభూమి గురించి ఇంత అవమానకరంగా మాట్లాడరు' అని బండి సంజయ్ అన్నారు.నాకు ఎల్లప్పుడూ నేషనే ఫస్ట్..'భారత్‌లో అధికారాన్ని కోరుకుంటారని, ఇక్కడి ప్రజాధనంపై నియంత్రణ కావాలని కోరుకుంటారు. కానీ దేశాన్ని ప్రశంసించే విషయానికి వచ్చేసరికి, ఇతర దేశాలన్నీ గొప్పగా కనిపిస్తాయి. ఒకవైపు కాంగ్రెస్ వందేమాతరం పాడటం ఆపాలని కోరుతోంది. మన ఇంజినీర్లను 'క్రిమినల్ వేస్ట్' అంటూ అవమానిస్తోంది. మరోవైపు బీఆర్ఎస్ భారత్‌లో మంచి కాలేజీలు లేవని, ఇతర దేశాలు భారత్ కంటే మెరుగ్గా ఉన్నాయని చెబుతోంది. అలాంటి వాళ్లు నేను నా చెమటను త్రివర్ణ కండువాతో తుడుచుకున్నానని నా దేశభక్తిని ప్రశ్నిస్తున్నారు!. నా చివరి శ్వాస వరకు కాషాయ జెండాను, త్రివర్ణ పతాకాన్ని గర్వంగా ధరిస్తాను. ఈ దేశం నా చెమటను చూసింది. భారత్‌కు ఎప్పుడైనా అవసరమైతే నా రక్తాన్ని కూడా ఇస్తాను. మీరు నన్ను వెయ్యిసార్లు ప్రశ్నించినా, 'భారత్ మాతా కీ జై' అంటా. మీరు ఎప్పటికీ నన్ను అర్థం చేసుకోలేరు. మీకు దేశభక్తి ఒక చర్చ కావచ్చు. నాకు మాత్రం అది జీవితాంతం నమ్మిన సిద్ధాంతం. నాకు ఎల్లప్పుడూ నేషనే ఫస్ట్' అని బండి సంజయ్ పేర్కొన్నారు.

# రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రా? మంత్రగాడా? చంటి క్రాంతి కిరణ్ తీవ్ర ఆగ్రహం

**హైదరాబాద్, ఆగస్టు 16 :** సంగారెడ్డి సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో ప్రజా సమస్యలు, కరవు, సాగునీటి ప్రాజెక్టులపై మాట్లాడకుండా ప్రతిపక్ష నేతలపై వ్యక్తిగత విమర్శలు చేయడమేంటని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రా? మంత్రగాడా అని నిలదీశారు.కేసీఆర్‌ను పశుపతిలా ఫామ్‌హౌస్‌లో బంధించానని గతంలో రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను చంటి క్రాంతికిరణ్ గుర్తుచేశారు. ఏ క్షుద్ర విద్య నేర్చుకుని ఆయన్ను బంధించారో చెప్పాలని రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు. హరీశ్‌రావు తిరిగిన ఆలయాలనే పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు రేవంత్‌రెడ్డి తిరిగారని అన్నారు. అలా



అని రేవంత్ రెడ్డి క్షుద్రపూజలు చేసి ముఖ్యమంత్రి అయ్యారని ఎప్పుడైనా అన్నామా అని నిలదీశారు. రేవంత్‌రెడ్డి కామాఖ్య ఆలయానికి ఎందుకు వెళ్లారో అందరికీ తెలుసని వ్యాఖ్యానించారు.రాష్ట్రంలో కరువును ఎలా ఎదుర్కోవాలో ఆలోచించకుండా క్షుద్ర పూజలంటూ కల్లిబొల్లి మాటలు చెబుతున్నారని విమర్శించారు. సంగమేశ్వర-బసవేశ్వర ప్రాజెక్టుపై సంగారెడ్డిలో సీఎం ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. నిత్యం ప్రజల్లో ఉండే హరీశ్‌రావును పిచ్చి ఆరోపణలతో దెబ్బతీయాలని చూస్తున్నా అది సాధ్యం కాదన్నారు

# బీసీ కులగణనపై మాట మార్చిన మోదీ.

**హైదరాబాద్ :** బీసీ కులగణన విషయంలో ప్రధాని నరేంద్ర మోదీ మాట మార్చి బీసీలను మోసం చేస్తున్నారని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ ఆరోపించారు. బీసీ కులాల లెక్కలను శాస్త్రీయంగా చేపట్టాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్‌ను వెంటనే సవరించి బీసీ కులగణనకు స్పష్టమైన విధానం ప్రకటించాలని కో



రారు.ఏప్రిల్ 1, 2025న ఢిల్లీలో జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో తదుపరి జనగణనలో బీసీ కులగణన చేపడతామని నిర్ణయించి, ప్రధాని మోదీ స్వయంగా ప్రకటించారని శ్రీనివాస్‌గౌడ్ గుర్తు చేశారు. అయితే ప్రస్తుతం జరుగుతున్న జనగణనలో బీసీల కులాల వివరాలను సేకరించడంపై కేంద్రం చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదని విమర్శించారు.ఏప్రిల్ 2026 నుంచి మొదటి దశ జనగణనలో కుటుంబాల లెక్కింపు చేపట్టిన సమయంలో ఓబీసీ కుటుంబాలను కూడా లెక్కించాలని బీసీ సంఘాలు డిమాండ్ చేసినా కేంద్రం పట్టించుకోలేదని శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఎస్సీ, ఎస్టీ కుటుంబాలతోపాటు ఓబీసీ కుటుంబాల వివరాలను కూడా సేకరించాలని ప్రతిపక్షాలు పార్లమెంటులో డిమాండ్ చేసినప్పుడు రెండో దశలో బీసీ కులగణన చేపడతామని కేంద్రం హామీ ఇచ్చిందని తెలిపారు. అయితే ఆగస్టు 14న కేంద్రం విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్‌లో 40 ప్రశ్నలు పొందుపరిచినా.. ఎస్సీ, ఎస్టీలకు చెందిన కులం వివరాలు అడిగే విధానం ఉన్నప్పటికీ ఓబీసీలకు సంబంధించి 'మీరు ఓబీసీనా? అయితే ఏ కులం?' అనే ప్రశ్నను చేర్చలేదని ఆయన పేర్కొన్నారు.బీసీ జాబితాను ప్రకటించకుండా, ప్రతి కులానికి ప్రత్యేకమైన యూనిక్ నంబర్ కేటాయించకుండా బీసీ కులాల లెక్కలను ఏ విధంగా సేకరిస్తారో కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేయాలని శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. తెలంగాణ, బిహార్‌లో జరిగిన కులగణన విధానాలను కేంద్రం నమూనాగా తీసుకోవాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, ఇతర అగ్రకులాల జాబితాలను విడుదల చేసి.. ప్రతి కులానికి ప్రత్యేక కోడ్ కేటాయించి శాస్త్రీయ పద్ధతిలో కులగణన నిర్వహించాలని సూచించారు.

# కల్తీకి చెక్ పెట్టేలా కొత్తగా టీజీ సేఫ్ - ఫుడ్‌సేఫ్టీ, డ్రగ్స్ కంట్రోల్ శాఖల విలీనం

**హైదరాబాద్ :** తెలంగాణలో ఫుడ్ సేఫ్టీ, డ్రగ్స్ కంట్రోల్ వ్యవ స్థలో ప్రభుత్వం కీలక మార్పులు చేసింది. ఆహా ర కల్తీ, డ్రగ్స్ వ్యాపారంపై ఉక్కుపాదం మోపు తామని స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన ప్రకటన మేరకు తెలంగాణ స్టాండర్డ్స్ అథారిటీ ఫర్ ఫుడ్ అండ్ ఎసెన్షియల్ డ్రగ్స్ - టీజీ సేఫ్‌ను ఏర్పా టు చేసింది.టీజీ-సేఫ్ కమిషనర్‌గా అవినాష్ మొహంతి : ఫుడ్ సేఫ్టీ, డ్రగ్ కంట్రోల్ అడ్మిని స్ట్రేషన్‌ను విలీనం చేసి టీజీ-సేఫ్‌ను ఏర్పాటు చేసిన ప్రభుత్వం, ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం డైరెక్టర్ జనరల్, డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్‌గా బాధ్యతలు నిర్వహిసు ్తన్న అవినాష్ మొహంతిని టీజీ-సేఫ్ కమిషన ర్‌గా నియమించింది. ఫుడ్ సేఫ్టీ స్టాండ్ యాక్ట్-2026 ప్రకారం టీజీ-సేఫ్ కమిషనర్ అధికారాలు, విధులు నిర్వహించనున్నారు. ఫుడ్ సేఫ్టీ ఉల్లంఘనలపై మరింత సమన్వయంతో చర్యలు తీసుకునే దిశలోనే ఈ నిర్ణయం తీసుకున్నట్టు ప్రభుత్వం తెలిపింది.ఆహార కల్తీలకు అడ్డుకట్ట : తెలంగాణ రాష్ట్రంలో నకిలీ, నాణ్యత లేని



మందుల అక్రమ రవాణా, విక్రయాలు, హోటళ్లు, దుకాణాల్లో జరిగే ఆహార కల్తీలకు టీజీ సేఫ్ అడ్డుకుంటోంది. టీజీ సేఫ్ పరిధిలో డ్రగ్ అడ్మినిస్ట్రేషన్, ఫుడ్ సేఫ్టీతో పాటు ఎన్‌ఫోర్స్‌మెంట్, లీగల్ విభాగాలు సమన్వయంతో పనిచేస్తాయి.హెచ్? ఫాస్ట్?తో పాటు టీజీ సేఫ్! : అధికార యంత్రాంగం ఎన్ని కఠిన చర్యలు తీసుకుంటున్నా ఆహార కల్తీ ఆగడం లేదు. ఇంట్లో వండే ఆహార పదార్థాలే కాదు హోటళ్లలో కూడా కల్తీ బయట పడుతోంది. ఇటీవల కొన్ని హోటళ్లలో నాలుగైదు రోజులుగా నిల్వ చేసిన మటన్, చికెన్‌ను స్వాధీనం చేసుకున్నారు. వీటన్నింటికీ ప్రజల నిర్లక్ష్యం కూడా కొంత కారణం అవుతోంది. ఇటీవల హైదరాబాద్ కాటేదాన్ కేంద్రంగా సాగుతున్న మసాలాల కల్తీ రాకెట్‌ను హైదరాబాద్ ఫుడ్ అడల్ట్రేషన్ సర్వైలెన్స్ టీం బయటపెట్టింది. హైదరాబాద్‌కు చెందిన ముగ్గురు ప్రధాన నిందితులను అరెస్టు చేసి, ఏకంగా 25,300 కిలోల కల్తీ మసాలా దినుసులను స్వాధీనం చేసుకుంది. హైదరాబాద్ నగరంలో పుట్టగొడుగుల్లా కల్తీ ఆహారం పదార్థాల తయారీ కేంద్రాలు వెలిశాయని వీటిపై ఉక్కుపాదం మోపేందుకే సీపీ సజ్జనార్ సూచనతో 'హైదరాబాద్ ఫుడ్ అడల్ట్రేషన్ సర్వైలెన్స్ టీమ్' (ఎ-ఫీూూూ) ఏర్పాటు చేశారు. దానితో పాటు టీజీ సేఫ్?ను సైతం ఏర్పాటు చేశారు.ఆహార భద్రతా ప్రమాణాల చట్టం-2006 : స్వాతంత్ర్యం తర్వాత దేశవ్యాప్తంగా ఏకీకృత ఆహార ప్రమాణాలను నిర్దేశించేందుకు ప్రవేశపెట్టిన ఆహార కల్తీ నిరోధక చట్టం-1954 స్థానంలో ప్రవేశపెట్టిన ఆహార కల్తీ నిరోధక చట్టం-2006 ఎఫ్?ఎస్?ఎస్?ఏఐ వంటి సంస్థల ఏర్పాటుకు తోడ్పాటును అందించింది. అధికారులకు తనిఖీలు, నమూనాల సేకరణకు చట్టపరమైన అధికారాల ను ఇచ్చింది. అయితే ప్రస్తుతం ఉన్న సవాళ్లను తట్టుకునేందుకు ఈ చట్ట పరిధి సరిపోవడం లేదు. అందువల్ల ఆహార భద్రతా ప్రమాణాల చట్టం-2006ను యథాతథంగా కొనసాగిస్తూనే సంఘటిత రూపం దాల్చిన తీవ్రమైన కేసుల్లో నేర న్యాయవ్యవస్థను మరింత బలంగా అనుసంధానం చేయాలి. డబ్బులకు ఆశపడి విషపూరిత పదార్థాలను ఆహారంలో కలిపి ప్రజల ప్రాణాలను పణంగా పెట్టే కల్తీదారులను కేవలం నాణ్యతా ప్రమాణాల్లో స్వల్ప లోపాలకు బాధ్యులైన సాధారణ విక్రేతలతో చూడరాదు. అందుకు చట్టాలను పటిష్ఠం చేసి కల్తీదారులకు కఠిన శిక్షలు పడేలా చేయాలి.

# వికెట్ కోసం తల్లడిల్లిన శ్రీలంక..




గాలె ఇంటర్నేషనల్ స్టేడియంలో శ్రీలంకతో మొదలైన తొలి టెస్టు మొదటి రోజు భారత్ పూర్తి ఆధిపత్యం ప్రదర్శించింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న టీమిండియా మూడు సెషన్లలోనూ శ్రీలంక బౌలర్లకు ఎలాంటి అవకాశం ఇవ్వలేదు. రోజు ముగిసే సమయానికి భారత జట్టు 73 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 288 పరుగులు చేసి అత్యంత పటిష్ఠ స్థితిలో నిలిచింది. కేఎల్ రాహుల్, దేవదత్ పడిక్కల్ మైదానంలో చూపించిన పట్టుదల లంక బౌలర్లను తీవ్రంగా దెబ్బతీసింది.యశస్వి రనౌట్.. పడిక్కల్ చారిత్రాత్మక సెంచరీటాస్ గెలిచి ఇన్నింగ్స్ ప్రారంభించిన భారత జట్టుకు ఓపెనర్లు మంచి ఆరంభాన్ని ఇచ్చారు. ఐతే 47 పరుగుల వద్ద యశస్వి జైస్వాల్ 32 పరుగులు చేసి దురదృష్టవశాత్తూ రనౌట్ అయ్యాడు. ఆ తర్వాత మూడో స్థానంలో క్రీజులోకి వచ్చిన దేవదత్ పడిక్కల్ బాధ్యతాయుతంగా ఆడాడు. లంక బౌలర్లపై విరుచుకుపడుతూ అద్భుత శతకాన్ని పూర్తి చేసుకున్నాడు. మొదటి రోజు ఆట ముగిసే సమయానికి పడిక్కల్ 131 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. ఆగస101 పరుగులు చేయగా, రెండో సెషన్‌లో 26 ఓవర్లలో వికెట్ పడకుండా 96 పరుగులు సాధించారు. ఆఖరి సెషన్‌లో 20 ఓవర్లలో వేగంగా 91 పరుగులు రాబట్టారు. శ్రీలంక బౌలర్లు రోజంతా ఒకే ఒక్క వికెట్ తీయడానికి తీవ్రంగా శ్రమించారు.అరంగేట్రం చేసిన ఆఫ్ స్పిన్నర్ కేశార నువాంత 21 ఓవర్లలో 98 పరుగులు సమర్పించుకుని వికెట్ ్ట 15 స్వాతంత్ర్య దినోత్సవం రోజున అంతర్జాతీయ టెస్టుల్లో సెంచరీ చేసిన తొలి భారతీయ బ్యాటర్‌గా ఆయన చరిత్ర సృష్టించాడు.కేఎల్ రాహుల్ సూపర్‌ఫామ్మరోవైపు సీనియర్ బ్యాటర్ కేఎల్ రాహుల్ 77 పరుగులతో ఇన్నింగ్స్‌కు గట్టి పునాది వేశాడు. పడిక్కల్‌తో కలిసి రెండో వికెట్‌కు ఏకంగా 150 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. ఐతే జట్టు స్కోరు 197 పరుగుల వద్ద ఉన్నప్పుడు తీవ్రమైన కండరాల పట్టివేత కారణంగా రాహుల్ రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరగాల్సి వచ్చింది. ఆ తర్వాత వచ్చిన కెప్టెన్ శుభ్‌మన్ గిల్ 16 పరుగులు చేసి ప్రభాత్ జయసూర్య బౌలింగ్‌లో అవుటయ్యాడు. ఆట ముగిసే సమయానికి రిషభ్ పంత్ 27 పరుగులతో పడిక్కల్ కాంబినేషన్‌లో క్రీజులో ఉన్నాడు.తొలి రోజు మూడు సెషన్లలోనూ భారత బ్యాటర్లు పరుగుల వర్షం కురిపించారు. మొదటి సెషన్‌లో 27 ఓవర్లలో ఒక వికెట్ కోల్పోయి 101 పరుగులు చేయగా, రెండో సెషన్‌లో 26 ఓవర్లలో వికెట్ పడకుండా 96 పరుగులు సాధించారు. ఆఖరి సెషన్‌లో 20 ఓవర్లలో వేగంగా 91 పరుగులు రాబట్టారు. శ్రీలంక బౌలర్లు రోజంతా ఒకే ఒక్క వికెట్ తీయడానికి తీవ్రంగా శ్రమించారు.అరంగేట్రం చేసిన ఆఫ్ స్పిన్నర్ కేశార నువాంత 21 ఓవర్లలో 98 పరుగులు సమర్పించుకుని వికెట్ దక్కించుకోలేకపోయాడు. ప్రభాత్ జయసూర్య 24 ఓవర్లలో 77 పరుగులిచ్చి గిల్ వికెట్ మాత్రమే తీసుకోలిగాడు. మొదటి రోజు లభించిన ఈ అద్భుత ఆరంభంతో టీమిండియా మ్యాచ్‌పై పూర్తి పట్టు సాధించింది. రెండో రోజు పడిక్కల్, పంత్ ఇదే ఊపును కొనసాగిస్తే శ్రీలంక ముందు భారీ స్కోరు ఖాయంగా కనిపిస్తోంది.

# రోహిత్ శర్మ రిటైర్మెంట్‌పై బీసీసీఐ బిగ్ అప్‌డేట్




ఇంగ్లాండ్‌తో జరిగిన వన్డే సిరీస్ చివరి మ్యాచ్‌లో రోహిత్ శర్మ అద్భుతమైన సెంచరీతో విమర్శకుల నోళ్లు మూయించారు. ఆ ఇన్నింగ్స్ తర్వాత కూడా 2027 వన్డే ప్రపంచకప్‌లో ఆయన ఆడతారా లేదా అనే చర్చలు ఆగడం లేదు. హిట్ మ్యాన్ మళ్లీ మైదానంలో ఆడుతూ కనిపిస్తారా అనే ఆందోళన అభిమానుల్లో నెలకొంది. అయితే సెప్టెంబర్ 2026లో వెస్టిండీస్‌తో జరగబోయే వన్డే సిరీస్‌కు రోహిత్‌ను ఎంపిక చేయనున్నట్లు సమాచారం రావడంతో అభిమానులు పండగ చేసుకుంటున్నారు.మరో అవకాశం వెనుక అసలు వ్యూహంరోహిత్ శర్మ భవిష్యత్తుపై చీఫ్ సెలెక్టర్లు, బీసీసీఐ పెద్దల మధ్య సుదీర్ఘ చర్చలు జరిగాయి. ఆయనను జట్టు నుంచి తప్పించే కంటే తన సత్తా నిరూపించుకోవడానికి మరో అవకాశం ఇవ్వడమే సరైనదని నిర్ణయించారు. 2027 వరల్డ్ కప్ దృష్ట్యా వెస్టిండీస్ సిరీస్‌లో రోహిత్ ప్రదర్శన అత్యంత కీలకం కానుంది. ఆయన అనుభవం, ఆక్రమణ శైలి బ్యాటింగ్ జట్టు విజయాలకు ఎంతగానో ఉపయోగపడతాయని యాజమాన్యం భావిస్తోంది.రిటైర్మెంట్ పుకార్లకు చెక్ పెట్టిన సెంచరీఇంగ్లాండ్ పర్యటన సమయంలో రోహిత్ వన్డేలకు వీడ్కోలు చెప్తారనే వార్తలు పెద్ద ఎత్తున వినిపించాయి. యువ ఆటగాళ్లకు అవకాశం ఇవ్వడం కోసం ఆయనను పక్కన పెడతారని, లార్డ్స్ వేదికగా జరిగిన మ్యాచ్ ఆయనకు చివరి వన్డే కావచ్చునని ప్రచారం జరిగింది. అలాంటి ప్రచారాలకు బ్యాట్‌తోనే సమాధానమిచ్చిన రోహి త్, క్లిష్ట సమయంలో సంచలన సెంచరీ సాధించి పెద్ద మ్యాచ్‌లలో తన ప్రాధాన్యత ఏంటో స్పష్టం చేశారు.ప్రతి సిరీస్ ఒక పరీక్షసెలెక్టర్ల ఆలోచనలు ఎలా ఉన్నా, బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా రోహిత్‌కు సపోర్టుగా నిలిచినట్లు వార్తలు వస్తున్నాయి. రోహిత్ భవిష్యత్తు ప్రణాళికల్లో ఉన్నంతవరకు జట్టులోనే కొనసాగుతారని ఆయన స్పష్టం చేశారు. రాబోయే ప్రతి సిరీస్‌లో రోహిత్ ఫామ్‌ను నిశితంగా పరిశీలించే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో వెస్టిండీస్‌తో వన్డే సిరీస్ హిట్ మ్యాన్ కెరీర్‌కు ఎంతో ముఖ్యమైనదిగా మారనుంది.

# వడ్రా నువ్వు.. మా కపిల్ దేవ్ ఆల్ టైమ్ రికార్డునే బద్దలుకొట్టావ్‌గా!



ఆస్ట్రేలియాకు చెందిన నిప్పులు చెరిగే బౌలర్ మిచెల్ స్టార్క్ టెస్ట్ క్రికెట్‌లో అరుదైన మైలురాయిని చేరుకున్నారు. బంగ్లాదేశ్‌తో జరుగుతున్న తొలి టెస్ట్ మ్యాచ్ రెండో రోజు ఆటలో బంగ్లాదేశ్ బ్యాటర్ లిటన్ దాస్ వికెట్ తీయడం ద్వారా తన ఖాతాలో 435వ టెస్ట్ వికెట్‌ను జమ చేసుకున్నాడు. దీనితో భారత మాజీ కెప్టెన్, 1983 ప్రపంచకప్ విజేత కపిల్ దేవ్ (434 వికెట్లు) రికార్డును అధిగమించి చరిత్ర పుటల్లో తన పేరును లిఖించుకున్నాడు. 11వ స్థానానికి ఎగబాకిన ఆసీస్ స్పీడ్‌స్టర్టెస్ట్ క్రికెట్ చరిత్రలో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ల జాబితాలో మిచెల్ స్టార్క్ 11వ స్థానానికి చేరుకున్నాడు. ఇప్పటివరకు 12వ స్థానంలో ఉన్న స్టార్క్, కపిల్ దేవ్‌ను వెనక్కి నెట్టి 11వ ర్యాంకును సొంతం చేసుకున్నాడు. తొలి రోజు ఆట ముగిసే సమయానికి కపిల్ దేవ్ సమంగా నిలిచిన ఆసీస్ పేసర్, రెండో రోజు తొలి సెషన్ లోనే ఈ ఘనత సాధించాడు. శ్రీలంక దిగ్గజం ముత్తయ్య మురళీధరన్ 800 వికెట్లతో ఈ జాబితాలో అగ్రస్థానంలో కొనసాగుతున్నారు. డాలే స్టేన్ రికార్డ్‌పై స్టార్క్ కన్నుకపిల్ దేవ్‌ను దాటేసిన స్టార్క్ తదుపరి లక్ష్యం సౌతాఫ్రికా ఫాస్ట్ బౌలింగ్ దిగ్గజం డాలే స్టేన్ రికార్డే. స్టేన్ తన టెస్ట్ కెరీర్‌లో 439 వికెట్లతో ప్రపంచంలోనే 10వ అత్యుత్తమ బౌలర్‌గా నిలిచారు. ఆ స్థానాన్ని కైవసం చేసుకోవడానికి స్టార్క్‌కు కేవలం 5 వికెట్లు మాత్రమే అవసరం. ప్రస్తుతం స్టార్క్ ఉన్న సూపర్ ఫామ్ చూస్తుంటే ఈ సిరీస్‌లోనే స్టేన్‌ను అధిగమించి టాప్ 10లోకి అడుగుపెట్టడం ఖాయంగా కనిపిస్తోంది. ఆల్‌టైమ్ టెస్ట్ వికెట్ల వేటగాళ్లుప్పంచ టెస్ట్ క్రికెట్‌లో అత్యధిక వికెట్లు తీసిన టాప్ 15 బౌలర్లలో శ్రీలంక స్పిన్ దిగ్గజం మురళీధరన్ (800), షేన్ వార్న్ (708), జేమ్స్ అండర్సన్ (704), మన అనిల్ కుంబ్లే (619), స్టువర్ట్ బ్రాడ్ (604), నాథన్ లియోన్ (568), గ్లెన్ మెక్‌గ్రాత్ (563), రవిచంద్రన్ అశ్విన్ (537), కోర్ట్నీ వాల్ష్ (519), డాలే స్టేన్ (439) ఉన్నారు. వీరి సరసన ఇప్పుడు స్టార్క్ చేరడం అతని నిలకడైన టాలెంటుకు నిదర్శనం.

# మీరు క్రెడిట్ కార్డ్ ఉపయోగిస్తున్నారా? స్టేట్‌మెంట్ తేదీకి, చెల్లింపు తేదీకి మధ్య ఉన్న తేడా ఏంటి? ఒక్క తప్పుతో భారీ నష్టం!




క్రెడిట్ కార్డ్ ఉపయోగించే వారికి రెండూ చాలా ముఖ్యమైన తేదీలు. అయితే ఈ రెండు ఒకటేనని చాలామంది భావిస్తుంటారు. వాస్తవానికి వీటి మధ్య స్పష్టమైన తేడా ఉంది. ఈ తేడాను తెలుసుకోవడం ద్వారా వడ్డీ, ఆలస్య రుసుములు వంటి అదనపు ఖర్చులను నివారించవచ్చు.మీ క్రెడిట్ కార్డ్ బిల్లు ఎప్పుడు తయారవుతుందో తెలిపే తేదీ.
ఆ బిల్లును ఎప్పటిలోపు చెల్లించాలో తెలిపే చివరి తేదీ.
అంటే బిల్లు తయారయ్యే తేదీ అయితే, ఆ బిల్లుకు చెల్లింపు చేయాల్సిన గడువు. ఈ రెండు తేదీల మధ్య ఉన్న సమయం బిల్లును పరిశీలించడానికి, ఖర్చులను చెక్ చేసుకోవడానికి, చెల్లింపుకు డబ్బును సిద్ధం చేసుకోవడానికి ఉపయోగపడుతుంది.పెద్ద కొనుగోళ్లకు కూడా ఉపయోగపడుతుంది:మీ కార్డ్ఎప్పుడు వస్తుందో తెలుసుకోవడంవల్ల పెద్ద కొనుగోళ్లను ప్లాన్ చేసుకోవచ్చు. సాధారణంగా స్టేట్‌మెంట్ తయారైన వెంటనే చేసే కొనుగోలు తదుపరి బిల్లింగ్ సైకిల్‌లోకి వెళ్లే అవకాశం ఉంటుంది. దీంతో ఆ ఖర్చును చెల్లించడానికి ఎక్కువ సమయం లభించవచ్చు. అయితే ప్రతి బ్యాంకు, క్రెడిట్ కార్డ్ జారీ సంస్థకు బిల్లింగ్ సైకిల్, చెల్లింపు నిబంధనలు వేర్వేరుగా ఉండవచ్చు. అందుకే మీ కార్డ్ స్టేట్‌మెంట్‌లో ఇచ్చిన తేదీలు, షరతులను తప్పనిసరిగా పరిశీలించాలి.పేమెంట్ డ్యూ డేట్ ఎందుకు చాలా ముఖ్యం?రెండు తేదీలను గమనించడం అవసరమే అయినప్పటికీ, ఇఖ్వకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలి. గడువు తేదీలోపు మొత్తం బకాయిని చెల్లించకపోతే వడ్డీ, లేట్ పేమెంట్ ఛార్జీలు పెరగవచ్చు. కేవలంచెల్లించి మిగిలిన మొత్తాన్ని బకాయిగా ఉంచితే, ఆ మొత్తంపై వడ్డీ భారం పెరిగే అవకాశం ఉంటుంది. అందుకే వీలైనంత వరకు మొత్తం బకాయిని గడువులోపు చెల్లించడం మంచిదిక్రెడిట్ కార్డ్ బిల్లును ఎలా నిర్వహించాలి?
ముందుగా మీ తెలుసుకోండి.
ప్రతి నెల బిల్లులో ఏ లావాదేవీలు ఉన్నాయో పరిశీలించండి.
ను క్యాలెండర్ లేదా రిమైండర్‌లో పెట్టుకోండి.
వీలైనంత వరకు మొత్తం బకాయిని గడువులోపు చెల్లించండి.
పెద్ద కొనుగోళ్లు చేసే ముందు మీ బిల్లింగ్ సైకిల్‌ను అర్థం చేసుకోండి.
మొత్తానికి.. మీ బిల్లు ఎప్పుడు తయారవుతుందో చెబుతుంది. ఇఖ్వ మాత్రం ఆ బిల్లును ఎప్పటిలోపు చెల్లించాలో చెబుతుంది. ఈ రెండు తేదీలను సరిగ్గా అర్థం చేసుకుని క్రెడిట్ కార్డ్‌ను ఉపయోగిస్తే అనవసరమైన వడ్డీ, లేట్ ఫీజులు వంటి ఖర్చులను తగ్గించుకోవచ్చు.

# కేవలం రూ.50 వేలు ఖర్చు పెడితే చాలు నెలకు రూ.60 వేల సంపాదన.



వ్యాపారం అంటే లక్షలు, కోట్లతో కూడుకున్న పని అని చాలామంది పొరపాటు పడుతుంటారు. మీరు బిజినెస్ స్టార్ట్ చేయాలంటే లక్షలు, కోట్లు అవసరం లేదు. తక్కువ పెట్టుబడితో మొదలుపెట్టగలిగే వ్యాపారాలు చాలానే ఉన్నాయి. మీ దగ్గర రూ.50 వేలు ఉన్నా మంచి వ్యాపారం ప్రారంభించి అధిక ఆదాయం పొందవచ్చు. సరైన ప్లానింగ్ తెలివి, హార్డ్ వర్డ్ చేసే తత్వం ఉంటే బాగా డబ్బులు సంపాదించవచ్చు. బిజినెస్ స్టార్ట్ చేసిన తక్కువ సమయంలోనే డబ్బులు మీ చేతిలోకి వస్తాయి. రూ.50 వేలలో మొదలుపెట్టగలిగే ఐదు బెస్ట్ బిజినెస్‌ల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

హోమ్ ఫుడ్ బిజినెస్

ఫుడ్ బిజినెస్ చేయాలంటే రూమ్ అవసరం లేదు. కేవలం మీ వంటిట్లోనే ఆహార పదార్థాలు వండి విక్రయించవచ్చు. ఆఫీసులకు వెళ్లే ఉద్యోగులు, విద్యార్థులకు మీరు విక్రయించి డబ్బులు సంపాదించవచ్చు. రోజుకు మీరు 30 నుంచి 50 మందికి అందించినా నెలకు రూ.60 వేల వరకు సంపాదించవచ్చు. ఖర్చులు పోను మీకు రూ.30 వేల వరకు మిగులుతాయి. అయితే కిరాణా సరుకులకు రూ.15 వేలు, ప్యాకింగ్ మెటీరియల్స్‌కు రూ.10 వేలు, డెలివరీ రూ.15 వేలు ఖర్చు అవుతుంది. ఇక వంట పాత్రలకు రూ.10 వేలు అవుతుంది. రూ.50 వేల ఖర్చుతో మీరు ఈ వ్యాపారం స్టార్ట్ చేయవచ్చు.

ఇక మొబైల్ యాక్సెసరీస్ విక్రయం

మొబైల్ ఛార్జర్లు, ఇయర్ ఫోన్లు, పవర్ బ్యాంక్, టెంపర్డ్ గ్లాస్ వంటివి విక్రయించడం ద్వారా మంచి ఆదాయం పొందవచ్చు. ఎక్కువగా విక్రయాలు జరిగితే నెలకు రూ.25 నుంచి రూ.40 వేల వరకు మీరు సంపాదించవచ్చు. స్టాక్ ఖర్చు రూ.35 వేలు, షెల్ఫ్ రూ.10 వేలు, ప్రచారానికి రూ.5 వేలు ఖర్చు అవుతుంది.

ప్రింటింగ్, జిరాక్స్

జిరాక్స్, లామినేషన్, కలర్ ప్రింట్, స్పైరల్ బైండింగ్ వంటి వాటి ద్వారా మీరు డబ్బులు సంపాదించవచ్చు. స్కూల్స్, కాలేజీలు, ఆఫీసుల దగ్గర మీరు ఈ వ్యాపారం స్టార్ట్ చేస్తే డబ్బులు ఎక్కువగా వస్తాయి. నెలకు రూ.30 వేల నుంచి రూ.50 వేల వరకు సంపాదించవచ్చు. ప్రింటర్‌కు రూ.20 వేలు, కంప్యూటర్ రూ.20 వేలు, పేపర్, ఇంక్ రూ.10 వేలు ఖర్చు అవుతుంది.

నేచురల్ ప్రొడక్ట్స్ అమ్మకం

రాగి పిండి, కారం పొడి, సజ్జ పిండి, పసుపు, ఆర్గానిక్ బెల్లం, కోల్డ్ ప్రెస్డ్ ఆయిల్ వంటి వాటివి విక్రయించే ఆదాయ పొందవచ్చు.

# పోస్టాఫీసులో టాప్ 5 సేవింగ్స్ స్కీమ్ గురించి మీకు తెలుసా..?




ఆర్థిక భద్రత, వృద్ధి కోసం ప్రభుత్వ మద్దతుగల, సురక్షితమైన పెట్టుబడి ఎంపికలు ఎల్లప్పుడూ ప్రాధాన్యతను పొందుతాయి. పోస్ట్ ఆఫీస్ అనేక రకాల పొదుపు పథకాలను అందిస్తుంది. ఇవి పౌరులకు సంపదను పెంపొందించుకోవడా నికి, పన్ను ప్రయోజనాలను పొందడానికి, స్థిరమైన ఆదాయాన్ని సంపాదించడానికి, భవిష్యత్ ఆర్థిక లక్ష్యాలను సాధించడానికి సహాయపడతాయి. ఈ వ్యాసం టాప్ 5 పోస్ట్ ఆఫీస్ పథకాలను వివరంగా తెలుసుకుం దాం. అందులో పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ , కిసాన్ వికాస్ పత్ర , సుకన్య సమృద్ధి యోజన , పోస్ట్ ఆఫీస్ మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్ , సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్ ్రాఫీ అనేది 15 సంవత్సరాల కాలపరిమితి కలిగిన దీర్ఘకాలిక పెట్టుబడి పథకం. ఈ ఖాతా ను బ్యాంకు లేదా పోస్ట్ ఆఫీస్ ద్వారా ఎవరైనా భారతీయ పౌరులు తెరవవచ్చు (ఎన్ఆర్ఐలు మినహా). ఇది సంవత్సరానికి కనీసం రూ.500 నుండి గరిష్టంగా రూ.1,50,000 వరకు పెట్టుబడి పెట్టడానికి అనుమతిస్తుంది. ప్రస్తుత వడ్డీ రేటు సాధారణంగా 7.1% ఉంటుంది. పీపీఎఫ్ ముఖ్యమైన ప్రయోజనం ట్రిపుల్ జు (ఎగ్జమ్ట్, ఎగ్జమ్ట్, ఎగ్జమ్ట్) పన్ను ప్రయోజనం. సెక్షన్ 80జ కింద రూ.1,50,000 వరకు పెట్టుబడులకు పన్ను మినహాయింపు లభిస్తుంది. సంపాదించిన వడ్డీ, అలాగే మెచ్యూరిటీ మొత్తం పూర్తిగా పన్ను రహితం. 15 సంవత్సరాల తర్వాత, రూ.1,50,000 వార్షిక పెట్టుబడితో రూ.40 లక్షలకు పైగా రాబడిని పొందవచ్చు. 4వ ఆర్థిక సంవత్సరం నుండి రుణాలు తీసుకోవచ్చు. 6వ ఆర్థిక సంవత్సరం నుండి పాక్షిక ఉపసంహరణలు అనుమతి ఉంటుంద్రూ పథకం మీ పెట్టుబడిని రెట్టింపు చేయాలనే లక్ష్యంతో ఉంటుంది. కనీస పెట్టుబడి రూ.1,000, గరిష్ట పరిమితి లేదు. ప్రస్తుత వడ్డీ రేటు 7.5% కాగా, పెట్టుబడి మొత్తం 115 నెలల్లో రెట్టింపు అవుతుంది. ఈ పథకం 80జ పన్ను ప్రయోజనం కిందకు రాదు. సంపాదించిన వడ్డీ పన్ను పరిధిలోకి వస్తుంది. దీర్ఘకాలికంగా తమ డబ్బు రెట్టింపు కావాలనుకునే వారికి ఖవూ ఒక ఆకర్షణీయమైన ఎంపిక.3. సుకన్య సమృద్ధి యోజన 1, జూలై 1, అక్టోబర్ 1, జనవరి 1న) నేరుగా పెట్టుబడిదారుడి బ్యాంకు ఖాతాలో జమ అవుతుంది. ఉదాహరణకు రూ.30 లక్షల పెట్టుబడిపై ప్రతి మూడు నెలలకోసారి రూ.61,500 వడ్డీ లభిస్తుంది. సెక్షన్ 80జ కింద పన్ను ప్రయోజనాలు కూడా అందు బాటులో ఉన్నాయి, కానీ సంపాదించిన వడ్డీ పన్ను పరిధిలోకి వస్తుంది. ఈ పోస్ట్ ఆఫీస్ పథకాలు వివిధ ఆర్థిక అవసరాలు, వయస్సు వర్గాలకు అనుగుణంగా రూపొందించారు. పెట్టుబడిదారులు తమ లక్ష్యాలు, రిస్క్ ు సరిపోయే పథకాన్ని ఎంచుకోవడా నికి ప్రతి పథకం లక్షణాలను జాగ్రత్తగా పరిశీలించాలి.




## అయ్యో ఎంత పనైంది.. శ్రీలీల సినిమా ఆగిపోయిందా.!!

యంగ్ సెన్సేషన్ శ్రీలీల హిట్ కొట్టి చాలా కాలం అవుతుంది. వరుసగా సినిమాలు చేస్తున్నా హిట్స్ మాత్రం అందుకోలేకపోతుంది. పెళ్లి సందడి సినిమాతో కథానాయికగా తెరంగేట్రం చేసిన ఆమె.. ధమాకా మూవీతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. అందం, అభినయంతోపాటు ఎనర్జిటిక్ డ్యాన్స్ తో ఆకట్టుకుంది. దీంతో తెలుగులో వరుస అవకాశాలు అందిపుచ్చుకుంది. ఓవైపు స్టార్ హీరోలకు జోడిగా నటిస్తూనే.. మరోవైపు కుర్రహీరోలస సరసన నటించింది. అయితే కొన్నాళ్లుగా ఈ బ్యూటీ నటించిన చిత్రాలు తెలుగులో ఫ్లాప్ అవుతున్నాయి. దీంతో ఇప్పుడు ఈ బ్యూటీ సరైన బ్రేక్ కోసం వెయిట్ చేస్తుంది. అయితే వరుసగా ఫ్లాపులు వస్తున్నప్పటికీ శ్రీలీల డిమాండ్ మాత్రం తగ్గడం లేదు. తెలుగుతో పాటు తమిళ్, హిందీలోనూ సినిమాలు చేస్తుంది. ఇటీవలే పరాశక్తి సినిమాతో కోలీవుడ్ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. శివకార్తికేయన్ హీరోగా నటించిన ఈ సినిమా కూడా ఫ్లాప్ అయ్యింది.తెలుగులో ఈ అమ్మడు ఇప్పటివరకు పది సినిమాల్లో నటించింది. వాటిలో హిట్ అయినవి రెండే రెండు సినిమాలు అందులో ఒకటి ధమాకా అయితే మరొకటి భగవంత్ కేసరి సినిమా.. అయితే భగవంత్ కేసరి సినిమా బాలయ్య ఖాతాలోకి వెళ్ళిపోయింది. ఇటీవలే పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాలో నటించింది. కానీ ఈ సినిమా కూడా ఫ్లాప్ అయింది. ప్రస్తుతం శ్రీలీల అవకాశాల కోసం ఎదురుచూస్తుంది.ప్రస్తుతం హిందీలో కార్తిక్ ఆర్యన్ సరసన ఓ లవ్ స్టోరీ చేస్తున్న సంగతి తెలిసిందే. ఇదివరకే ఈ సినిమాకు సంబంధించిన పోస్టర్స్, సాంగ్స్ రిలీజ్ అయ్యాయి. ఈ సినిమా గురించి ఇప్పటివరకు బాలీవుడ్ లో చాలా వార్తలు వచ్చాయి. అయితే ఇప్పుడు ఈ సినిమా గురించి ఎలాంటి న్యూస్ రావడంలేదు. సినిమా గురించిన ఎలాంటి అప్డేట్స్ లేవు. దాంతో ఈ సినిమా ఆగిపోయిందా అని అనుమానాలు బీటౌన్ లో మొదలయ్యాయి. దాంతో ఈ సినిమా గురించి ఇప్పుడు ఓ క్రేజీ న్యూస్ బాలీవుడ్ లో వైరల్ అవుతుంది. ముంబైలో జరుగుతున్న కొత్త షెడ్యూల్లో జాయిన్ అయిందని టాక్. త్వరలోనే దీని పై క్లారిటీ రానుంది.

## ఆ హీరోని గట్టిగా కౌగిలించుకున్నా..




తెలుగు సినీ ప్రేక్షకులకు సుపరిచితమైన నటి మీనా. ఎన్నో సూపర్ హిట్ సినిమాలతో ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటుంది. విక్టరీ వెంకటేష్‌తో తన కెరీర్ ప్రయాణం, చంటి సినిమాలోని మరచిపోలేని జ్ఞాపకాలు, అలాగే దృశ్యం 2 సీక్వెల్ గురించి ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నారు. వెంకటేష్‌తో కలిసి చేసిన ప్రతీ సినిమా విజయవంతమైందని, వారి కాంబినేషన్ ఎల్లప్పుడూ ప్రేక్షకుల మన్ననలు పొందిందని తెలిపారు మీనా. వెంకటేష్ తన అభిమాన వ్యక్తులలో, నటులలో ఒకరని మీనా తెలిపారు. చంటి సినిమా సమయంలో వెంకటేష్ అప్పటికే ఒక సూపర్ స్టార్ కాగా, తాను అప్పుడే పరిశ్రమకు వచ్చిన కొత్త నటిని అని గుర్తు చేసుకున్నారు. ఆ రోజుల్లో తాను చాలా ఇంట్రావర్ట్ అని, మాట్లాడటానికి భయపడేదాన్నని, పెద్ద నటులు, దర్శకులు ఉన్నారంటే భయంతో తన అభిప్రాయాలను వ్యక్తపరచడానికి సందేహించేదాన్నని చెప్పారు.కాలక్రమేణా, అనేక సినిమాలు చేసిన తర్వాత, వెంకటేష్‌తో ఆమెకు ఒక సౌకర్యవంతమైన వాతావరణం ఏర్పడిందని, అది ఇప్పుడు ఒక బలమైన స్నేహంగా మారిందని వివరించారు. ఈ ప్రయాణం వెంకటేష్ తన ఎదుగుదలను, టీనేజ్ నుంచి పెళ్లి, తల్లిగా మారడం వంటి ప్రతి దశను చూశారని ఆమె పేర్కొన్నారు. ఇటువంటి అనుబంధం ఉన్న వ్యక్తితో, స్నేహితుడితో పనిచేయడం వల్ల పని వాతావరణం మరింత ఆనందంగా, హ్యాపీగా ఉంటుందని మీనా అన్నారు. "దృశ్యం 1", "దృశ్యం 2" వంటి సినిమాలలో వెంకటేష్‌తో మళ్లీ పనిచేయడం చాలా సంతోషాన్నిచ్చిందని ఆమె తెలిపారు."చంటి" సినిమాలోని ఒక భావోద్వేగ సన్నివేశం "పావురానికి పంజరానికి" పాట తర్వాత, వెంకటేష్‌ను కౌగిలించుకునే క్లైమాక్స్ సన్నివేశం గురించి మీనా ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఆ సన్నివేశం సినిమాలో చాలా కీలకమైందని, దానిని సమర్థవంతంగా చేయాలని తీవ్ర ఒత్తిడికి గురయ్యానని చెప్పారు. దాంతో వెంకీని గట్టిగా కౌగిలించుకున్నా.. ఆ సమయంలో తాను చాలా భయపడ్డానని, నెర్వస్‌గా ఉన్నానని, ప్రేక్షకులకు అది కరెక్ట్ గా వెళ్లాలని కోరుకున్నా అని తెలిపారు. ఆ సీన్ చేస్తున్నప్పుడు తాను మరీ ఓవర్‌గా నటించానా, ఆయన ఏమనుకుంటారు అని ఆందోళన చెందానన్నారు. అయితే, నటిగా తన ప్రయాణంలో అది ఒక పాఠం నేర్పిందని, ఒక పాత్రకు అవసరమైనంత ఉద్రేకంగా లేదా వైల్డ్‌గా నటించడం తప్పుకాదని తర్వాత అర్థమైందని మీనా వివరించారు. బాగా నటించాలనే ఆలోచన మాత్రమే ఉండాలి తప్ప, ఇతరులు ఏమనుకుంటారోనని భయపడకూడదని అప్పుడు గ్రహించానన్నారు.



## ఫ్యామిలీ సినిమాలకు ప్రేక్షకులు మళ్ళీ లైఫ్ ఇచ్చారు


తమిళ అగ్ర కథానాయకుడు సూర్య నటించిన తాజా చిత్రం 'విశ్వనాథ్ & సన్స్'. ప్రతిభ గల దర్శకుడు వెంకీ అట్లూరి దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో మమితా బైజు కథానాయికగా నటించారు. రాధిక శరత్‌కుమార్, రవీనా టాండన్ కీలక పాత్రలు పోషించారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మించారు. జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందించారు. సహజమైన హాస్యం, సున్నితమైన భావోద్వేగాలతో హృదయాన్ని హత్తుకునే కుటుంబ కథా చిత్రంగా ఆగస్టు 14, 2026న థియేటర్లలో అడుగుపెట్టిన 'విశ్వనాథ్ & సన్స్' సినిమాకి ప్రేక్షకులు బ్రహ్మరథం పడుతున్నారు. ప్రధాన తారాగణం అద్భుతమైన నటన, వెంకీ అట్లూరి రచనలోని బలం, సాంకేతిక నిపుణుల పనితీరు.. ఇలా అన్ని అంశాలు చక్కగా కుదిరి 'విశ్వనాథ్ & సన్స్'ను గొప్ప చిత్రంగా మలిచాయి. అందుకే ప్రేక్షకుల నుంచి విశేష ఆదరణ లభిస్తూ, వసూళ్ల వర్షం కురుస్తోంది. ఈ నేపథ్యంలో తాజాగా చిత్ర బృందం, హైదరాబాద్ లోని ఐటీసీ కోహినూర్ లో సక్సెస్ ప్రెస్ మీట్ నిర్వహించి తమ సంతోషాన్ని పంచుకోవడంతో పాటు, ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలియజేసింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ దర్శకులు, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొనడం విశేషం.హీరో సూర్య మాట్లాడుతూ.. "మీరు చూపిస్తున్న ప్రేమకు కృతజ్ఞతలు చెప్పడానికి మాటలు కూడా సరిపోవడం లేదు. త్రివిక్రమ్ గారు ఈ వేదికకు రావడం చాలా సంతోషంగా ఉంది. ఆయన రాకతో ఇది మరింత ప్రత్యేకంగా మారింది. త్రివిక్రమ్ గారి ఆశీస్సులు,

## నాన్నలానే నన్ను కూడా ఆశీర్వదించండి



తెలుగు ఆడియెన్స్ గుండెల్లో చెరగని ముద్ర వేసిన నటుడు శ్రీహరి. స్టంట్ మాస్టర్‌గా కెరీర్ మొదలు పెట్టిన ఆయన ఆ తర్వాత నటుడిగా అంచెలంచెలుగా ఎదిగారు. విలన్‌గా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా, హీరోగా, నిర్మాతగా సత్తా చాటారు. తెలుగు సినిమా ఇండస్ట్రీలో తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు పొందారు. కెరీర్ ప్రారంభంలో ఎక్కువగా విలన్ పాత్రలతోనే ఫేమస్ అయిన శ్రీహరి ఆ తర్వాత హీరోగానూ సక్సెస్ అయ్యారు. ముఖ్యంగా పవర్ ఫుల్ పోలీస్ పాత్రలకు కేరాఫ్ అడ్రస్ గా మారిపోయారు. హీరోగా ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో నటించి మెప్పించారు శ్రీహరి. ఆయన మరణం తెలుగు ప్రేక్షకులు ఇప్పటికీ జీర్ణించుకోలేకపోతున్నారు. నేడు ఆగస్ట్ 15 శనివారం శ్రీహరి జయంతి. ప్రతి ఏడాదిలానే ఆయన జయంతిని బాచుపల్లిలోని మండపం దగ్గర ఘనంగా నిర్వహించారు.ఇదే ప్రాంతంలోనే శ్రీహరి కుమార్తె అక్షర స్మారక ప్రాంతం కూడా ఉంటుంది. శ్రీహరి జయంతి నిర్వహణ కార్యక్రమంలో శాంతి శ్రీహరి, హీరో మేఘాంశ్ శ్రీహరి, శశాంక్ శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా.. హీరో మేఘాంశ్ శ్రీహరి మాట్లాడుతూ "ఈరోజు నాన్నగారి 62వ బర్త్ డే. ఆయన జయంతిని నిర్వహించాం. ఈ మండపంలోనే చెల్లి వెళ్లిపోవడం జరిగింది. ఆమె పేరుతో ఈ ఫౌండేషన్ నిర్వహిస్తున్నారు. అందుకని ఆ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అక్షరకు చెందిన స్మారకం కూడా పక్కనే ఉంటుంది. నాన్నగారి జయంతి సందర్భంగా నేను నటించిన ఆస్కా సినిమా ఫస్ట్ లుక్‌ను రిలీజ్ చేస్తున్నాం. ఈ సినిమా కోసం చాలా కష్టపడ్డాం. నాన్నగారికి అందరూ ఆశీర్వదించినట్లే నన్ను కూడా ఆశీర్వదించాలని కోరుకుంటున్నాను. అందరికీ విష్ యు హ్యాపీ ఇండిపెండెన్స్ డే" అన్నారు.శాంతి శ్రీహరి మాట్లాడుతూ "ఈరోజు బావ(శ్రీహరి) 62వ పుట్టినరోజు. ఆయన ఈరోజు మన మధ్య లేకపోయినా ఎప్పటికీ మన హృదయంలోనే ఉంటారు. అలాగే అందరికీ సాతంత్య్ర దినోత్సవ శుభాకాంక్షలు" అన్నారు.

## అవెంజర్స్: డూమ్స్‌డే.. దుమ్మురేపుతున్న న్యూ ప్రోమో..!



మార్వెల్ స్టూడియోస్ ఎంతో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్న 'అవెంజర్స్: డూమ్స్‌డే' సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ప్రత్యేక ప్రోమోను మార్వెల్ స్టూడియోస్ విడుదల చేసింది. డి23: ది అల్టిమేట్ డిస్నీ ఫ్యాన్ ఈవెంట్‌లో ఈ ప్రోమోను ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చారు. మార్వెల్ స్టూడియోస్ అధ్యక్షుడు కెవిన్ ఫైజీతో పాటు ఆస్కార్ అవార్డు విజేత రాబర్ట్ డౌనీ జూనియర్, క్రిస్ ఎవాన్స్, హేలీ అట్వెల్ వేదికపై ఈ ప్రత్యేక ప్రోమోను ఆవిష్కరించారు. ఈ ప్రోమోలో రాబర్ట్ డౌనీ జూనియర్ విక్టర్ వాన్ డూమ్/డాక్టర్ డూమ్ పాత్రలో కనిపించారు. ఇప్పటివరకు ఐరన్ మ్యాన్‌గా ప్రేక్షకుల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించిన రాబర్ట్ డౌనీ జూనియర్, ఇప్పుడు విజువల్‌లో అత్యంత శక్తివంతమైన విలన్‌గా కనిపించనుండటం ఆసక్తిని పెంచుతోంది.ప్రోమోలో నూ స్టార్మ్ పాత్రలో నటిస్తున్న వెనెస్సా కిర్బీ, డాక్టర్ డూమ్ విలన్‌గా మారే కథకు సంబంధించిన కీలక అంశాలను పరిచయం చేస్తున్నట్లు కనిపిస్తోంది. అలాగే డాక్టర్ డూమ్, థోర్ మధ్య భారీ పోరాటానికి సంబంధించిన సంకేతాలు కూడా ప్రోమోలో చూపించారు.

## ఆ సినిమా ఫ్లాప్‌తో నా ఆలోచన పూర్తిగా మారిపోయింది



ఒక సినిమా ఫ్లాప్ అయినప్పుడు అది దర్శకుల ఆలోచనలను, సినిమా తీసే విధానాన్ని ఎలా ప్రభావితం చేస్తుందో దర్శకుడు రామ్ గోపాల్ వర్మ గతంలో ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర కామెంట్స్ చేశారు. ప్రస్తుతం రామ్ గోపాల్ వర్మ ఓ ఇంట్రెస్టింగ్ సినిమా తెరకెక్కిస్తున్నాడు. ఇటీవలే ఆ సినిమాను అనౌన్స్ చేశారు ఆర్జీవీ. ఇక ఆర్జీవీ చేసే వ్యాఖ్యలు సంచలనంగా మారుతుంటాయి. కాగా గతంలో ఓ ఇంటర్వ్యూలో ఆర్జీవీ మాట్లాడుతూ.. ముఖ్యంగా, ఒక ఫెయిల్యూర్ తర్వాత తన దృక్పథం ఎలా మారిపోయిందో ఆయన ఆసక్తికరంగా వివరించారు. సినిమా విజయం కేవలం స్టార్ కాంబినేషన్లపైనే ఆధారపడదనే వాస్తవాన్ని ఆయన వివరించారు.ఈ ఇంటర్వ్యూలో ఆర్జీవీ ఒక ఆసక్తికరమైన ఉదాహరణను ప్రస్తావించారు. "బాహుబలి" సినిమా నిర్మాణ సమయంలో శివగామి పాత్ర కోసం మొదట శ్రీదేవికి ఆఫర్ వచ్చిందని దర్శకుడు రాజమౌళి వెల్లడించారు. అయితే, ఒక పెద్ద స్టార్ ను తీసుకురావడం వలన అయ్యే ఖర్చులు, ఇతర అంశాల కారణంగా శ్రీదేవిని కాకుండా రమ్యకృష్ణను ఎంచుకోవలసి వచ్చిందని రాజమౌళి పేర్కొన్నారు. చివరకు, రమ్యకృష్ణ ఆ పాత్రకు ప్రాణం పోసి, ఆ పాత్ర కోసమే ఆమె పుట్టారన్నంత అద్భుతంగా నటించారని ఆర్జీవీ గుర్తుచేశారు.సరైన పాత్రకు సరైన నటుడిని ఎంచుకోవడం చాలా ముఖ్యమని వివరించారు. ఒక సినిమా ఫ్లాప్ తర్వాత తాను నేర్చుకున్న ముఖ్యమైన పాఠాలలో ఇది